(a) whether the Napean House in Bombay is under P. W. D. of our State; and

(b) if so, the purpose for which it is used ?

Sri A. *C. Subba* R*eddy* :—

(a) No, Sir.

(b) Does not arise.

KOVUR BYPASS ROAD

308—

*336 (4369) r*i S. *Vemayya* : will the Hon'ble Minister for public works be pleased to state :

(a) when the Kovur bypass road in Nellore district will be thrown open for the traffic ; and

(b) the year in which the by-pass road work was orginally started and the year in which the same has been completed ?

S*ri* A. *C.* S*ubba* R*eddy* :—

(a) The Kovur bypass road will be thrown open to the traffic as soon as the Railways complete the work of providing a guarded special class level crossing on the bypass road.

(b) The bypass road work was taken up for execution in the middle of 1955 and was completed by the end of 1957.

శ్రీ యన్. వేమయ్య . 1955 లో ప్రారంభించి, 57 కు పూర్తికావాలని అనుకొన్నప్పుడు అది ఎందుకు ఇంత కాలం ఆలస్యం జరిగింది.

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి : ఇది హైవేస్ రోడ్. సెంట్రల్ గవర్న మెంట్ అనుమతి కావాలి. మనం మొట్ట మొదట ఓవర్‌బ్రిడ్జికి ప్లాన్స్ పంపిం చాము. అది వారు ఒప్పుకోక, 'లెవెల్ క్రాసింగ్' అన్నారు. ఆ కడస్ట్రాండె న్స్‌లో ఇంత ఆలస్యం అయినది. ఇప్పుడు ఆ రోడ్ కంప్లీటు అయి, కార్స్ ట్రాఫిక్ పోతున్నది.

†309 *691 (4931) Q.

EMPLOYEES OF CO-OPERATIVE INSTITUTIONS

310—

*1024 *Sri G C. Kondaiah (Nellore)*: will the Hon'ble Minister for Co-operation be pleased to state :

whether there is any proposal before the Government to extending the benefits of scales of pay and pension etc., now available to the Government employees, to the employees of the Co-operative Institutions as was done in the cases of the emloyees of the local bodies ?

Sri M. N. Lakshminarasayya : No, Sir.

† Not put and not answered in the House. Hence the Question and Answer are included in the proceedings at the end of Question Hour.

శ్రీ జి. సి. కొండయ్య : అధ్యక్షా, గవర్నమెంట్ సర్వెంట్స్‌కు ఉన్న బెనిఫిట్స్ కో-ఆపరేటివ్ ఉద్యోగాలలో ఉన్నవారికి ఎందుకు ఇవ్వరు ?

శ్రీ ఎం ఎన్. లక్ష్మీనరసయ్య ; కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్స్.

శ్రీ జి. సి. కొండయ్య . అవి ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్స్ అయినా, గవర్నమెంట్ ఫైనాన్సెస్ మీద నడుస్తున్నవి కాబట్టి అందులో ఉద్యోగాలలో ఉన్నవారికి గవర్నమెంట్ సర్వెంట్స్‌కు ఇస్తున్న బెనిఫిట్స్ ఇవ్వమని ఎడ్వయిజ్ చేయకూడదా ?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య వాళ్లను ఈక్వల్‌గా ట్రీట్ చేయటానికి ఇప్పుడు లేదండి.

మిస్టర్ స్పీకర్ : మీరు వారికి ఎందుకుగాను ఎడ్వయిజ్ ఇవ్వకూడదు అని వారి ప్రశ్న.

శ్రీ ఎం. ఎన్ లక్ష్మీనరసయ్య · మేము ఎడ్వయిజ్ ఇస్తే, మమ్మల్ని డబ్బు ఇవ్వమంటారు.

ALLOTMENT OF JAGGERY TO VISAKHAPATNAM DIST.

311—

*862 (4162) Sri P. *V.* Ramana (*Kondakarla*) : will Hon'ble Minister for Agriculture be pleased to state :

(a) the quantity of jaggery allotted to Visakhapatnam district to be exported from Anakapalli of Visakhapatnam district in the months of January and February, 1964;

(b) the quantity actually exported from Anakapalli market;

(c) where any qouta is left out for want of import permits;

(d) whether the merchants association requested the Collector, Visakhapatnam on 19—3—1964 to issue export permits; and

(e) if so, the action taken thereon ?

Sri A. Balarami Reddy :—

(a) January, 1964 :	..	3,570 tonnes.
February, 1964 :	..	5,000 tonnes.
(b) January, 1964 :	..	1,134–20 tonnes.
February, 1964 :	..	4,210–50 tonnes.

(c) Yes Sir,

(d) Yes Sir,

(e) On the request of the Merchants' Association, Anakapalli for increased quota of gur, the Collector has addressed the Commissioner of Civil Supplies in the matter.

శ్రీ పి. వి. రమణ : ఇంపోర్ట్ పర్మిట్స్ రాకపోయినప్పటికీ కలెక్టర్ పర్మిట్ ఇచ్చే అధికారం గవర్నమెంట్ ఇచ్చాకు. అటువంటి పరిస్థితిలో అక్కడ బెల్లము ఎచ్చుగా వచ్చినప్పటికీ కూడ ఎందుకు పర్మిట్స్ ఇవ్వలేదు? దానికి ఏమైనా కారణాలు చెప్పారా? జిల్లా హెడ్‌క్వార్టర్స్‌నుండి తమకు ఏమైనా కారణాలు వచ్చాయా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఇంపోర్ట్ పర్మిట్స్ రాకపోయినా ఎక్స్‌పోర్ట్ పర్మిట్స్ ఇవ్వమని కలెక్టర్‌కు అధికారము ఇచ్చాము. ప్రతి నెల మొదటి తేదీ నుండి 8వ తేదీ వరకు ఇంపోర్ట్ పర్మిట్స్‌తో నిమిత్తం లేకుండా పర్మిట్స్ ఇస్తున్నారు. అదేప్రకారం 21వ తేదీవరకూ చూసి, అంతలోపల మళ్ళీ ఇంపోర్ట్ పర్మిట్స్ లేకపోతే నెలాఖరులోపల ఉన్న కోటాకు ఎక్స్‌పోర్ట్ పర్మిట్స్ ఇవ్వమని కలెక్టర్‌కు ఉత్తరువులిచ్చాము. ఆ ప్రకారం జరుగుతున్నది.

PEST DISEASE FREE CHARGES

312—

*868 (4208) *Sri A. Sarveswara Rao and P. Rajagopla Naidu* : Will the Hon'ble Minister for AGRICULTURE be pleased to state :

(a) whether the Government of India has sanctioned some pilot projects for raising pest-disease free crop of paddy in Andhra Pradesh ;

(b) if so, what are the main features of such project and the names of places selected for implementing the same; and

(c) whether it is a fact that the expenditure on pesticides would be met by the Indian Council of Agricultural Research?

Sri A Balarami Reddy: (a) Yes Sir,

(b) The main features of the scheme are (1) It will be implemented on a compact piece of land about 5,000 acres in extent (ii) Pesticides will be supplied free of cost and block staff and the plant protection equipment will be provided by the Government (iii) The labour required for spraying, dusting and other operations will be contributed by the cultivators.

The scheme is being implemented in the villages of Bantumilli, Pendurru, Munipeda, Edapalli, Neelipudi, Komalapuri, Chinapendurekka, Malleswaram and Cherukumali of Bantumilli Block of Krishna District.

(c) Yes, Sir.

శ్రీ వి. రాజగోపాలనాయుడు: ఈ స్కీము, అన్ని తెగుళ్ళు నివారించటానికి ప్రయోగింపబడుతున్నదా? లేదా, స్పెసిఫిక్ తెగుళ్ళను ఏవైనా నివారించటానికి ప్రయోగింపబడుతున్నదా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: లేదండి. ఆ ప్రాంతంలో పైరులకువచ్చే రోగాలు, తెగుళ్లు, అన్నిటి నివారణకుగాను ఇది ప్రవేశ పెట్టబడింది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: ఈ స్కీముక్రింద ఎంత డబ్బు పెట్టడానికి ప్రభుత్వము ఉద్దేశించింది? గత సంవత్సరము మొత్తం ఖర్చు ఎంత పెట్టారు?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఈ స్కీముక్రింద మనం డబ్బు ఖర్చు పెట్టటం లేదండి. దానికి కావలసినటువంటి పెస్టిసైట్స్ కేంద్ర ప్రభుత్వమువారు ఇస్తు

న్నారు. ఈ సంవత్సరం ఒక లక్ష, 15 వేల రూపాయల పెస్టిసైట్స్ ఉచితంగా వారు ఇచ్చినారు అది రైతులకు అందజేస్తున్నాము.

శ్రీ జి.సి. వెంకన్న: అధ్యక్షా, రాయలసీమలో గ్రౌండ్‌నట్ ముఖ్యమైన కమర్షియల్ క్రాప్, కాబట్టి యీ స్కీము ఆ గ్రౌండ్‌నట్‌కు ఎడాప్ట్ చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: నీటిఎద్దడి లేకుండా, నీటి పారుదల సమృద్ధిగా ఉండి పైరు పండుతుంది అని ఉద్దేశించిన ప్రాంతాలకే దానిని వర్తింపజేసేట్లుగా చూడమని మొదట కేంద్ర ప్రభుత్వమువారు చెప్పినారు. ఇప్పుడు, డ్రయి ఏరియాస్‌లో కూడ ఇటువంటి స్కీము పెట్టి రైతులకు ఎక్కువగా పెస్టిసైట్స్ సహాయం చేయటానికి కేంద్ర ప్రభుత్వమువారితో సంప్రతిస్తున్నాము.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, వరంగల్ జిల్లాలో ప్రతి సంవత్సరం వరిపంటకు గొట్టపురోగం వస్తుంది. దానికి ఎండ్రిన్ వాడినా, ఏది వాడినా దానివల్ల కుదరబడటం లేదు. కాబట్టి ఈ రీసర్చిలో దానిని గురించి ఏదైనా ప్రభుత్వం ఆలోచించిందా? దానికి మందు కనిపెట్టటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: అది గాలిపాటు డిసీజ్ అనుకొంటాను. దానిని గురించి ప్రభుత్వం రీసర్చి చేయిస్తుంది.

శ్రీ టి. వి ఎస్. చలపతిరావు: వేరుసెనగకు తెగులు తగిలితే, దానికి ఏ పెస్టిసైట్స్ వాడినా ఉపయోగం ఉండటం లేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే, దానికి ఏమి చేస్తున్నారు? కృష్ణాజిల్లాలో విమానం మీదనుండి పెస్టిసైట్స్ వాడినపుడు చేపలు చచ్చిపోయాయి. ఆ చచ్చిపోయిన చేపలు తింటే సెప్టెంబర్ నెలలో కృష్ణా జిల్లాలో పలు ప్రాంతాలలో కలరా వచ్చింది. అదీగాక కేన్సర్ కూడ వస్తుంది అన్నారు. ఈ విషయాలన్నీ ప్రభుత్వంవారు ఏదైనా పరిశీలిస్తున్నారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి. విమానంమీదినుండి పెస్టిసైట్స్ చల్లినపుడు, ఎక్కడ ఏమి క్రిములు ఉన్నా, అవి చచ్చిపోతాయి. చేపలను రక్షించటానికి వీలుండదు. ఆ స్ప్రేయింగ్‌వల్ల ఆ లోటుమాత్రము ఉన్నది. చేపలు చచ్చిపోయిన

దానివల్ల వచ్చే నష్టాకంటె, పైరులు రక్షించబడే దానివల్ల వచ్చే లాభం ఎక్కువ ఉందికాబట్టి దానిని చేస్తున్నది. అయితే దానివల్ల కేన్సర్ వస్తుందని ప్రభుత్వం దగ్గర కంప్లైయింట్ లేదండి. కనుక ఎటువంటి చర్య తీసుకోబడలేదు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు: ఈ పైలట్ ప్రాజెక్టులవల్ల సత్ఫలితాలు కలిగినవా? అలా కలిగినట్లయితే ఇకముందు ఏఏ ప్రాంతాలకు యీ పైలట్ ప్రాజెక్టులను విస్తరింప జేస్తారో చెబుతారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి. ప్రప్రథమంగా యీ సంవత్సరం యీ పైలట్ ప్రాజెక్టు ప్రారంభించబడింది దాని ఫలితాలనుబట్టి కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించి ఇంకా ఎక్కువగా దీనిని రైతులకు ఉపయోగపడేటట్లుగా చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

GRAPE CULTIVATION IN CUDDAPAH DIST.

313 –

*883 (4247) Sri K. *Mara Reddy* (*put by* Sri C. D. Naidu): Will the Hon'ble Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that Anab-e-Shahi grape is being grown at Pulivendla Taluk, Cuddapah District ;

(b) whether it can also be grown in other taluks in Cuddapah District ; and

(c) whether there is any proposal with the Government to provide exporting facilities for this variety of grapes to foreign countries?

Sri A. *Balarami Reddy*: (a) The answer is in the affirmative.

(b) Yes, Sir.

(c) No, Sir.

శ్రీ సి.డి. నాయుడు: ద్రాక్షలను పండించడానికి ఏవ requirements ఉండాలి. ఇది పండించడానికి గవర్నమెంటువారు subsidy యిస్తారా?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి Subsidy యింతకుముందు యిచ్చేవాళ్ళము. కాని యిప్పుడు విస్తారంగా అన్ని జిల్లాలలో కూడ అభివృద్ధి అవుతున్నది. Subsidy పథకాన్ని నిలిపివేసి technical advice యిచ్చేదానికిగాను ప్రతి జిల్లాలో Extension officer, ఆయనక్రింద trained fieldmanను యిచ్చే దానికి ఏర్పాటు చేసినాము. రాయలసీమ 4 జిల్లాలలో కూడ దీనికి తొందరగా యిటువంటి staffను వేసేదానికి ప్రయత్నం చేస్తున్నాము

MANGO FRUIT PRESERVATION CENTRE IN CHITTOOR DIST

314—

*846 (4010) *Sri T. Balakrishnaiah*: will the Hon'ble Minister for Agriculture be pleased to state:

(a) whether there is any proposal before the Government to start a Mango Fruit preservation Centre in Chittoor District; and

(b) if so, when?

Sri A. Balarami Reddy: (a) The answer is in the negative.

(b) Does not arise.

(శ్రీ టి. బాలకృష్ణయ్య : మొట్టమొదట (a) కు answer negative అని చెప్పారు. ఇప్పుడైనా దానిని గురించి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి . అటువంటి కేంద్రం ఒక దానిని కోమూరులో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఇదివరకు నూజీవీడులోకూడ ఈ mango fruit preservation centre పెట్టాలని, Cold storage పెట్టాలని ఆలోచన చేశారు అది ఏమి జరిగిందో, ఏ దశలో ఉన్నది చెప్పగల్గుతారా ?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి : నూజీవీడులో అటువంటి ఆలోచన ఏమి లేదు కాని కోమూరులో ఈ కేంద్రం పెట్టి అక్కడ పెద్ద machinery కూడ పెట్టి

fruit preservation వగైరాలు చేయాలని భావిస్తున్న చేయాలని అనుకుంటున్నాము. ఇప్పుడు అక్కడ Pilot scheme కూడ జరుగుతూ ఉన్నది. దానికి పరిశీలనకూడ పూర్తి అయింది. త్వరలో ఆ కేంద్రం అక్కడ నెలకొల్పబడుతుంది.

FRUIT PRESERVATION FACTORY AT KODUR

315—

*890 (4262) *Sri P. Rajagopal Naidu* : will the Hon'ble Minister for Agriculture be pleased to state:

(a) whether there is any proposal to establish a large scale Vegetable and Fruit Preservation Factory at Kodur; and

(b) if so, the details thereon ?

Sri A. *Balarami Reddy* : (a) and (b) It has been proposed to establish a large scale Fruit Preservation Factory at Kodur and a provision of Rs. 3-00 lakhs has also beeen made in the budget for 1964–65. The scheme has however not yet been sanctioned since the Director of Agriculture has to finalise the details after examining the plan suggested by the foreign experts after discussion with them.

AMOUNTS ALLOTTED FOR FRUIT DEVELOPMENT SCHEME

316—

*893 (4267) –*Sri P. Rajagopal Naidu* : will the Hon. ble Minister for Agriculture be pleased to state :

(a) whether any amount is allotted for the Fruit Development Scheme during 1964–65;

(b) whether any loans are going to be given to the Agriculturists to raise fruit gardens in pursuance of the above scheme; and

(c) if so, the details of the scheme ?

Sri A. Balarami Reddy:-(a) An amount of Rs. 6 lakhs, has been provided for this scheme during 1964–65.

(b) and (c) Under the scheme, long term loans are proposed to be sanctiond at Rs. 300/- per acre for citnus (sweet oranges and lime) and Rs. 150/- per Mango, sapota, guava and other fruits. The loans carry interest at 4½% per annum. The loan is repayable in ten annual equated instalments of principal and interest beginning from the sixth year after disbursement.

SUGAR CANE GROWERS SOCIETY KANKIPADU

317—

*979 (4720) Sri *M. Lakshmana Swamy* : will the Hon'ble Minister for Agriculture be pleased to state :

(a) whether the Government have received any representation on 23. 3. 1964 from the President and Secretary of the Sugarcane Growers Society Kankipadu, Vijayawada taluk regarding the grievances of the ryots; and

(b) if so, the action taken thereon ?

Sri A. *Balarami Reddy* : (a) The answer in in the negative

(b) Does not arise.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : మెమొరాండం రాలేదు అని చెప్పారు Sugar cane రైతులకు bonus యివ్వలేదని, యిక్కడ యిబ్బందులు ఉన్నాయని ప్రభుత్వానికి అనేక పర్యాయములు తెలియపరచుకున్నారు. చెరుకు రైతులకు Sugar factory, సిస్మా ఫార్ములా ప్రకారంగా యివ్వవలసిన డబ్బు యివ్వలేదని ప్రభుత్వానికి మహజర్లు పంపుకున్నారు. వాటిని గురించి ప్రభుత్వంవారు ఏమైనా ఆలోచించారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : చెరుకు పండించే రైతులకు హెచ్చుగా బకాయిలు ఉన్నట్లు ఎక్కడా లెక్కలవల్ల తేలలేదు. అన్ని ఫాక్టరీలు యించుమించు రైతులకు యివ్వవలసిన డబ్బు యిచ్చేస్తున్నారు. బోనస్ గురించిఅన్నిఫాక్టరీలలో కూడ కొంత

తకరారు ఉన్నది ఆ తకరారు, కేంద్ర ప్రభుత్వంవారు ఫార్ములా ఒకటి మనకు యిచ్చిన తరువాత దానిని పరిశీలించి నిర్ణయించాల్సి ఉన్నది. దానిని గురించి చర్య తీసుకుంటూనే ఉన్నాము.

(శ్రీ ఎమ్. లక్ష్మణస్వామి : మంత్రిగారు మెమొరాండము రాలేదు అన్నారు. అది రిజిష్టర్డ్ పోస్ట్‌లో పంపించి మాకు కూడ copy పంపించారు అందువల్ల ఆ సమాధానం ఎంత కరక్టో verify చేయాలని కోరుతున్నాను.

(శ్రీ ఎ. బలరామిరెడ్డి : Verify చేస్తాను.

†318 *990 (4778)

PROCUREMENT OF PADDY

319—

*1005 (4830-A) *Sri V. Visweswara Rao* : Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government have decided to purchase paddy direct from ryots eliminating the rice miller and middle agent ;

(b) if so, how much paddy was purchased so far; and

(c) the agency through which the paddy is being purchased?

Sri A. Balarami Reddy : (a) The answer is in the negative.

(b) and (c) : Do not arise.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు : Direct గా కొనకపోతే Co-operative Societies ద్వారా కొనాలని ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారా?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి : Co-operative Societies ద్వారా paddy కొనాలనే ప్రయత్నం ఇంతకుముందు లేదు. ఈ seasonలో co operative

†Not put and not answered in the House. Hence the question and answer are included in the proceedings at the end of Question Hour.

సంస్థల ద్వారా హెచ్చుగా ధాన్యం కొనిపెడితే బియ్యం ధరలు జాస్తి అయినపుడు release చేసేదానికి వీలు ఉంటుందని ఆ ప్రకారంగా Co-operative Societies, Co-operative federation వారు ఖరీదు చేస్తున్నారు.

(శ్రీ) టి. నాగిరెడ్డి ఈ ప్రశ్నలో (c) The agency through which the paddy is being purchased ? అని ఉన్నది. ధానికి సమాధానం ఏమి చెప్పారు ?

(శ్రీ) ఎ బలరామిరెడ్డి : (a) కు negative గా చెప్పాను కాబట్టి ఆ ప్రశ్న ఉద్భవించదు.

(శ్రీ) టి. నాగిరెడ్డి : ఉద్భవిస్తుంది. రైతుల దగ్గర నుంచి కొనలేదు అంటున్నారు. ఆ కారణం చేతనే ఈ క్రింది ప్రశ్నకూడ వస్తుంది.

The agency through which paddy is being purchased and if so, how much paddy was purchased so far? I would nike to know the agency through which the paddy is being purchased now.

Sri A. Balarami Reddy: We are not purchasing paddy now.

Sri T. Nagi Reddy: I see. So, you are not [purchasing paddy.

Sri A. Balarami Reddy: Till now we have not done

డా. టి. వి. ఎస్. చలపతిరావు : Latest నిర్ణయం ప్రకారం levy system abolish చేశారు. అందువల్ల గవర్నమెంటు రైతుల దగ్గర నుంచి కొనడం లేదని మంత్రిగారు తెలిపిచ్చారు. ఎలా procure చేస్తారు ?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి : ప్రస్తుతం ఉండే procurement రద్దుచేశాము. ఆ procurement రైతుల దగ్గరనుంచి కొనాలనేది కాదు. మిల్లర్స్ దగ్గరమంచి వాళ్ళు మిల్లు ఆడించిన ధాన్యంలో కొంతభాగం తీసుకుంటూ వచ్చినాము. కాని యితర రాష్ట్రాలలో ఈ పద్ధతివల్ల ధరలు హెచ్చుగా ఉన్నాయనే అభిప్రాయానికి కేంద్ర ప్రభుత్వం వచ్చినందువల్ల ఈ procurement policy నిలిపివేసినారు. కాని

next season కు గాను కేంద్రప్రభుత్వంవారి ఆలోచనలో కొన్ని విషయాలు ఉన్నాయి. అవి యింకా ఒక నిర్ణయానికి రాలేదు. అది వచ్చిన తరువాత ఆ విధంగా ప్రవేశపెడతాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం : పెద్ద producers దగ్గరనుంచి కొనుక్కోవడమే చాలా కష్టంగా ఉన్నది. ఎందుచేతనంటే వాళ్ళు release చేయలేదు. పల్లెటూళ్ళల్లోనే మిగిలిపోతున్నవని మిల్లర్స్ దగ్గరనుంచి ఏమైనా complaint వచ్చినదా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అటువంటి complaint రాలేదు. గత సంవత్సరమునుబట్టి చూస్తే market arrivals కొంచెం తక్కువగా ఉన్నవనే information వచ్చినది దానిని పరిశీలన చేస్తున్నాము. ఒకవేళ పెద్ద producers ధాన్యం hoard చేసేటట్లుగా ఉంటే దానినికూడ మార్కెట్‌కు రప్పించే మార్గాలు ఏమిటి అనేవికూడ ఆలోచనలో ఉన్నాయి. రేపు కేంద్రప్రభుత్వ ఆహార మంత్రి యిక్కడికి వస్తున్నారు. వారితో మాట్లాడిన తరువాత ఒక నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : మంత్రిగారు తెలిపిస్తూ Central Co-operative Societies ద్వారా కొనడం జరుగుతూ ఉన్నదని చెప్పారు. వారి ద్వారా ఎంత ధాన్యం కొంటున్నారు, ఏ agencyని ఉపయోగిస్తున్నారు, లేకపోతే individuals ద్వారా కొనడం జరుగుతుందో మంత్రిగారు తెలపిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : Central Co-operative Societies అని చెప్పలేదు. Consumer Co-operatives వారు కొన్నారు అని చెప్పాను. అది marketing federation ద్వారా ఈ సంస్థలు కొని కొంతమటుకు distribute చేయడం జరిగింది.

MERGER OF DIRECTORATE OF MARKETING WITH DIRECTORATE OF AGRICULTURE

320—

*1044 (4974) *Sarvasri A. Sarveswara Rao, P. Shyamsundara Rao (Achanta), and V. Satyanarayana* : Will the hon'ble Minister for Agriculture be pleased to state :

(a) whether the Government is considering a proposal to merge the directorate of Marketing with the Directorate of Agriculture; and

(b) if so, the details thereof?

Sri A. Balarami Reddy: (a) Yes, Sir.

(b) Does not arise.

(శ్రీ ఎ. సర్వేశ్వరరావు : సమాధానం 'Yes' అన్నారు ఎంతకాలం లోగా ఆ రెండింటిని కలుపుతారు? దీనివల్ల ప్రత్యేకంగా వచ్చే పొదుపు ఎంత? ప్రయోజనం ఎంత? పనిలో వచ్చే సౌలభ్యం ఎంతో చెపుతారా?

(శ్రీ ఎ బలరామిరెడ్డి : అవన్నీ పరిశీలనలో ఉన్నాయి. ఇప్పుడు అగ్రికల్చర్ యూనివర్శిటీ స్థాపించుకున్నాము. అందువల్ల ప్రస్తుతం అగ్రికల్చర్ డిపార్టుమెంటు క్రింద ఉండే కార్యక్రమాలు కొన్ని ఈ అగ్రికల్చర్ యూనివర్శిటీ క్రిందికి పోతున్నాయి ఒకప్పుడు Marketing department కూడ అగ్రికల్చర్ Directorate క్రిందనే ఉంది. ఇప్పుడు ఈ కార్యక్రమాలన్నీ అగ్రికల్చర్ department నుండి యూనివర్శిటీ క్రిందికి పోవడంవల్ల అక్కడ పని తక్కువ అవుతుందనేది ఆలోచన ఉన్నది, ఇది పరిశీలనలో ఉన్నది. ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదు ఎంత పొదుపు అవుతుందనే విషయంకూడ యింకా పరిశీలన పూర్తికాలేదు. కాబట్టి నేను యిప్పుడు చెప్పలేను.

Written Answers to Questions

FIXATION OF TARAMS IN WEST GODAVARI DISTRICT

102—

*764 (2673) Q.— *Sri P. Seshavatharam (Narsapur)*: Will the hon. Minister for Revenue be pleased to state:

Whether the Government propose to refix the tarams since the tarams fixed in the taken over villages in West Godavari district are not on a par with that of 'Kadigattu' lands?

A.—No such proposals are under consideration of Government.

SURVEY OF LANDS IN THE AGENCY AREAS OF SRIKAKULAM DISTRICT

104—

*1140 (4004–I) Q.—*Sri A. Lakshmu Naidu* : Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the Government propose to conduct any Survey and Settlement of the lands in the agency areas of Srikakulam district expeditiously as the public there not able to obtain any loans from the Government due to non-settlement ; and

(b) if so, when ?

A.—(a) The answer is in the negative.

(b) Does not arise.

GRAMA SEVIKAS AND MUKHYA SEVIKAS

309—

*691 (4931) *Sri G. Suryanarayana (Ramathirtham)* : Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) the number of Grama Sevikas in Andhra Pradesh State ;

(b) whther it has been suggested to the Government from any Zilla Parishad that the posts of Mukya Sevikas may be abolished as they have not any particular work to do ; and

(c) if so, the actoin taken by the Government ?

A.—(a) Gramasevikas 828

Mukhya Sevikas 339

(b) and (c) Some Chairmen, Zilla Parishads suggested to the High Power Committee on the Reorganisation of Panchayat Samithi Blocks and allied matters that the

posts of Mukhya Sevikas in the Blocks could be abolished but the Committee felt that it would not be in the interest of Children's and Women's Welfare to dispense with the services of Mukhya Sevikas. The Committee therefore recommended that all the 339 Mukhya Sevikas should be retained so that normally there would be one Mukhya Sevika in each of the reorganised blocks and two in those blocks where the charge was heavy. The Government accepted the recommendation of the Committee.

COTTON PRODUCER'S CO-OPERATIVE SOCIETIES

318—

*990 (4778) *Sri* K. *Appala Naidu* (*Ravidi*) : Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether there is any proposal with the Government to constitute Cotton Producer's Co-operative Societies with a view to increase the cotton-production in the State ; and

(b) if so, the details thereof ?

(a) and (b) One cotton growers co-operative society was registered for Guntur District in March 1963. Proposals for forming a similar society in Krishna District is under consideration of Registrar of Co-operative Society.

BUSINESS OF THE HOUSE

(శ్రీ ఎ సర్వేశ్వర రావు: On a point of order, Sir. మొన్ననొక అన్‌స్టార్డ్ కొశ్చన్‌కు సమాధానం table పై పెట్టారు. దానిలో ఈ పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు వైపునుండి—

The districtwise number of Panchayat Samithis in the State in which elections are to be conducted, the districtwise number of Girijan Panchayat Samithis, out of (c) above .. ..

అని చెప్పారు, వరంగల్లులో గిరిజన సమితి ఒకటి అనీ, ఖమ్మంలో ఏడు అనీ చెప్పారు. ఆ information wrong. అసలు ప్రశ్న పంపించిన దెప్పుడు అయినా, సమాధానం మాత్రం ఈ రోజు పరిస్థితికి సంబంధించి వుండాలి. ఆ విధంగా latest information తెలుపవలసి వున్నది. Now, shall we take it as correct information or not?

Mr. Speaker: What has the Minister for Panchayat Raj to say about it? The information placed on the Table of the House is not correct information.

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య ఏదండీ, అది?

శ్రీ ఎ. సర్వేశ్వరరావు: మొన్న నొక అన్‌స్టార్డ్ కొశ్చన్‌కు, ఎక్కడెక్కడ ఏఏ జిల్లాలలో గిరిజన పంచాయతీ సమితులున్నాయని అడిగితే. వరంగల్లులో ఒకటి అని, ఖమ్మంలో ఏడు అని Table పై పెట్టిన సమాధానంలో చెప్పారు అది వాస్తవం కాదు. వరంగల్లులో ఒకటీ లేదు, ఖమ్మంలో కూడా లేవు. ఆది తప్పు సమాధానం గదా! దానివిగురించి ఏమి చెబుతారు?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య: నేను పరిశీలన చేస్తాను ఇప్పుడు ఆఫ్ హాండ్ చెప్పమంటే ఎలా చెబుతాను!

శ్రీ వి. విశ్వేశ్వరరావు: నేను గత సంవత్సరం యిదే రోజుల్లో, శాసన సభ సమావేశం జరిగే రోజుల్లో ఒక షార్ట్ నోటీసు కొశ్చన్ యిచ్చాను. అప్పుడు సెషన్ అయిపోతున్నదని మీరు దానిని మామూలు కొశ్చన్‌గా తీసుకున్నారు. అది హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ గూర్చి అక్కడ డబ్బు దుర్వినియోగం గూర్చి అడిగిన ప్రశ్న సంవత్సరం అయిపోయినా యింతవరకు దానికి సమాధానం రాలేదు.

Mr. Speaker: I will find out and let you know.

MOTION OF THANKS ON THE ADDRESS BY THE GOVERNOR

శ్రీ టి. నాగిరెడ్డి: అధ్యక్షా, నిన్న నేను గవర్నమెంట్ పైన్స్ పాలసీ గూర్చి గవర్నర్‌గారి అడ్రెస్‌లో వున్న అవాస్తవికతనుగురించి మాట్లాడుతున్నాను.

దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోతున్న యీ సమయంలో అసంతృప్తిని పరికటించడానికి బదులు ప్రభుత్వం తమ చర్యలగురించి సంపూర్ణమైన తృప్తిని ప్రకటించడం చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. అసలు ధరలు పెరిగిపోతున్నాయనే విషయమైనా ప్రభుత్వానికి తెలునా అని ఒక్కొక్కసారి సందేహం కూడా కలుగుతున్నది. తెలిస్తే, యిది ప్రజలలో ఆందోళనకరమైన పరిస్థితిగా పరిణమిస్తుందని ఎందుకు గమనించలేదు? గమనించి వుంటే, గవర్నరుగారి ఉపన్యాసంలో యింత సంతృప్తిని వెల్లడించడానికి కారణమేమిటి? వీటన్నింటినిబట్టి చూస్తే పరిభుత్వానికి ధరలను అదుపులో పెట్టాలనే వుద్దేశం లేదని, ఆ వుద్దేశం వుండినా ఏవిధంగా అదుపులో పెట్టాలనే విషయం వారు ఆలోచించలేదని, ప్రభుత్వానికి దీనిపై సమగ్రమైన విధానమొకటి లేదని మనకు స్పష్టంగా కనబడుతున్నది. ప్రభుత్వం ఏవో మూడు ఆర్డర్సు pass చేసినట్లు, 'all steps have been taken to arrest the prices' అని చెబుతున్నారు. నా ఉపన్యాసం అయిపోయిన తర్వాత నిన్న బస్సులో వెడుతుంటే విశ్వేశ్వరరావుగారు చెప్పారు. "మీరు చెప్పిన ఆర్డర్సు రద్దు అయిపోయాయండీ" అని అంటే ఆర్డర్స్ పాస్ కావడం జరిగింది, ఆర్డర్సు రద్దుకావడంకూడా అయిపోయిందన్నమాట. ధరలు మాత్రం పెరుగుతూనే వున్నాయి. మనకు యిచ్చిన ఉపన్యాసంలో మాత్రం మేము ఒకటి, రెండు, మూడు ఆర్డర్సు పాస్ చేశేశాం 'all steps have been taken to arrest the prices' యిక మేము మహా సంతోషంగా కుర్చిలో కూర్చోవచ్చు అని సంతృప్తి ప్రకటిస్తున్నారు. హృదయం వున్న ప్రభుత్వం అయితే యీనాటి పరిస్థితికి ఆందోళన పడాలి. హృదయం లేని ప్రభుత్వానికి ఆందోళన లేదు. ఇనానిమేట్ అబ్జెక్టుకు ఆందోళన ఎలా వస్తుంది !

అసలు పరిభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? తీసుకోబోతున్న చర్యలు ఏమిటి? ధరలగూర్చి సమగ్రమైన పరిశీలన చేయలేదు. దానిపై అసలు ఆలోచన లేదు.

(Mr. Deputy Speaker in the Chair)

850 fair price shops పెట్టాము, 264 Co-operative Societies నడుస్తున్నవి అంటున్నారు. ఇవన్నీ సక్రమంగానే పనిచేస్తున్నాయనే ప్రభుత్వం అనుకొంటున్నదా? ప్రభుత్వానికి తెలుసు. ఈ fair price shops లోజూ ధాన్యములు సరిగా అమ్మడం లేదని, ఒకసారి తలుపు తెరచి రెండు, మూడు

బస్తాలు అమ్మి తలుపులు మూసివేస్తున్నారని ఒకసారి ముఖ్యమంత్రిగారు బయలు దేరితే చుట్టూ ఆఫీసర్సు వుంటారు కాబట్టి మారువేషంలో వెళ్ళండి. కావాలంటే కొంచెం నాకు చెబితే మారువేషం వేసుకునే పద్ధతి నేను నేర్పిస్తాను. ఆచరణలో జరుగుతున్న దేమిటో ఒక్కసారి తమ కళ్ళతో చూడవలసిందిగా కోరుతున్నాను. ఇది రామరాజ్యం అంటున్నాం.

పూర్వకాలములో రాములవారుకూడా యిలాంటి పనులు చేసి, తాము చేయలేకపోతే తమ వేగులను పంపించి అయినా ప్రజలు ఏమనుకుంటున్నారో ప్రభుత్వాన్నిగురించి తెలుసుకునేవారని వింటున్నాం. ఇప్పుడు మన వేగులవారు ఎవరు కమ్యూనిస్టులు, ఎవరు లెఫ్టు, ఎవరు రైటు అనేదాన్ని తెలుసుకోవడంలోనే వారికి పాపం సైము చాలడంలేదు అందువల్ల ప్రజలగూర్చి ఏచారించే సైము వారికి కనిపించడం లేదు. ప్రజలను ఆందోళన పరుస్తున్న ఈ సమస్యగూర్చి ప్రభుత్వం ఆలోచించకపోతే మాత్రం చాలా ప్రమాదకరంగా తయారవుతుందని చెబుతున్నాను, మనం వింటున్నాం. అప్పుడే ఎలక్ట్రికల్ వర్కర్సు యూనియన్ వారు సమ్మె చేస్తున్నారు. చిన్న ప్రభుత్వోద్యోగులు D. A. కావాలని కోరుతున్నారు. లేకపోతే వేతనాలు పెంచమని కోరుతున్నారు. వీటినిగురించి ప్రభుత్వం ఆలోచించదు. ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం ఆలోచించదు. మరి దేనిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు! ఈ విపరీతమైన పరిస్థితి చాలా ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుందని, దీనిని గమనించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. తక్షణమే తీసుకొనవలసిన చర్యలు—ప్రస్తుతమున్న fair price shops ను మరింతగా ప్రభుత్వం పెంచవలసి వున్నది. కనీసం ఇట్టాలలో అయినా ఇప్పుడున్నవాటికి రెండింతలు, మూడింతలవరకు పెంచవలసి వున్నది. అనంతపురం చిన్న పట్టణం ఉన్నది. అరవై వేల జనాభా అరవై వేల జనాభాకు కనీసం వార్డుకు ఒక సైనా పెట్టలేరా? పెట్టిన చోటులలో ప్రజలకు సక్రమంగా ధాన్యం సరఫరాచేయలేరా? వారానికి మూడురోజులు తెరిచి, మూడు బస్తాలు అమ్మిమూసివేస్తే అది ఎవరికి అందుతుంది? బిచ్చగాడు యింటికి వస్తే దోసెడు బియ్యం పోసినట్లుగా వుంటుంది. ఈ ప్రకారంగా, ప్రజలను బిచ్చగాళ్లుగా అనుకుంటున్నారా? ప్రజలు మాపై వున్న అధికారులు. "We are servants of the master" అని అంటూ వుంటారు. ఈ డెమాక్రసీలో ఈ మాస్టర్సు యీ పర్వెంట్సును ఏ పద్ధతిలో చూస్తున్నారంటే—బిచ్చగాళ్ళవలె చూస్తున్నారు. ఈ విధమైన ఆధ్వాన్న పరిస్థితిలో యీనాడు ప్రజలు వున్నారు. ఇది చాలా విపరీతమైన పరిస్థితికి దారితీస్తుందని

ప్రభుత్వానికి హెచ్చరిక చేయదలచుకున్నాను. దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలను తీసుకొనవలసిందిగా కోరుతున్నాను. పోతే, తక్షణ చర్యలు మాత్రమే సమస్యను పరిష్కారం చేయవు. ఈ సమస్యను పరిష్కరించడానికి కొన్ని fundamental principles తుచ తప్పకుండా ధైర్యంతో, పట్టుదలతో అమలు జరపవలసిన అవసరమున్నది. ప్రపంచంలో ఈ వ్యవసాయ ఆర్థిక పరిస్థితి గందరగోళ పరచిన దేశాలను చూస్తే అవి ఈ principlesను అమలు జరుపుకొనడంద్వారానే కొంతవరకు ఈ సమస్య పరిష్కారం చేసుకోగలిగాయనే విషయం తెలుస్తుంది. మేము మొదటినుండి చెబుతూనే వున్నాము. ప్రతిపక్షములోనున్న కమ్యూనిస్టు పార్టీ మొదటినుండీ చెబుతున్నది. ఈ దేశంలో భూసంస్కరణలు అమలు జరపకపోతే మీరు ఎన్ని ప్రాజెక్టులు అయినా కట్టవచ్చుగాక, మీరు ఎన్ని ఫెర్టిలైజర్స్ అయినా supply చేయవచ్చుగాక—ఎంత క్రెడిట్ అయినా యివ్వవచ్చుగాక — అది పెద్దవారికి పోతుంది తప్ప, పేదవాడికి పోదని, ఈ ఆహార సమస్య పరిష్కారం కాదని, నూరు సంవత్సరాలు గడిచినా యిలాగే యీ సమస్య మరింత గందరగోళ పెడుతుందని మనవిజేస్తున్నాను. భూసంస్కరణలు అమలు జరపకుండా ఆహార సమస్యను పరిష్కరించిన under developed country ఏదీ లేదు. ఈజిప్టు మొదలైన యితర దేశాలు ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో అమలు జరిపిన తర్వాతగాని ఈ సమస్యను పరిష్కరించలేక పోయినవి. అందువలన యీ fundamantal principles ను అమలు జరపడానికి ప్రభుత్వం ముందు పూనుకోవాలి. Social relations change అయితే economice conditions మారుతాయి. Economic conditions మారితే production పెరుగుతుంది. అప్పుడు ధరలను అదుపులో పెట్టగలుగుతాము కాని, చిన్న స్టాపైటిని అట్లాగే పెట్టి, భూసంస్కరణలు అమలు చేయకుండా. అమలు చేసినా భూస్వాములు భూస్వాములుగానే వుండేటట్లు చేసి, దేశంలో ఆర్థిక పరిస్థితి మార్చకుండా ప్రభుత్వం ఆహార సమస్య పరిష్కారం చేయగలుగుతామంటే అది ostrich-like policy అయినా కావాలి లేకపోతే ఇసుకమీద మేడ కడుతాము అన్నట్లుగానైనా వుండాలి. మనం ఇసుకమీద ప్రాజెక్టులు కట్టితేనే వుండడం లేదు. చిత్తూరులో ఇసుకమీద కట్టిన ప్రాజెక్టు పడిపోయింది. ఈ విధంగా యీ ఆహార సమస్య కూడా పరిష్కారం చేయలేరనే విషయం జ్ఞాపకం చేస్తున్నాను. నిన్ననో యీవేళో గాని నేను పత్రికలో చూచాను. మొత్తం భారత దేశంలో భూసంస్కరణల చట్టాలు తీసుకురాబడినవే గాని వాటిని అమలుచేసిన పాపాన పోలే

దనే విషయం ప్లానింగ్ కమిషన్—శ్రీమన్నారాయణ్ గారు వివరంగానే చెప్పి నట్లు పత్రికల్లో వచ్చింది. ప్రభుత్వం యీ తీవ్రమైన సాంఘిక పరిణామాన్ని తక్షణమే అమలుచేయకపోతే, అమలుచేసి మొత్తం గ్రామసీమల్లో వున్న ఆర్థిక విధానం మార్పు చేయకపోతే యిప్పటికి 17 సంవత్సరాలు పరిపాలన చేశారు. మరొక 17 లేక 30 సంవత్సరాలు పరిపాలన చేసినా ధరలను అదుపులో పెట్టలేరు. ఆహార సమస్య పరిష్కరించలేరు. అందువల్ల అసలు సమస్య మూలానికి వెళ్ళి పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తక్షణమే తీసు కోవలసిన చర్యలేగాక ప్రభుత్వం దీనిని కూడ జాగ్రతగా అలోచించాలని కోరు తున్నాను.

ఇక్కడ మాట్లాడిన సభ్యులందరూ కూడా పంచాయతీ ఎన్నికలగురించి మాట్లాడారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన తీరు, అందులోని ప్రమాదం ప్రభుత్వం గుర్తించే వుంటుందని నా ఆశ. పంచాయతీ ఎన్నికల నాంది ప్రస్థావన పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారితో ప్రారంభం ఆయింది. ముఖ్యమంత్రిగారికి తెలుసు. ఆశ్చర్య కరమైన సంఘటన ప్రధానమైన ప్రతిపక్ష నాయకుడు ఒక గ్రామంలో పంచా యతి ఎన్నికల సందర్భంలో కూనీ చేయాలనే ప్రయత్నంలో తీవ్రమైన దెబ్బలు కొట్టడం జరిగింది. అటువంటి సంఘటన జరిగినప్పుడు ప్రభుత్వం తక్షణమే వైనుంచి క్రిందివరకూ కదిలి విచారణ జరపవలసి వుంది. ఏమీ చేసినట్లు లేదు. వాకప్పుడప్పుడవిపిస్తూ వుంటుంది. 1954 లో నేను మోటూరు హనుమంతరావు గారు సందికొట్టూరు వెడితే అక్కడ పెద్దపెద్ద బహిరంగ మీటింగులో మమ్ములను కొట్టారు. మరుసటిదినం అసెంబ్లీ సమావేశంలోనే ఆనాడు ఉపముఖ్యమంత్రిగా వున్న సంజీవరెడ్డికి చెప్పాను. "మమ్ములను కొట్టినవారిని మీరు పట్టలేరు. పట్టినా పరే కేసు పెట్టలేరు. కేసు పెట్టినా అవి నిలవవు. ప్రభుత్వంలో మీరు గట్టివారే అనుకోవచ్చు. కాని మీ వెనుకవున్న భూస్వామ్యవర్గం మీకంటె పెద్దదిసుమా, వారు యీ కేసును నిలవనివ్వరు. వేలాది ప్రజలున్న బహిరంగసభలో కొట్టినా పరే ఆ కేసు నిలవద"ని challenge చేశాను. అవి బహుశః one of my last speeches that I gave in that Assembly అది రుజువు అయింది. ఈ నాడు ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రధాన ప్రతిపక్ష నాయకునిమీద పంచా యతీ ఎన్నికల సందర్భంలో దుర్మార్గం జరిగి, తీవ్రమైన గాయాలు తగిలితే ప్రభుత్వం వైనుంచి క్రిందివరకు కదిలి తీసుకొన్న చర్యలు ఏమిటి? అటువంటివి ఆపడానికి బాధ్యత తీసుకుందా? ఆ బాధ్యత ప్రభుత్వం స్వీకరించనపుడే యీ

ఎన్నికలలో చెప్పడానికి వీలులేనంతగా దుర్మార్గం జరిగింది. పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక అయితే, ఎన్నిక అయిన మరునటి రోజున గ్రామాలకు వెళ్ళితే ఏ పంచాయతీ అధ్యక్షుడూ దొరకడు. పంచాయితీ అధ్యక్షుడు ఏడి అంటే రాత్రే ఎత్తుకుపోయారంటారు. ఇటువంటివి చూస్తే నాకు సౌత్ కొరియా జ్ఞాపకం వస్తోంది. సిగ్నలరీ పడిపోవడానికి కారణం అనాటి ఎన్నికలలో ప్రతిపక్షంగా వున్నవారిని ఎత్తుకుపోయి దాచిపెట్టి ఎన్నికలు జరగనివ్వకుండా చేసినందువల్లనే డిక్టేటర్‌షిప్ వున్న సౌత్ కొరియాలలో ప్రజాస్వామ్యమంతా ఒక్కుమ్మడిగా తిరగబడి సౌత్ కొరియన్ గవర్నమెంటును లేకుండా చేసింది. Dictator ships కూడా సక్రమమైన విధంగా చేయకపోతే ప్రమాదంలో పడతాము. మన దేశంలో ప్రజాస్వామ్యానికి పునాది వున్నది. ఆ పునాదిని జాగ్రత్తగా రక్షించుకోవలసిన బాధ్యత మాది, వారిదికూడాను. అందులో ఏమీ సందేహం లేదు. ఒక్కొక్క చోట పంచాయితీ ప్రసిడెంట్లను ఎత్తుకుపోతే—తిండి, గుడ్డలు, wine women కూడ యిస్తున్నారు.

The food, the clothes, the wine and the women have become the nature of the election tody in Andhra Pradesh. Are we going to tolerate it even if it has happened in two or three places? If we are going to tolerate it, how are we going to save democracy from toppling down from its height?

ఈ సమస్యలన్నీ పరిశుభ్రత్వానికి తెలియవా? ఎన్ని పంచాయతీల అధ్యక్షుల ఎన్నికలు సక్రమంగా జరిగాయి? ఎన్నిచోట్ల లక్షలకొలదీ డబ్బు ఖర్చుపెట్టలేదు? వాటివల్ల భారత దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతున్నది. పంచాయతి రాజ్యాన్ని ఏర్పరచడానికి చట్టాలు అమలులోకి తెచ్చామని సంతృప్తి ప్రకటించవచ్చు కాని the nature of things that are facing us చూడాలి కదా! వాటిని గురించి ఆలోచించకపోతే యీ ప్రభుత్వం డెమొక్రసీని అమలు చేయలేదు. అసలు నాకు మొదటినుంచీ ఒక అభిప్రాయం ఉన్నది. ఎవరైతే యీ డెమొక్రసీని అమలు చేయగలుగుతారు? ఈనాడు ఆర్థిక విధానం ఇట్లాగే పెట్టి, గ్రామాలలో నీవు నాకు ఓటు చేయకపోతే నా భూమిలో ఆడుగుపెట్టడానికి వీలు లేదు నా ఇంట్లో వుండకూడదు. నా దగ్గర జీతగాడుగా వుండడానికి వీలులేదు. అనే విధానం వుండగా ప్రజాస్వామ్యం అమలుచేస్తామని చట్టాలు far చేసినంత

మాత్రాన ప్రజాస్వామ్యం అమలు జరుగుతుందని పొరపాటు అంచనా వేసుకుంటే మాత్రం ప్రమాదం. దేనినైనా అమలు చేయాలంటే ప్రభుత్వం తమ చుట్టూ వున్న దుష్టశక్తులనుంచి కొంచెం బయటపడి—ఏయే గ్రామాలలో యిలాంటి ప్రమాదకర పరిస్థితులుంటున్నాయో చూచి వాటిని హద్దులో పెట్టవలసిన అవసరం వున్నది. ఆ అవసరాన్ని గుర్తించకపోతే యీ పంచాయతీ సమితులద్వారా నేర్చుకోగల్గిందీ, అమలు జరపగలిగిందీ యింకొకటి లేదు. వాటివల్ల, చాల తీవ్రమైన పరిణామాలకు దారితీస్తున్న ఒక ప్రధానమైన గుణపాఠం గుర్తుకు వస్తున్నది దీనిని జాగ్రత్తగా గమనించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం వాగ్దానం చేస్తే అది త్వరగా అమలు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆశిస్తారు అది న్యాయం-లేకపోతే, ప్రభుత్వం తమాషాకు వాగ్దానం చేస్తుందా? ఆలోచించి, వాగ్దానం చేసినదానిని అమలు చేయడానికి తీవ్రంగానే కృషి చేస్తుందని ప్రతి ఒక్కరం అనుకుంటాము కాని, దురదృష్టవశాత్తు ప్రభుత్వం వాగ్దానం చేసిన కొన్ని విషయాలను పట్టించుకోవడమే లేదని చెప్పవలసి వస్తోంది. ఎలక్ట్రిసిటీ వర్కర్స్ సమ్మె చేశారు. వారు తొందరపడి సమ్మె చేసినట్లుగా నేను అనుకోవడం లేదు. సమ్మె చేయడానికి ముందు ప్రభుత్వం దగ్గరకు వచ్చారు. చేసిన తరువాత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. వారి కోర్కెలుకూడా అన్యాయమని ప్రభుత్వంకూడా యీనాటికీ చెప్పలేదు. Revision of pay scales కావాలన్నారు. 1958 తరువాత pay scales revise చేయలేదు. యిప్పుడు చేయాలన్నారు. దానిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తానన్నది. కాని దానికి time limit లేదు. ఎన్నాళ్ళలో ఆలోచిస్తారో ఏమిటో it is not possible to prescribe a time limit అని చెప్పారట. ఎందుకు కాదు అని నేను అడుగుతున్నాను. Time limit లేకుండా ఎన్ని సంవత్సరాలు ఆలోచించవలచుకున్నారు? ఇతర డిపార్ట్‌మెంటులలో వున్నవారికి యిస్తున్న scales వీరికి ఎందుకు యివ్వకూడదు? ప్రభుత్వం త్వరలోనే ఆలోచించి ఒక నిర్ణయానికి రావాలి. ఇతర employeesకు యిస్తున్న D. A. నిర్ణయించేలోపున advance గా నైనా యివ్వండి అని అడిగితే కూడా లేదు. ప్రభుత్వం వారిని permanent employees గా తీసుకోకుండా పూర్వం మావూళ్ళల్లో వెట్టి చాకిరీ వుండేది. యిప్పుడు అది తక్కువ అయిందనుకోండి. అది యీనాడు ప్రభుత్వానికి అలవాటవుతోంది. పర్మనెంటు చేయకుండా ఉద్యోగాలలో వుంచి, వారికి రావలసిన హక్కులు, అలవెన్సులు యివ్వకుండా చాకిరీ చేయించుకుంటుంటే యిది సగం వెట్టిచాకిరీ కాదా?

Government should be a good employer. It should be better than a private employer. Otherwise, what is the Government for?

ప్రతివేటు ఎంప్లాయిమెంటులో కంటే దురదృష్టకరమైన పరిస్థితులలో electricity employees వుంటుంటే యిది సహించరాని విషయం. దానిని గురించి జాగ్రత్తగా ఆలోచించి తొందరగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

ఈ విధముగా సమస్యలను పరిష్కారం చేయకుండా వాయిదా వేసినందు వల్ల ప్రయోజనం లేదు. దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి గ్రానుసీమకు సంబంధించిన రైతాంగానికి, మధ్యతరగతి ప్రజలకు సంబంధించిన ఏ ఒక్క సమస్యకూడా పరిష్కారం చేయకపోవు బంజరుభూముల సమస్య అట్లా ఏడుస్తూనే ఉంది. పుట్టినప్పటినుంచి చచ్చేవరకు ఉండేటట్లుంది. హరిజనులకు ఇండ్ల సమస్య అట్లానే ఉంది. మూడు సంవత్సరాలనుండి అప్లికేషన్లు దిక్కులేకఅట్లానే పడి ఉన్నాయి. ఉపాధ్యాయుల, వర్కర్ల హక్కులను గురించి మాట్లాడితే ఎప్పుడూ పరిష్కారానికి రాలేదు. interim పరిష్కారం చేస్తున్నారు. Permanency లేకుండా ఉన్నది. సమస్యలు వచ్చినప్పుడు ఆ సమస్యలను పరిపూర్తిగా పరిష్కారం చేయాలి. Tinkering with a problem పనికిరాదు Tinker చేసిన వస్తువు ఒక దినం పనికి వస్తుంది. కాని మూడవదినం పనిచేయదు. దానిని దృష్టితో పెట్టుకోవాలని కోరుతున్నాను. గవర్నరుగారి ఉపన్యాసములో ప్రధానమైనటువంటివి లేనందుకు ఉన్నటువంటి దానిలో ప్రభుత్వానికి సక్రమమైన విధానం లేనందుకు ఉపన్యాసాన్ని తీవ్రంగా విమర్శిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసముమీద చాలామంది మాట్లాడారు. ఎటువైపు మాట్లాడినప్పటికీ కూడా గవర్నరు ఉపన్యాసము యిచ్చినందుకు అభినందించినవారే గాని చెప్పిన విషయాలను మెచ్చుకొన్నవారు కనపడడం లేదు. అందులో ప్రజల సమస్యలమీద యిచ్చిన వివరణ సమగ్రంగా లేదు. చాలా ముఖ్యమైన విషయాలను వదిలేయడం జరిగింది. ప్రధానంగా ఈ రోజున మన రాష్ట్రాన్ని ఎదుర్కున్న సమస్యలను వేటినీ ప్రస్తావించలేదు. మూడవ ప్రణాళిక ప్రారంభమై మూడు సంవత్సరాలైనప్పటికీ అది ఎట్లా progress అయినదో దాని బలహీనతలు ఏమిటో దానిని ఎట్లా సమన్వయం చేసుకోవాలి అనే

విషయం ఎత్తనేలేదు, ప్రధానంగా ఆహార సమస్య పరిష్కారం కావాలని చెబుతున్నప్పటికీ వారు ఇచ్చినదానిలో ఒక రకమైన ఆత్మసంతృప్తి వెలిబుచ్చి ప్రజలలో ఒకరకమైన ఉదాసీన స్వభావం కలిగించడానికి ఉపయోగపడింది కాని ఉన్నటువంటి విషయాలను మాత్రం వ్యక్తం చేయలేదు. ఈ రోజు ప్రధానంగా గవర్నరు ఉపన్యాసం చదువుతూ ఉంటే ఉన్న సమస్యలను ఎందువల్ల తీసుకోలేదో అర్థం కాలేదు. కొన్ని సమస్యలగురించి కొన్ని విషయాలు చెప్పారు. వారి ఉపన్యాసంలో Page I లో యీ విధముగా ఉంది.

"My Government have decided that the criterion for determining the backwardness of pupils for the award of fee concession, scholarships, ect., should be hereafter the economic backwardness of the individual family and not caste or community and have laid down the limit of the family income at Rs. 1500 and less per year....."

కాని, వారి దృష్టికి ఒకటి తెస్తున్నాను. ఒక సర్కులరు యిస్యు చేశారు. 3.2.64 తేదీన. సర్కులరు నంబరు 301 ఎడ్యుకేషను. దానిలో fee concession మాత్రం లేదు. 1500 రూపాయలు కంటె ఎక్కువ జీతం ఉన్నవారికి స్కాలర్‌షిప్పు అనేటటువంటిది మాత్రం ఉంది. కాని తక్కువ ఆదాయం వచ్చేటటువంటి వారికి fee concession యివ్వాలి అనేటటువంటి విషయం పేర్కొనలేదు. ఆలాంటి సర్కులరు యిచ్చి గవర్నరుగారి ఉపన్యాసములో fee concession యిస్తామని చెబితే ఆశ్చర్యం కలిగిస్తున్నది. పొరపాటున వారి ఉంటారేమో. లేకపోతే యిదివరకు యిచ్చిన సర్కులరును amend చేసి తిరిగి fee concession వచ్చేటట్లుగా సర్కులరు యిస్యూ చేయవలసిన అవసరముంది. ఆల్విన్ మెటల్ వర్కు గురించి రిపోర్టు ఇచ్చి రికమెండేషన్సు చేసినది. ఎస్టిమేట్సు కమిటీ, 1965 సంవత్సరంలో ఆల్విన్ మెటల్ వర్కును ప్రభుత్వ యాజమాన్యం క్రింద తీసుకొనడానికి అవకాశం వస్తుంది. దానిగురించి ఇప్పటినుంచి ఆలోచించాలి. దానిలో mismanagement గాని అసమర్థత గాని, వెల్లడి అయినప్పుడు ప్రభుత్వం తీసుకొనే విషయం 1965 సంవత్సరంలో ప్రభుత్వం తీసుకొనడానికి అవకాశం ఉంది. అది తీసుకొనడానికి ప్రభుత్వం యోచన చేస్తుందా అని ఆలోచించి యిప్పటినుంచి చేయకపోతే తరువాత చిక్కులు వస్తాయేమో ఆలోచించాలి. ఆల్విన్ మెటల్ వర్కును బిర్లాకు గతంలో అప్పచెప్పడం అన్ని పార్టీలు గర్హిం

చాయి ఆనాడు శ్రీ సంజీవరెడ్డిగారు తమ అసంతృప్తిని వెల్లడి చేశారు. ఈనాడు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వ యాజమాన్యాన నడపడానికి ఆలోచిస్తారా. అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను ఆలోచించాలని కోరుతున్నాను ప్రభుత్వం తనయొక్క విధానాలను కొన్ని ప్రకటించింది. ప్రభుత్వ విధానాలు యిప్పుడున్న సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రభుత్వ ఆశయం ఏదయితే భువనేశ్వర కాంగ్రెసులో చెబుతూ వచ్చారో. ఆ సోపలిజమును నిర్మించడానికీ గాని ఆ పందాలో పురోగమించడానికి గాని ఉపయోగపడేటట్లు వున్నాయా అంటే అగపడడంలేదు. ఆ ఆలోచనలు ఉన్నట్లు అగపడక పోవడం దురదృష్టకరమైన విషయం. ఈనాడు కార్మికుల విషయంలో చూసుకున్నా రైతుల విషయాలు చూసుకున్నా పరిశ్రమల విషయాలు చూసుకున్నా ఏవిషయం చూసుకున్నా గవర్నరుగారి అడ్రసులో గాని ప్రభుత్వ విధానాలు గాని దోహదం యిస్తున్నాయా అంటే ఎక్కడా అగుపించడంలేదు. గవర్నరు అడ్రసులో ఉండవలసిన విషయాలు ఉండకుండా పోయాయి. వైజాగులో స్టీలు మిల్లు పెడతాం అన్నారు. పెట్టడం లేదని పత్రికలో వచ్చింది. పెడతారో పెట్టరో స్పష్టంగా ఎందుకు చెప్పలేక పోతున్నారు ప్రభుత్వానికి కూడా అదే రకంగా అనుమానం ఉందా లేకపోతే ఏమికాబోతుంది. వైజాగులో పెడతారో లేక దేశంలో ఏమూలయినా పెడతారా అనే విషయం ప్రభుత్వం తప్పక సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. పత్రికలలో చూశాము, గోదావరి ఆనకట్ట Cracks యిచ్చింది. కొట్టుకుపోవడానికి సిద్ధంగా ఉంది. కృష్ణా ఆనకట్ట మాదిరిగా అయి ఇంజనీర్లు ఎంతమంది ప్రాణాలు కోల్పోవలసి వస్తుందోననే ఆందోళన కూడా ప్రభుత్వానికి లేకపోవడం చాలా విచారకరమైన విషయం. కౌన్సిల్ లోనో పార్టీలోనో కాబోలు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు చెప్పారు ఏదో బెటర్మెంటు లెవీ ముందుగా ఎనూలు చేసి గోదావరి బ్రిడ్జిమీద బారేజి కడతాం, నాలుగవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలోనే దానిని పూర్తి అయేటట్లు చేస్తామని చెప్పారు. ఇంతవరకు దానికి ఎస్టిమేట్లు లేకుండా ముందుగనక బెటర్మెంటు లెవీ ఇచ్చుకునేటట్లయితే కడతాని చెప్పడం సమంజసం కాదు. ఆనకట్ట కొట్టుకొని పోతే మన రాష్ట్రానికే కాదు యావద్భారత దేశానికి తీవ్రమైన నష్టం కలుగుతుంది. కనుక దానిని దృష్టిలో పెట్టుకుని ఇది రాష్ట్ర సమస్య అని కాక కేవలం తూర్పు గోదావరి రైతులకు సంబంధించిన సమస్య అనే సంకుచిత దృష్టితో చూడకుండా యావద్భారత దేశానికి ఈ రోజున ఆంధ్రదేశం ఆహార

పదార్థాలు సప్లయి చేయాలి. అందుకని గోదావరి ఆనకట్ట నిలచి ఉంటేనే అది సాధ్యపడుతుంది గాని లేకపోతే ఇతర దేశాలకు మనం కూడా ముష్టికి పోవలసి వస్తుందని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను ఎటర్మైంటు లెవీ యిచ్చినా యివ్వక పోయినా వెంటనే బ్యారేజి నిర్మించడానికి చర్యలు తీసికోవలసిన అవసరంముందని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. గత అసెంబ్లీ బడ్జటు సమావేశంలో బ్రహ్మాండంగా పోరాటం సత్యాగ్రహం అదనపు శిస్తు చట్టాన్ని రద్దు చేయ్యాలని బంజరు భూములను పంచాలని సత్యాగ్రహం జరిగింది. మాలాంటివారం జైలుకు పోయినాము. ఈనాడు గవర్నరు అడ్రసులో గాని, ముఖ్యమంత్రిగారి సమాధానంలోగాని తీవ్రమైన సమస్యకోసం ప్రజానీకం ఆందోళన చెందిన దాని గురించి ఏ విధముగా పరిష్కారం చేయబోతున్నారో, వారిచ్చిన వాగ్దానాలు ఏ మూలకు పోయినాయో చెప్పకపోవడం చాలా విచారకరమైన విషయం. మంత్రిగారు ప్రకటించినటువంటి లెక్కల ప్రకారం చూస్తే దానిలో అదనపు శిస్తు ద్వారా 4 కోట్ల 80 లక్షలు సెస్సుల ద్వారా 1 కోటి 7 లక్షల వాటరుసెస్సు 64 లక్షలు మొత్తం ఆరుకోట్ల 51 లక్షలు వస్తుందని చెప్పారు.. నాలుగు కోట్ల ఎనభై లక్షలతో మేము సంతృప్తి పడతాం, పైన ఉన్నదంతా తీసి పారేస్తాం అని చెప్పారు ఈరోజున ప్రభుత్వం ప్రకటించిన లెక్కలున్నాయి అనేక చట్టాలు చేస్తున్నారు స్పీకరు అనుమతి లేకుండా తీసుకువచ్చి పెడుతున్నారు. తరువాత అనుమతి తీసుకుంటున్నారు. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. అందరూ ఆహ్వానించే additional assesement చట్టాన్ని repeal చేసే సవరణ తేవడానికి ఎందుకు నిరాకరిస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. Anomalies ఉంటే తొలగిస్తామని చెప్పారు. ఆ విషయం ఏమయినదో ప్రభుత్వం శాసనసభ ఎదుట ఒక మాట కూడా చెప్పడం జరగలేదు. ఈనాడు బంజరు భూములను పంచిపెట్టడానికి ఎందువల్ల ముందుకు రాలేదు ఎక్కడో భూస్వాములు చేసుకుంటే అక్కడ ఉన్న కరణాలు గాని సుసపబులు గాని eviction-notice ను serve చేయరు. నాకు తెలుసును వందల ఎకరాలు భూస్వాములు ఆకట్టుకొని అక్కడికి పోయిన వ్యవపాయ కూలీల మీద, రైతులు పశువులు మేపుకొంటే పన్ను వసూలు చేస్తున్న ఘటనలు అనేకం ఉన్నాయి.

ఆ భూస్వాములను ముట్టుకొనేవారు లేరు ఈ భూస్వాములను ఈ భూముల నుంచి బయటకు పంపించే పద్ధతి లేదు. అనేక చోట్ల వున్నవి. తహ

శీలదార్లు కాని, రెవిన్యూ ఇనస్పెక్టర్సు గాని, కరణమైన గాని భూస్వాములను అతిక్రమించి వారి ప్రతిబంధకాన్ని ఎదుర్కొనడానికి వీలులేని పరిస్థితులున్నవి అలాంటివి చూసి అచ్చితముగా భూస్వాముల క్రింద సెంటు బంజరు భూమికూడా వుండనివ్వము అనే విధానమును ప్రకటించి అమలు జరిపినదా అంటే లేదు. ఎక్కడైనా వ్యవసాయ కూలి కష్టపడి సాగు చేసుకొంటుంటే దాని మీద ఎకరానికి రు. 100/—లు రు. 150/-లు పెనాల్టీలు వసూలు చేసిన ఘటనలున్నవి. కలెక్టరుకు, జమాబందీ ఆఫీసరుకు చెప్పుకొంటే అయ్యా నా ఆరు రెట్లకంటె తగ్గించే దానికి హక్కు లేదు గవర్నమెంటు circular పంపించినది అన్నారు. ఆ circular ను నేను కూడ చూశాను గోదావరి, కృష్ణా డెల్టాలలో సాగు చేసినట్లయితే పెనాల్టీలు వేయక్కరలేదు. ఎవరో దిక్కులేనివారు సెంటో, కుంటో చేసుకొంటే ఎకరానికి రు 150/- లు పెనాల్టీ వేస్తే దానిని 5 రెట్లకంటె తగ్గించడానికి జమాబందీ ఆఫీసరుకు హక్కు లేదని వ్రాశారు. ఎవరికోసము పరిపాలన చేస్తున్నారు. పరకమైన ప్రభుత్వ విధానాలను అమలు జరిపే దానికి పరిపాలన చేస్తున్నారో దీనిని బట్టి స్పష్టముగా కన్పిస్తున్నది. భూస్వాముల పైన పెనాల్టీలు వేస్తే తగ్గించండి ఫరవాలేదు అని చెబుతూ, దిక్కుమాలినవారు నీరు తీసుకొన్నట్లయితే వారికి తగ్గించడానికి వీలులేదనే విధముగా చెప్పడము సవ్యముగా లేదు. అలాంటి circulars చాలా ఉన్నవి. బంజరు భూములు ఎప్పటిలోగా పంచిపెట్ట బోతున్నారు కనీసము భూస్వాముల దగ్గర నుంచి వారు సాగు చేస్తున్న భూములను తీసుకొని పేద ప్రజలకు పంచి పెట్టడానికి పూనుకోబోతున్నారా? అనేదానికి అయినా సమాధానము చెప్పవలసి వుంది.

సత్యాగ్రహము చేసిన వారిని విడుదల చేస్తామని అన్నారు. చేశారు కాని అనంతపురంలో 8 మందిపైన Cases ఈనాటికి అమలు జరుగుతున్నవి. చిత్తూరులో వున్నట్లు తెలుస్తున్నది. దానిలో పెద్ద దౌర్జన్యము ప్రోత్సహించినట్లు గాని, దౌర్జన్యము జరిపినట్లు గాని లేదు. పన్నులు కట్టవద్దని, సత్యాగ్రహము చేశారని దానిలో చెప్పబడినది. ఈ cases రద్దు చేయబడలేదు. బెజవాడలో ఈనాటికి కూడా సత్యాగ్రహ సందర్భంలో arrest చేసి Cases పెట్టబడిన వారు వున్నారు. వారు ఇంకా Sub-Jail లో వున్నారు. వారికి బెయిల్ కూడా ఇవ్వడానికి నిరాకరించారు. ఖూనీ చేయడానికి ప్రయత్నించిన వారికి బెయిల్ చాలా తేలికగా వస్తుంది. Case నిలవదు. 2 వేల రూపాయలు పారవేస్తే ఎన్ని ఖూనీలయినా చేయవచ్చు. ఈ ప్రభుత్వములో అమలు జరపడం

తేలిక. సత్యాగ్రహము చేస్తే ఎవరో వచ్చి ఏదో గందరగోళము చేశారు అని వారికి bail కూడా ఇవ్వడానికి నిరాకరించారు. ఈనాడు సబ్-జైలులో వుండ వలసిన పరిస్థితి వచ్చింది కారణము ఏమి? Bail ఇస్తే సాక్ష్యము తిరిగి పోతుందా? ఎందువల్ల? Identification జరిపారు దానిలో ఒక్కరినికూడ గుర్తుపట్టిన పాపాన పోలేదు. అలాంటి వారందరిని జైలులో పెట్టారు. వారిని అయినా విడుదల చేయడానికి పూనుకోవాలి. సత్యాగ్రహ ఖైదీలను విడదల చేశాము అని అంటే లాభములేదు. ఆ Cases అన్నీ ఉపసంహరించుకోవలసిన అవసరము వుంది. ప్రభుత్వము ఏదయితే వాగ్దానాలను చేసినదో వాటిని నెర వేర్చుకోవలసిన అవసరము వుంది 1 కోటి 71 లక్షలు తగ్గిస్తూ చట్టము తీసు కొని రావలసి వస్తుంది. Anomalies తీసివేస్తు బిల్లు తీసుకొని రావలసి వస్తుంది. బంజరు భూములను పంచిపెట్ట లి.

ఇక ఫారెస్టు బంజరు భూములున్నవి. జగ్గయ్యపేట, మైలవరం, తిరు వూరు ఏరియాలో అనేక సంవత్సరాల నుంచి బ్రహ్మానందరెడ్డిగారు M. L. A. కాక పూర్వము నుంచి ఫారెస్టు భూములను సాగుచేసుకొంటున్నవారు వున్నారు. ఫారెస్టు అంటే తెలంగాణాలో వున్న పెద్ద అడవులు కాదు అక్కడ రేగిచెట్లు తప్ప ఇంకేమీ లేవు. ఆ భూములను సాగు చేసుకొంటున్నారు. రాజగోపాల చారిగారి హయాములో Chief Conservator of Forsets కాకినాడలో వున్న Conservator of Forests ను పంపించి ఆ ఫారెస్టు భూములను ఇవ్వవచ్చునని వ్రాసిన రిపోర్టుకు బ్రహ్మానందరెడ్డిగారి హయాములో కూడ దానికి దిక్కూ మొక్కూ లేకుండా పోయినది Finality ఎక్కడ వుంది ఎవరైనా పెద్ద భూస్వాములు చేసుకొంటూ వుంటే finality అనేది లేదు. ఆనాడు ఇచ్చిన వాటిని కూడా ప్రతి సంవత్సరము కాబినెట్ ఏమి చేస్తుందో అని వారందరు ఎదురు చూస్తున్న పరిస్థితి వుంది. ఫారెస్టులను పాడుచేసి సాగు చేయాలని చెప్ప డము లేదు. వేపచెట్లు, రేగిచెట్లు పెరిగిన భూములు కూలిడబ్బు కిడుతుందనే ఉద్దేశముతో సాగు చేసుకొంటున్న భూములకు పట్టాలను ఏదో విధముగా ఇచ్చి వేయండని సంజీవరెడ్డిగారు ఒకసారి చెప్పారు. కాని ఇంతవరకు ఇవ్వలేదే. ఒక్కొక్క మంత్రి ఒక్కొక్క మాట మాట్లాడుతూ వుంటే finality ఎప్పుడైన వుందా అని అడుగుతున్నాను. దీనిని తప్పకుండా పరిష్కారము చేయవలసిన అవసరము వుంది.

అన్నింటి కన్న ముఖ్యమైన సమస్య, అందరిని ఆందోళన పరుస్తున్న సమస్య ఆహార సమస్య మిత్రులు నాగిరెడ్డిగారు చెప్పారు, భూసంస్కరణలు తక్షణమే అమలు జరిపితే గాని, జరిపిస్తే గాని ఈ ఆహార సమస్య పరిష్కారము కాదని చెప్పారు, కమ్యూనిస్టులు చెపితే ప్రభుత్వానికి నచ్చవచ్చు నచ్చక పోవచ్చు

The Advisory Committee of the Land Reforms has suggested the setting up of Land Boards and the abolition of the system of absentee owners.

అవి ఇవాళ పేపరులో ఎచ్చింది ముఖ్యమంత్రిగారు కూడ చదివి వుంటారని అనుకొంటున్నాను. వారి దృష్టికి క్రింది పేరా తీసుకొని వస్తాను.

The Committee felt that a sizeable area was held by absentee owners and that it was an obstacle to higher agricultural production and should therefore be abolished.

అధిక ఆహార ఉత్పత్తి జరగాలంటే absentee landlords కాబినెట్‌లో జమీందారులున్నంతవరకు ఈ సమస్య పరిష్కారము కాదని చెప్పారు. దీనితో అంగీకరిస్తారా అని అడుగుతున్నాను ఈ formulation ని కాబినెట్ అంగీకరిస్తున్నదా లేదా? లేక వారిలో వున్న భూస్వాములు దీనికి ఆటంకముగా వుంటారనో, వారందరు వారినుంచి పోయే బలహీన పడతారనో అమలు జరపకుండా కూర్చొంటున్నారా అనే దానికి సమాధానము చెప్పాలి. ఈ రోజున అమలు జరిపిన భూసంస్కరణలవల్ల ఒక ఎకరము కూడ పేద ప్రజలకు పంచిపెట్టలేక పోయాము భూసంస్కరణలను అమలుజరిపాము అని చెప్పుకొంటే వారిని వారు మోసము చేసుకొన్నట్లే. స్లానింగ్ కమిషన్ ఇచ్చిన సిఫార్సులను వారు ఖాతరు చేస్తారా లేదా అని అడుగుతున్నాను. ఆహార సమస్య పరిష్కారము కావాలంటే కనీసము absentee landlordism పూర్తిగా రద్దుచేయవలసిన అవసరం వుంది. కమ్యూనిస్టులు చెపుతున్నారని కాకుండా తీవ్రముగా ఆలోచించాలి. దేశ అభ్యుదయాన్ని దృష్టిలో పెట్టుకొన్నపుడు ప్రతి వ్యక్తి కొంచెము స్వార్థాన్ని విడిచిపెడితే అంగీకరించే విషయము అని మనవిచేస్తున్నాను. దీనిని ఆమోదించి absentee landlards ను తీసివేసి, కౌలుదారులకు అన్ని హక్కులు కల్పించి సాగు చేయిస్తే ఎక్కువ ఉత్పత్తి జరుగుతుంది. అప్పుడే ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆహార సమస్య పరిష్కారము కావడానికి వీలుంటుంది. మిత్రులు నాగిరెడ్డి

గారు చదివారు గవర్నరుగారి ఉపన్యాసములో rising prices మీద వ్రాసిన విషయము చాల ఆశ్చర్యము వేస్తుంది. Thus all steps are being taken to arest the rising prices. Chapter close అయిపోయింది. అంతేనా ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రుల కాన్ఫరెన్సులో ఏమి చెప్పారో వారికి జ్ఞాపకము చేస్తున్నాను. ఒక బోన్‌లో వున్న రాష్ట్రాలమధ్య వ్యాపారాన్ని స్వేచ్ఛా వ్యాపారముగా చేస్తే ధరలు పెరుగుదలను అరికట్టడము కష్టము అని, అందువల్ల మన రాష్ట్రానికి ఇబ్బంది కలుగుతుందని చెప్పినట్లు నేను పత్రికలలో చదివాను. కాని ఇప్పుడు జరిగినది ఏమి? రాష్ట్రాలమధ్య స్వేచ్ఛా వ్యాపారాన్ని allow చేశారు క్రిందటి సంవత్సరపు అనుభవాన్ని జ్ఞాపకము చేస్తున్నాను. క్రిందటి సంవత్సరము ఒరిస్సానుంచి వచ్చిన ధాన్యము కొనడము ప్రారంభించేటప్పటికి ధరలు విపరీతంగా పెరిగినవి. పత్రికలలో చదివితే బోధపడుతుంది. Granary of Andhra Pradesh అని అనుకునే పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు, భీమవరం, నర్సాపురం, తాడేపల్లిగూడెం మొదలైన కేంద్రాలలో ఈ రోజున ధాన్యము దొరకడము లేదు. కిలోగ్రామ్ 58 పైసలకు ఇవ్వాలని కలెక్టరు కోరితే అలా అమ్మలేము అని ఖచ్చితముగా నిరాకరిస్తున్నారు. అయితే ధాన్యము లేకుండా పోయిందని కాదు. పంట తగ్గిందని ఎవరూ చెప్పడము లేదు. లెక్కలు చూస్తే ధాన్యపు పంట విపరీతముగా పెరగక పోయినప్పటికి పంట ఎక్కువగా వుందనేది బోధపడుతుంది. మన దగ్గరవున్న లెక్కలను చూపినపుడు, సుబ్రహ్మణ్యంగారు ఇచ్చిన లెక్కలను చూసుకొన్నపుడు 1963-64లో 3 కోట్ల 64 లక్షల టన్నులు పంట పండిందని, 1962-63 కంటె 45 లక్షల టన్నుల ఎక్కువ ఆహార పదార్థాలు పండించాము అని చెప్పారు. మన రాష్ట్రములోకూడ ఆహార పదార్థాలు ఎక్కువగా పండిన విషయము బోధపడుతుంది. 1961-62లో 74 లక్షల 86 వేల 899 టన్నులు పెరిగినవి. 1956-57లో 58 లక్షలు వుంటే 1961-62లో 75 లక్షల టన్నుల వరకు పెరిగినది అని వింటున్నాము కాని ఆ figures మా దగ్గర లేవు. 1963-64 figures కూడ సరిగా ఇవ్వలేదు. ఏ ఉపన్యాసము ఇచ్చినా, ఏ బిల్లు ఇచ్చినా దానిలో సమాచారము ఈ ప్రభుత్వము పూర్తిగా ఇవ్వదు. ఇస్తే గుట్టు బయటపడుతుందనే భయమా లేక మన ఆఫీసర్సుకు ఇంత శ్రమ ఎందుకు ఏదో వచ్చిపోతూ వుంటారు. అలాగే పోనిద్దాము అని ఆలోచనా. ఆహార సమస్య తీవ్రముగా వున్నదని అందరికీ తెలుసు. ఎంత పంట పండినది మన రాష్ట్రములో

వున్న పరిస్థితి ఏమిటి అనే సమాచారము ఎందువల్ల నప్లయి చేయలేదో అర్థము కావడము లేదు. ఈ రోజున ఆహార పదార్థాలు ఎక్కువగా వున్నవి.

గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఎక్కువగా పండింది. ఆయినప్పటికీ ఈ సంవత్సరం తీవ్రమైన ఆహార సంక్షోభం ఏర్పడింది. దానికి కారణం ఏమిటి? ఈ రోజు చిన్నచిన్న రైతులనుండి వ్యాపారస్థులు కొన్నారు. పెద్దపెద్ద భూస్వాములు అమ్మకుండా నిల్వచేశారు ఫ్యాక్టరీలలో బియ్యం వున్నాయి. దానిని తీసుకొనటానికి ప్రభుత్వం గతంలో ఏ ధర నిర్ణయించిందో ఆ ధర కాకుండా ఈ రోజు ఒరిస్సానుండి మద్రాసునుండి వచ్చినవారిని మీ ఇష్టం వచ్చినధర పెట్టి ఇక్కడినుండి కొనుక్కోండి అని చెబుతున్నారంటే ఇక ఈ ఆహారసమస్య పరిష్కారం అవుతుందా? ఆంధ్రదేశంలో ఇంతకంటె తీవ్ర పరిణామాలు రాబోతున్నాయా అనే విషయం ఆలోచించాలి. రేపు కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యంగారు ఇక్కడకు రాబోతున్నారు వారితో మన కష్టాలన్నీ చెప్పి ఆంధ్రదేశంలో తీవ్ర సంక్షోభ పరిస్థితి కలుగకుండా వుండాలంటే ఆ నిర్ణయాన్ని మార్చుకోవలసిన అవసరం వుందని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను. అసలు ఈ రోజు ఈ ఆహార సమస్యను పరిష్కరించటానికి అవలంబించిన మార్గం ఏమిటి? అమెరికానుండి, ఇంకా విదేశాలనుండి కొందాము. కొండయ్యగారు కొనటం తప్పుకాదని చెప్పారు నిజమే కాని ఎన్ని సంవత్సరాలు ఇట్లా కొంటాము. సంవత్సరానికి 200 కోట్లు, 300 కోట్లు దీనికోసం ఖర్చు పెడుతూవుంటే ఆహార సమస్యను పరిష్కరించటానికి ఇది ఒక్కటేనా మార్గం అని అడుగుతున్నాను గతంలో కేంద్ర కాబినెట్‌లో ఈ విషయంపై తీవ్రమైన చర్చ జరిగింది. ఎగుమతులను స్టాప్ చేయాలనుకొన్నారు. అయినా దానిని అవలంబించలేదు. ప్రతి సంవత్సరం ఆహార సమస్య తీవ్రతరం అవుతూ వుండటం, అమెరికానుండి తెప్పిస్తూ వుండటం జరుగుతున్నది. ఇక్కడ వున్న విషమ పరిస్థితిని ఎదుర్కొనటానికి తీసుకొన్నామనుకొందాం. సరే, మరి శాశ్వతంగా ఈ సమస్య పరిష్కరించటానికి వేరే సొల్యూషన్ ఏదైనా ఆలోచించారా? యాభైసంటి లాండ్ లార్డ్సును తీసేసి, అక్కడ వున్న రైతాంగానికి సర్వహక్కులు కల్పించి అధికోత్పత్తి తేవాల్సిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఈనాడు కేవలం ఆహార ధాన్యాల ధరలే కాదు పెరిగింది. మన ప్రభుత్వం ఈ రోజు అవలంభించిన విధానం వల్ల ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ అన్నిటి ధరలు పెరిగాయి. ఎక్సైజు డ్యూటీయే తీసుకోండి. మామూలు ప్రజానీకం కొనుక్కొనే వాటిమీద ఎక్సైజు డ్యూటీ ఎంత విపరీతంగా

పెరిగిందో తెలుస్తుంది. కిరోసిన్‌పై 1955-56 సంవత్సరంలో 2 కోట్ల 43 లక్షలు ఎక్సైజ్ డ్యూటీ వుంటే ఈనాడు 39 లక్షల 61 వేలు అయింది. అనేకచోట్ల ఎలక్ట్రిసిటి లేదు. చాలాచోట్ల కిరసనాయిల్ వాడుతున్నారు. అటువంటప్పుడు దాదాపు 18 రెట్లు పెరగటానికి కారణం ఏమిటి? చక్కెరపై ఇదివరకు 18 కోట్ల 58 లక్షలు ఎక్సైజ్ డ్యూటి వుంటే ఈనాడు 58 కోట్లవరకూ పెరిగింది. అలాగే అగ్గిపెట్టెలమీద ఇదివరకు 10 కోట్లు వుంటే ఇప్పుడు 21 కోట్లకు పెరిగింది టీపై 3 కోట్లు వుంటే ఈనాడు 15 కోట్లకు పెరిగింది ఈ విధంగా మొత్తం ఎక్సైజ్ డ్యూటి 1955-56వ సంవత్సరంలో 145 కోట్ల రూపాయలు వుంటే ఈనాడు 769 కోట్లకు పెరిగింది మామూలు ప్రజానీకంపై పడే ఇండైరెక్ట్ టాక్సెస్‌తోపాటు అన్ని వస్తువుల ధరలు పెరిగాయి అందుపల్ల మన ప్రభుత్వం అవలంభించే పద్ధతిలో పొరబాటును సవరించుకోవాల్సివుంది. అలా కాక ఈ విధానం ఇదేవిధంగా సాగితే ఈ సమస్య పరిష్కారం అవుతుందనకోటానికి నాకేమీ ఆస్కారం కనిపించటం లేదని మనవిచేస్తున్నాను. అందువల్ల ప్రభుత్వం అవలంబించే విధానంలో తీవ్రమైన మార్పులు జరగాలి. ప్లానింగ్ అమలుజరుగవలసిందే. ప్లానింగ్ అమలు జరగటానికి డబ్బు కావాలంటే సన్నకారు రైతులే కన్పిస్తారు కాని కోటానుకోట్లు గల పెద్దపెద్ద భూస్వాములు, కోటీశ్వరులు వారి దృష్టికి రారు. డబ్బు వారినుండి రాబట్టటానికి మార్గాలు అన్వేషించరు. ఇక ఇరిగేషన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం విధానం మరోవిధంగా వుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1954వ సంవత్సరంలో పునాదిరాయి వేశాము. తుంగభద్ర హైలెవల్ కెనాల్‌కు 45 నుండి పెండింగా వుంది. ఒక్కొక్క ప్రాజెక్టుకు ఎదిపేను, ఇరవై సంవత్సరాలు అయినా పనులు పూర్తి కాకపోతే ఏ సమస్య అయినా ఎట్లా పరిష్కారం అవుతుంది? ఇష్టం లేకపోతే ఇష్టం లేదని చెప్పాలి. మనం ఏ పనులు జేయకుండా సమస్య వచ్చినప్పుడల్లా ఏ అమెరికాకో పరిగెత్తుకువెళ్ళి ఆహారపదార్థాలు తీసుకువస్తే సరిపోతుందా అని అడుగుతున్నాను నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మొదట 93 కోట్లు అయితే ఈనాడు 150 కోట్లవరకు పెరిగింది. ఇంకా ఎంత పెరుగుతుందో తెలియదు. ఆంధ్రదేశంలో పరిశ్రమలను అభివృద్ధిని చెందించకపోయినా కనీసం ఇతర రాష్ట్రాలను పోషించటానికి అయినా ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయటానికి ఆంధ్రదేశంలో త్వరగా ప్రాజెక్టులు పూర్తిచేయాలనే ఆలోచన ఎక్కడయినా వుందా అని అడుగుతున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద 64 సంవత్సరంలో 2 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పారు. గవర్నరుగారి ప్రసం

గంలో మూస్తే 66 వరకు వేచివుండండని అంటున్నారు ఇలా ప్రతి సంవత్సరం పొడిగించుకొంటూ పోతే ఎప్పటికి నీరు సప్లయి చేయగలము అన్న ఆలోచన పరిశుత్వానికి వుండాలి. చిన్నచిన్న ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ పవర్ కమీషన్ వారు పర్మిషన్ ఇవ్వకుండా విత్‌హోల్డ్ చేసిన సంఘటనలు వున్నాయి. నీటి సమస్యలు-కృష్ణనీరు దేనిలోకి పెడుతుంది అనేది తేలేవరకు పరిష్కారం కాదంటే ఏ ప్రాజెక్టు కట్టకుండా, మైనర్ ప్రాజెక్టులు కట్టకుండా పెద్దపెద్ద ప్రాజెక్టులు కట్టకుండా, అవి పూర్తి చేయకుండా ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుంది? దేశం అంతా ఒకటే, భారతదేశం అంతా ఒకటే, అంతా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఎక్కడయినా ప్రతిబింబిస్తున్నదా అని అడుగుతున్నాను. ఏదో ఒకటి రెండు మంత్రిపదవులిస్తే తీసుకొని తృప్తి పడుతున్నారు. ఆంధ్రదేశం ఎట్లా వెనుక బడివుంది. వారి హక్కులు ఏమిటి, వారిని ఎట్లా అభివృద్ధిలోనికి తీసుకురావాలి అనే ఆలోచించే మంత్రే కనబడటం లేదు. గోపాలరెడ్డిగారు మంత్రిగా వెళ్ళారు, కె.యల్. రావుగారు వెళ్ళారు, సంజీవయ్యగారు వెళ్ళారు, సంజీవరెడ్డి గారు వెళ్ళారు. వెడుతున్నారు, వస్తూనే వున్నారు. మనవాళ్ళను మంత్రులుగా తీసికొన్నా, మళ్ళా తిప్పి పంపేస్తున్నా మన సమస్య పరిష్కారం అయ్యేటట్లు కనిపించటం లేదు. ఈ నాడు ఏ కార్యక్రమం చూసినా సంతృప్తికరంగా లేదని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. స్పిల్ ఓవర్ స్కీమ్ మొదటి ప్లానులో వున్న తొమ్మిది అట్లాగే వున్నాయి. 1955 వ సంవత్సరానికి పూర్తి కావలసినవి 65 వస్తున్నా అట్లాగే వున్నాయి. మైనర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్ స్కీములు రెండవ ప్లానులో 13, మూడవ ప్లానులో 17 వుంటే అవి ఇంకా అట్లాగే వున్నాయి. అవి చేయకుండా వుంటే ఆహార సమస్య పరిష్కారం కాదని మనవి చేస్తున్నాను. ఆహార సమస్య ఖచ్చితంగా పరిష్కారం కావాలంటే ఈనాడు కేంద్రం అవలంబిస్తున్న సంకుచిత మనస్తత్వాన్ని వదలిపెట్టాలి. ఏ రాష్ట్రం అయినా సరే ఎక్కడ అదనంగా ఖర్చు పెట్టవలసిన అవసరం వుందో అక్కడ అదనంగా ఖర్చుపెట్టే ధోరణిని కేంద్రప్రభుత్వం అవలంబిస్తేనే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. తుంగభద్ర హైలెవల్ కెనాల్‌కు 12 కోట్ల 12 లక్షలు ఖర్చుపెట్టినా ఇంతవరకూ పూర్తి కాలేదు. ఇప్పటికి కూడా దాని పొటెన్షియల్ ఉపయోగించలేకపోయామనే విషయం స్పష్టంగా బోధ పడుతుంది. రాజోలు బండక్రింద కూడా ఉపయోగించలేకపోయాము. మూసి ప్రాజెక్టుక్రింద కూడా ఉపయోగించలేకపోయాము. వీటిక్రింద పొటెన్షియల్‌ను పూర్తిగా వినియో

గించుకోకపోతే వడ్డీ ఎంత నష్టం అవుతోంది? వీటన్నిటిని గురించి తీవ్రంగా ఆలోచించి తమ విధానం మార్చుకోవలసినదని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను

అధ్యక్షా, మనం ఇంకొక విషయంకూడ ఆలోచించాలి ఈనాడు ప్రజా సీకంలో అట్టడుగున ఉన్నటువంటి వ్యవసాయ కూలీలు అనేకమంది ఉన్నారు. చేతిపనులమీద ఆధారపడినటువంటివారున్నారు. ఇంత ప్లాన్ విపరీతంగా కోటాను కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్నాము. దీనివల్ల చాల ఆదాయం వస్తున్నదా అని అడుగుతున్నాను. ఈరోజున వ్యవసాయ కూలీలయొక్క ఆదాయం ఎంత పెరిగింది, కార్పెంటర్ యొక్క ఆదాయం ఎంత పెరిగింది, బ్లాక్‌స్మిత్ యొక్క ఆదాయం ఎంత పెరిగింది. అవన్నీ ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉన్నాయి. ఈ లెక్కలను చూచేటట్లయితే 1959—60లో కొన్ని వెరైటీస్ మాత్రమే ఇస్తున్నాను. కార్పెంటరుకు 103 ఉంటే ఈనాడు 61—62లో 113 మాత్రమే అయినది. అదేవిధంగా బ్లాక్‌స్మిత్‌కు చూచుకున్నట్లయితే 1959లో 99 ఉంటే ఈనాడు 108 మాత్రమే ఉన్నది. కాబ్లర్‌కు 105 ఉంటే 116 మాత్రమే అయినది. ఈ విధంగా ఆడవాళ్లకు చూచుకున్నట్లయితే ఇంకా తక్కువకూడ ఈ వేతనాలు వస్తున్నాయి. ఈ వేతనాలైనా పెంచడానికి ఏమిటి మార్గం. ఏమైనా ఆలోచించామా అంటే: ఈ ఆలోచన ప్రభుత్వానికి ఎక్కడా అవుపడడంలేదు. ఎంతసేపటికి అక్కడ పార్లమెంటులో చెబుతారు. పచ్చినటువంటి ఆదాయం అంతాకూడ ధనవంతులే కాజేస్తున్నారని అంగీకరించారేకాని, దానిని వేద ప్రజా సీకానికి ఎట్లా ముట్టేటట్లు చేయాలి అనేందుకు ఏమీకూడ ప్లాన్ వేయకపోవడం చాల పొరపాటు అయిన విషయం. అంతేకాదు, ఈ మినిమమ్ వేజస్ విషయంలో కరువుభత్యం కూడ ఉన్నది. అనేకమంది, సంజీవయ్యగారుకూడ మన రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాసినట్లు తెలుస్తున్నది. మనయొక్క రాష్ట్రప్రభుత్వాలు ఐడియల్ ఎంప్లాయర్‌గా ఉండాలి. ఈనాడు అన్ని చట్టాలుకూడ మన రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి అమలు జరపడానికి పూనుకోవాలి అని ఉత్తరాలు రాసినట్లుగా తెలుస్తున్నది. అలాంటప్పుడు నేను అడుగుతున్నాను. కరువుభత్యం విషయంలో మన రాష్ట్రప్రభుత్వం అవలంబించినటువంటి దృక్పథం ఏమిటి? ధరలు విపరీతంగా పెరగడానికి ఈ ఎంప్లాయీస్ ఏమన్నా కారకులా, వారికి జీతాలు ఎక్కువ చేయడంవల్ల ఏమన్నా పెరిగాయా అంటే అదికాదే. మీరు అవలంబించే టటువంటి విధానాలు లోపభూయిష్టం గావడంవల్ల వారి జీతాలు విపరీతంగా పెరిగి

పోయాయి. ఈరోజున ఇప్పుడే బస్‌లో వస్తూఉంటే ఆర్. టి. సి వాళ్లు ఇచ్చారు పాపం. ఆ ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ వాళ్లు 3—7—64 న ప్రొటెస్ట్ డేగా అబ్జర్వు చేస్తున్నారు. ఇందువల్ల వారికి మామూలుగా రావలసి నటువంటి కరువు భత్యం అయినాసరే పెంచడానికి నిరాకరిస్తున్నారు. ఏమి చేయమంటారు. నిజమే. ఈ రోజున ప్రొటస్టు డే. అనలు మనం కూడ ప్రొటెస్టు చేయవలసినటువంటి అవసరం ఉన్నది. నేను ప్రొటెస్టు కూడ చేస్తున్నాను ఇప్పుడు. ఈరోజున వారి కరువుభత్యం ఎందువల్ల పెంచరు, వారు ఏవిధంగా తిని పని చేయాలి, ఎట్లా అనేటటువంటి సమస్య పరిష్కారం అవుతుంది రు. 150లు చాలవని ఎం. ఎల్. ఏ.లు చెప్పుకుంటే, గోలె త్తితే తీసుకోండి రు.250 అన్నారే, రు. 150ల వాడికి రు.250 అక్కరలేదు, అట్లాంటివాళ్ళకు రు.15లు మాత్రమే అదనం చేయమని కోరుతున్నాను. ఎందువల్ల చేయరు. లాభం వస్తుందా, నష్టం వస్తున్నదా అంటే అసమర్థత ఎక్కువ అయినప్పుడు చాల నష్టం ఎక్కువగా వస్తూనే ఉంటుంది. సమర్థతతో వ్యవహారం చేసేటట్లుగా ఉంటే లాభం సంపాదించడానికి వీలుంటుంది. కార్మికుల యొక్క కష్టాన్ని దోచుకుని లాభనష్టాలు నిర్ణయించుకోవడం పొరబాటు. కార్మికులకు, మామూలు ప్రజానీకానికి; మన దగ్గర ఉండికూడ పనిచేసేటటువంటి వాళ్ళకు బ్రతకడానికి అవసరమైనటువంటి జీతాలు నిర్ణయించి తరువాత లాభనష్టాలు కలుగజేయాలికాని, ఆయ్యో నాకు ఇంత నష్టం వస్తుంది కనుక జీతాలను తగ్గిస్తానని అనడం ఏమి న్యాయమండి. దానిని తప్పకుండా తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. అంతేకాదు, ఈరోజున ఈ కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్సు చాల విపరీతంగా పెరిగినదని మనకు తెలుసు. 1959—64 మధ్య చూసుకుంటే 40 పాయంట్సు పెరిగింది. మన గవర్నమెంటు ఎంత జీతం పెంచింది. 5, 6 రూపాయలు మాత్రమే పెంచింది ఎన్. జి. ఓస్.కు. ఈరోజున వాళ్ళు మాకు చాలదు, మేము పని చేయలేకపోతున్నాము అంటే ఎట్లా బతకమన్నారు. మనకు తెలుసు దేశంలో లంచగొండితనం విపరీతంగా పెరిగి పోతున్నదని. ఎందువల్ల? ఎందువల్ల అరికట్టలేకపోతున్నాము. న్యాయంగా కనీసం బతకడానికి అవసరమైనటువంటి జీతం అయినా ఇవ్వకపోయినట్లయితే ఏమిటి? ఎవరైనా ఒక పోలీస్ కానిస్టేబుల్ వచ్చి అయ్యా ఒక రూపాయి ఇవ్వమంటే దానికి ఎవరైనా బాధపడతాడా? ఏమి చేస్తాడు, పోనీలే పాపం బతకలేక అడుగుతున్నాడు అని—ఏమిటి మనం అనుకుంటున్నాము. ఆ రకంగానే అనేకం జరుగుతున్నాయి. ఎందువల్ల, ఈరోజున ఉన్న వ్యవస్థను మార్చడానికి కనీసం

ప్రతివాడికి అవసరమైనటువంటి జీతాలు ఇయ్యాలని అనేటటువంటి సూత్రాలను ముందు మీ సోషలిజమ్‌లో మీకు ఏమాత్రమైనా విశ్వాసం ఉన్నట్లయితే, దానిని అంగీకరించినప్పుడే మీ సోషలిజమ్‌లో కొంతైనా అసలు నేతిబీరకాయి సోషలిజమ్ కాకుండా, కొంచం ఒకపాలు అయినా నెయ్యి ఉన్నదని అనుకోడానికి వీలవుతుంది. అందువల్ల ఈరోజున ముఖ్యంగా ఈ ప్రభుత్వంయొక్క గవర్నమెంటు ఎంప్లాయీస్‌కు వారు కోరుతున్నటువంటి కరువుభత్యం వెంటనే ఇవ్వాలనే అవసరం ఉంది మిత్రులు నాగిరెడ్డిగారుకూడ చెప్పారు ఎలెక్ట్రిసిటీ వర్కర్సును గురించి ఆ రోజున ఈ ఎలెక్ట్రిసిటీ వర్కర్సు 36 గంటలు సమ్మె చేశాగు. సమ్మె చేసినప్పుడు రాష్ట్రంలో అన్ని మూలలాకూడ అల్లాడిపోయారు ఇంకా 36 గంటలు సాగేటట్లయితే దేశానికి ముఖ్యంగా రాష్ట్రంలో కొన్ని కోట్ల రూపాయలు నష్టం వచ్చేది. అట్లాంటప్పుడు నేను ఆ యూనియన్ అధ్యక్షులైనటువంటి కె ఎల్ నరసింహారావుగారు వెళ్ళి అక్కడ చీఫ్ ఇంజనీర్‌తోను, మంత్రిగారితోను, బోర్డు ప్రెసిడెంటు అయినటువంటి నరసింగరావుగారితోను కూడ మాట్లాడి. వారు ఇచ్చినటువంటి హామీ మీద ఒక నెలరోజులలో పరిష్కారం చేస్తామని చెప్పారు. నెల, 2 నెలలు అయినది, 3 నెలలు కావస్తున్నది. అబ్బే లేదే, మరిచిపోయారా ? వాగ్దానాలు, చేసేటటువంటి వాగ్దానాలు ఈ రకంగా చేసేటట్లయితే ప్రభుత్వం మీద విశ్వాసం ఉండాలి, విశ్వాసం ఉండాలి అంటే ఎక్కడినుంచి ఉంచుతారు. ఎందువల్ల నెలరోజులలో పరిష్కారం చేయలేకపోయినారు. వారు ఆకాశంలో ఉండేటటువంటి చందమామను ఏమన్నా కోరుతున్నారా? కోరలేదే. ప్రభుత్వానికి మిగిలిన గవర్నమెంటు ఎంప్లాయీస్‌కు ఎంత ఇయ్యాలో అంతే ఇవ్వమని అడిగారు. ఇది ఏమీ కొత్త విధానం కాదే. ముఖ్యమంత్రిగారు చెప్పవచ్చు. ఈయొక్క వర్కు ఛార్జిడ్ ఎలెక్ట్రిసిటీ వాళ్ళకు కనుక ఇచ్చేటట్లయితే మిగిలిన వాళ్ళందరికి ఇవ్వవలసి వస్తుందని. అలాంటప్పుడు నేను ఒక ప్రశ్న వేస్తున్నాను. 1957 లో ఎప్పుడో పే కమిటీయొక్క సూచనలు ఈ ఎలెక్ట్రిసిటీ వర్కు ఛార్జిడ్ వాళ్ళకు ఎందువల్ల సన్నయి చేయించారు. పే కమిటీయొక్క సూచనలు తరువాత ఇచ్చినటువంటి ఇంక్రిమెంట్లు మీరు వర్కుఛార్జిడ్ వాళ్ళకు అమలు జరిపి, ఈనాడు ఇచ్చినటువంటి 5, 6 రూపాయలు ఎక్కువ ఇవ్వమంటే మేము దీనిని అందరం కలిసి ఆలోచించాలని చెప్పడం అసలు మనకు ఉన్నటువంటి బాధ్యతలను తప్పించుకోవడంతప్ప, మరి ఏమిటని నేను అడుగుతున్నాను. ఎక్కడో దీనికి అంతా లెక్క వేస్తారట. మహాఅయితే 20లక్షల రూపాయలు అదనంగా అవుతుందట.

ఒక 20 లక్షల రూపాయలకు కక్కుర్తిపడి ఇంతమందిలో అసంతృప్తి జ్వాలలు రేకెత్తించి, ఈరోజున మనం ఇదేవిధంగా పరిపాలన చేస్తామని అనుకుంటే ఎంత కాలం మెజైనా ఆపగలుగుతాము. ఏదో బ్రహ్మాండంగా సుబ్బారెడ్డిగారు చెప్పారు, పాపం అమాయకుడు ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతాడుఅని మేము చెప్పినప్పటి కైనాసరే— నేను ఫైల్ పంపించాను, ఫైల్ నాదగ్గర లేదు, పోయింది ఫైనాన్స్ శాఖకు పోయిందో, ముఖ్యమంత్రిగారి దగ్గరకు పోయిందో, ఏట్లోకి ఎక్కడ కొట్టుకొని పోతుందోఅని చెబితే ప్రయోజనం ఏమిటి. ఏమి చేయబోతున్నారు ఈ రోజున? ఎక్కడ ఉంది ఈ ఫైల్? ఏమైపోయింది? ఆ రికమండేషన్స్ ఏమిటి? ఈ సమావేశం, ఈ సెషన్ పూర్తిఅయేలోపు దాని మీద తప్పకుండా ప్రకటించాల్సిన అవసరంఉంది. లేకపోతే తిరిగి ఎలెక్ట్రిసిటీవాళ్లు కమక సమ్మెచేయగలిగేటటువంటి పరిస్థితి వచ్చినట్లయితే మనం ఎవరం ఆపగలిగేటటువంటి స్థితిలో ఉండం. అంత తీవ్రమైనటువంటి అసంతృప్తి ఈ రోజున వాళ్ళలో ఉంది. దానికి కారణం మీరు ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నిలబెట్టుకోలేకపోవడం కారణమని మీకు చెప్పవలసినటువంటి అవసరం ఉందని మాత్రం నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకొక విషయం ఉంది, అధ్యక్షా. ఇట్లా మెర్జ్ చేసినది వీళ్ళను మామూలు ఎంప్లాయిస్‌గా చేసినది కేవలం చూడమని చెప్పినది కొత్తకాదు. ఒరిస్సా రాష్ట్రంలో చేసినారు, మద్రాస్ రాష్ట్రంలో చేసినారు, మైసూరు రాష్ట్రంలో చేసినారు, ఆన్ని రాష్ట్రాల్లో-ఈ ఒక్క రాష్ట్రంలో లేదు. ఏదో విధంగా బ్రహ్మానందరెడ్డి గారికి పోతే వక నెలరోజులు తప్పినా తప్పినది వీళ్ళ బాధ. కొంతైనా 20 లక్షలో, 10 లక్షలో ఎంత మిగిలినా మిగిలినదేఅని ఏదో రకంగా ఆలోచించడంకాదు. రాష్ట్రాల్లో ఈ రకమైనటువంటి ఎకానమీ అంటే ఇది కాదు ఎకానమీ. ఎక్కువ ఖర్చు పెట్టి ఎక్కువ ఉత్పత్తి సాధించి, ఉత్పత్తి ఎక్కువచేయడానికి యత్నించాలి కాని 10 మందికి ఏదో జీతాలు కోసినంతమాత్రాన అది ఎకానమీ అనిపించుకోదు అని మాత్ర నేను వారికి విజ్ఞప్తిచేస్తున్నాను. అందువల్ల ఆ రకమైనటువంటి ధోరణి ఒదలి పెట్టాలని విజ్ఞప్తిచేస్తూ ఈ నాడు తప్పకుండా దీనిని మాత్రం తప్పకుండా పరిష్కారంచేయడానికి పూనుకోవాలని మాత్రం వారి దృష్టికి తీసుకొనివస్తున్నాను.

అధ్యక్షా, పంచాయతీ ఎలెక్షన్ను గురించి కొంచం చెప్పాలి. ఇందాక మిత్రులు నాగిరెడ్డిగారు చెప్పారు. పంచాయతీలలో దౌర్జన్యాలు జరిగినాయని, వాటన్నింటి గురించి చెప్పారు వీవిధంగాను వ్యక్తిగత విషయాలు కాదు, ఒక వేళ జరగవచ్చు, జరగకపోవచ్చు. ఒకవేళ చచ్చిపోయినంతమాత్రాన మునిగి

పోయింది ఏమీ లేదు ఆ చావులకు పగ తీర్చుకోడానికి పూనుకున్నట్లయితే అనేక మంది తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. అది జరగకుండా ఉండాలని, వ్యక్తిగత మైన విషయాలలో జరగకుండా ఉండాలని, మన ఎదుట ఉన్న అశేషమైన ప్రజా నీకం అందుకు మమ్ములను ప్రోత్సాహించాలని, అవుపడనటువంటి దేవునికికూడాను ఆరకమైనటువంటి భావాలు కలుగజేయాలనికూడ ప్రార్థిస్తూ-కాని ప్రభుత్వ విధా నాలు మాత్రం ఏ రకంగా ఉన్నాయి. అసలు పోలీస్ డిపార్టుమెంటు అసమర్థత, ఇంతకన్న అసమర్థపు డిపార్టమెంటు ఎక్కడైనా ఉన్నదాఅని నేను అడుగు తున్నాను. కృష్ణా జిల్లాలో చూస్తున్నాము ఎన్ని కూనీలు జరిగినాయి? ఎన్నిటిని పట్టుకున్నారు? దానిలో మిగిలిన వాటిలో ఆయితే 10 మందిని, 20 మందిని, అవ సరం అయిన దానికన్న 3 రెట్లు, 4 రెట్లు ఎరెస్టుచేసి జైలులో పారేస్తారు. పిట్లలో జరిగేటట్లయితే ఏమని చేశారు? ఎందువల్ల చేయలేకపోయినారు. పోలీస్ డిపార్టుమెంటు కూడ పూర్తిగా మార్చవలసినటువంటి అవసరం ఉంది. అదే రకంగా ఉన్నట్లయితే న్యాయం ఎక్కడా జరగదు. ముఖ్యంగా భూస్వాముల ప్రాబ ల్యంలో ఓడిఉంది ఈ పోలీస్ డిపార్టుమెంటు అని చెబితే దానిలో ఎక్కడాకూడ ఆశ్చర్యం లేదు అని కూడ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అందువల్ల ఇవన్నీకూడ చూచినప్పుడు ఏమవుతుంది? పోలీసులు ఈ రోజున వారి ఇష్టంవచ్చినట్లుగా పెద్ద కూనీ కేస్ జరిగితే వారు ఇంతవరకుపోయి పూర్తి ఇన్‌వెస్టిగేట్ కూడ చేయ లేరు అంటే దానిలో ఆశ్చర్యంలేదు. కొంతమంది మిత్రులుకూడ పోయి కూడ చెప్పారుట, ఏదో దీనిలో ఉండే, ఏదో ఇంకా దీనితోఉండేవిషయం. మంత్రులైనా కూడా అల్లాంటివి జరిగినప్పుడు జాగ్రత్తగా ఆలోచించి పిలిచి వాటిలో కొన్ని ఏదో తనయొక్క మిత్రులు, బంధువులు ఎవరో చెప్పినటువంటి మాటలను వమ్మి వాటి మీద అభిప్రాయాలకువచ్చి వాటిని కాబినెట్‌లో వీటిక్రింద తీసుకోవడం చాల పొరబాటు అవుతుందని నేను మంత్రివర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

తరువాత ఇప్పుడు ఈ పంచాయతీ ఎలక్షన్లను గురించి కొంచెంచెప్పాలండి. ఇక్కడ దాదాపు నూటికి 50 వంతులు ఎలెక్షన్ లేకుండా వచ్చివాయి. నిజమే సంతోషమే. అక్కడైనా ఘర్షణలేకుండా ఉంది. కాని ఖర్చుచేసినటువంటి డబ్బు అవలంబించినటువంటి పద్ధతులేమిటి? ఏదో కమ్యూనిస్టు పార్టీ తరపున మేము చెప్పడం కాదు. కొండయ్య గారు చెప్పారు. ఇటువైపు నుంచి అనేక మంది చెప్పారు. ఎంతమంది చెప్పినా ఏమని చెప్పారు. ఈ రోజున పంచాయతీ ఎలెక్షన్లలో ప్రజాస్వామికానికి రుజువుగా ఎవరు ఎక్కువ

సారా కోసం ఖర్చుపరచారు, ఎవరు గుండాయిజమ్, రౌడీజమ్ ఎక్కువ చేశారు? అనేటటువంటి దానికి ప్రతిబింబంగా తయారైనది. ఇదే రకంగా పద్ధతులు ఎందు వల్ల జరుగుతున్నాయి ఏదో వ్యక్తులను అని లాభంలేదు. ఈ రోజున పంచాయతీలను తీసుకొనివెళ్లి సమితులకు, జిల్లా పరిషత్తులకు ముడిపెట్టేటప్పటికి వచ్చేటటువంటి సాధకబాధకాలుతప్ప ఇంకొటి ఏమి లేదు. పూర్వంలాగానే ప్రత్యక్షప్ర ఎన్నికలు జరిపేటట్లయితే ఈ రకమైనటువంటి కనీసం గ్రామాలలో కలిసి ఉండే టటువంటి వాళ్లు చిన్న చిన్న గ్రామాలకు ఈ రోజున మనం పంచాయతీలను పెట్టాము 60, 70 ఓట్లకు కూడ పంచాయతీలు ఉన్నాయి అక్కడైనా సరే ఈ కొట్లాటలు, దెబ్బలాటలు లేకుండా గ్రామాలు ఐకమత్యంగా ఉండేటటువంటి వాతావరణం ఉంటుంది అనేటటువంటి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ రోజున ఉండే టటువంటి పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులయొక్క నిర్మాణమును మార్చ వలసినటువంటి అవసరం ఉన్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అందువల్ల ఇక్కడ ఈ రోజున రామరాజ్యం అమలుజరుగుతున్నది. నిజమే, రామరాజ్యం అమలుజర గాలని మేము కూడ కోరుతున్నాము. కాని రామరాజ్యం వచ్చినదో లేదో కాని రావణ కృత్యాలు మాత్రం చాల ఎక్కువగా జరుగుతున్నాయని చాల స్పష్టంగా మనకు బోధపడుతుంది. దీనిని అరికట్టకపోతే నాగిరెడ్డి చెప్పినట్లు ఈ ప్రజాస్వామ్యం ఉండదు, మీకు కూడ దక్కదు అనేటటువంటి విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను మీకంచె పెద్దపెద్ద భూస్వాములు పరిపాలన ఈ రోజున వచ్చేసేసి ఈ నాడు ఉన్నటువంటి ఈ మాత్రం ప్రజాస్వామికం కూడ అంతమొందేటటువంటి ప్రమాదం ఉన్నదని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. దానిని దృష్టిలో పెట్టుకొని మీరు వ్యవహరించాలని ఈనాడు పంచాయతీల ద్వారా వచ్చినటువంటి పంచాయతీ సమితులలో మార్పుచేసి అసెంబ్లీకి ఏవిధంగా ప్రత్యేకపు ఎన్నికలు జరిగినాయో అదే రకంగా ప్రత్యక్ష ఎన్నికలు జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

విజయవాడలో firing జరిగింది. ముఖ్యమంత్రిగారు council లో ఇచ్చిన ఉపన్యాసాన్ని చదివాను. మేము ఏదో communists గాని, leftists గాని, rightists గాని, ఎవరుగాని చేసినారని చెప్పలేదే. Person వల్ల జరిగిందని చెప్పారు. కాని ఈ రోజున వచ్చినటువంటి developments అన్నీ కూడా వాటికి సంబంధించి కొంత మంది నాయకులు చేసినటువంటి పనులు ఉపన్యాసాలు ఎందుకు దారితీశాయి. మొట్టమొదట వచ్చి దానిని incidental గా జరిగిందని report ఇచ్చిన తరువాత, వెంటనే కాదని చెప్పడం జరిగింది. దీన్ని

అంతా తుణ్ణంగా విచారణ జరిపించాలని అడుగుతున్నామే. బహిరంగ విచారణ చేయాలని అందరు కూడా కోరుతున్నాము. అలాంటి పనులు చేసిన వారిని ప్రజలముందు పెట్టి ప్రజల చేతనే బుద్ధి చెప్పించడానికి వీలుంటుంది కదా! పోలీసు enquiry కి, దీనికి చాలా భేధము ఉంటుంది నాకు తెలుసు, పోలీసువారు ఎప్పుడు కూడా బహిరంగ విచారణకు అంగీకరించరు. Public judiciory enquiry కి పోలీసు డిపార్టుమెంటు కూడా సిద్ధంగా వుండదు. దాని బలహీనత, దాని అసమర్ధత అంతా కూడా బయట పడుతుంది. అందువల్ల public enquiryకి వారు అంగీకరించరు. అందువల్లనే ముఖ్యమంత్రిగారు కూడా దీనిని dodge చేస్తున్నారని నేను అనుకుంటున్నాను. ఈ రోజున అక్కడ పట్టణ కమ్యూనిస్టు M. P. కార్యదర్శి అయినటువంటి T. వెంకటేశ్వరరావు ఒక statement ఇచ్చారు. ఏమిటంటె, కొంత మందిని ప్రజలు పోలీసులకు అప్పగించారు, వారు అగ్గిపెట్టి పారిపోతున్నారని. కాని వాళ్ళను వదలిపెట్టారే! వారిని విచారణ చేయవలసిన అవసరం లేదా! పోని, వాళ్లు ఎందువల్ల పారిపోతున్నారని కనుక్కోవలసిన అవసరం లేదా! ఇంకొకటి చూడండి. వాళ్ళ ఇంటికి వాళ్లే నిప్పు పెట్టుకున్నారట. ఈ రకమైన statements ఎక్కడికి దారి తీస్తాయో ఆలోచించవలసిందని నేను కోరుతున్నాను. వెంకటేశ్వరరావుగారు ఇచ్చిన statement లో ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. విద్యాధరపురంలో షేక్ చిన్న మీరాగారి ఇల్లు తగులబడుతున్నప్పుడు పారిపోతున్న వ్యక్తిని పట్టుకొని అప్పగించినా, వదలివేశారు. స్థానికంగా ఉన్న తగువుల మూలంగా ఎవరో ఇచ్చిన పక్షపాత మైనటువంటి సాక్ష్యాన్ని నమ్మి సూరిచెట్టి వెంకటరమణ, కోటేశ్వరమ్మలను arrest చేశారు. ఆధారం లేకుండా చుక్కమ్మను 19 వ తారీఖున జరిగిన వేరొక ఘట్టనలో arrest చేసినట్లుతెలుస్తుంది. ఏవిధమైనటువంటి ఆధారం లేకుండా ఈ రకంగా చేయడం ఏమి న్యాయము? ఎవరో కరపత్రాలు వేసిన దానిని ఆధారం చేసుకొని చేశామని అంటారు. అనేకం వున్నాయి. ఈ రోజున అనేక మంది కాంగ్రెస్ నాయకులు సమావేశమై ఎవరో లక్షాధికారులు దీని వెనకాల ఉన్నారు. వారు కాంగ్రెస్‌లో ఉన్నప్పటికైనా సరే, దీనిని తీవ్రంగా విచారణ చేయాలని ఆందోళన చేస్తూ, తీర్మానం చేసి కరపత్రాలు వేసి statements ఇస్తూ ఉంటే ఒకరుకూడా పట్టించుకోకుండా ఇదంతకూడా కమ్యూనిస్టులనుంచి వచ్చిందనుకొంటె బొరబాటు. కమ్యూనిస్టులు అంత తెలివి తక్కువవాళ్ళు కాము. తగాదాలు

మీలోకూడా ఉన్నాయి, మీకుకూడా అగుపడుతూనే ఉన్నాయి. ఉన్నప్పటికైనా సరే, ఇళ్లు తగలబెట్టుకొనడం ఆ విధంగాచేసి మా పలుకుబడిని పోగొట్టుకుంటామని మా చేతితో మా కన్ను మేమే పొడుచుకోము అని వారు మీకు ఇస్తాము. జరిగిందాన్ని గురించి న్యాయంగా విచారణ చేయండి. ఏ పార్టీలో ఉన్నప్పటికైనాసరే, బయట పెట్టండి. లక్షాధికారైనాసరే, భిక్షాధికారైనాసరే, చట్టము ఒకటిగానే చూస్తుందనే సత్యాన్ని చాటండి అది ఈరోజున మీమీద ఆధారపడి ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంక 1, 2 points చెప్పి విరమిస్తాను. ఈరోజున corporations ఉన్నాయి. Economy అంటున్నారు. బాగానే ఉన్నది. ఈ economy విషయంలో ఈ corporations పెట్టారు. ఎన్ని corporations పెట్టారు? వీటి అవసరం ఏమి ఉన్నది. ఇవి చేసేటటువంటి పని ఏమిటి అని ఒక రవ్వ ఆలోచించండి. ముఖ్యంగా Electricity Board గురించి చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈరోజున కొంతమందితో మాట్లాడుతూ ఉంటే వారు అన్నారు- అయ్యా మంత్రిగారి పదవి ఎవరికి కావాలండి, ఏదో corporationకు అధ్యక్షత, Electricity Boardకు అధ్యక్షత ఉంటే, అదే పదివేలు, అదేచాలు, నరిపోతుందని చెప్పుతున్నారు. ఎందువల్ల? Electricity Boards విషయంలో ముఖ్యమంత్రిగారికి, ముఖ్యంగా A.C. సుబ్బారెడ్డిగారి దృష్టికి వచ్చిందని అనుకొంటాము. ఒక bridge కట్టడంలో జరిగినటువంటి అవకతవకలు ఈరోజున ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉన్నది. అసలు ఈ Electricity Boardను వెంటనే రద్దుచేయవలసిన అవసరం ఉన్నది. కేంద్రప్రభుత్వము ఏమైనా చెప్పివారేరే, ఒక వేళ ఇది ఉండవలసిన అవసరం ఉంటే, ఇది ఈ రకంగా కాకుండా, ఇంకొక విధంగా దీనిని నిర్మించవలసిన అవసరం ఉన్నది. కొత్తగూడెం థర్మల్ station 24—2—64న ఒక bridge, Railway side lineకు ఒక bridge కట్టడానికి tenders పిలచారు. అసలు Railway Engineer దానికి 13 లక్షల రూపాయలకు మాత్రం estimate తయారుచేసి పంపించారు. కాని మన S. E. Kothagudemగారు 19 లక్షలకు మొట్టమొదట tender call for చేశారు మళ్లీ revised estimate అని చెప్పి 17 లక్షలకు తగ్గించడం జరిగింది. దానికి tendersకు date fix చేశారు. తరువాత, ఏ పత్రికలలోను ప్రకటించకుండానే మళ్లీ దానిని extend చేయడం జరిగింది, extend చేశారు. అనేకమంది tenders పెట్టారు. 1½ కోటి రూపాయలు work out చేసినటువంటివారు పెట్టారు, 15 లక్షలు work చేసినటువంటివారు పెట్టారు, 10 లక్షలు చేసినటువంటివారు

పెట్టారు. 15 లక్షలు work చేసినటువంటివారు అన్నిటికంటె తక్కువగా 13 లక్షలకు tender ఇచ్చారు. అటువంటివారిని కాదని 15లక్షల 68వేలకు tender ఇచ్చినటువంటివారికి ఎందువల్ల ఇచ్చారు పోనీ, tender ఇచ్చేముందు అయ్యా ఈయన ఎక్కువ పెట్టాడు, ఈయన తక్కువ పెట్టాడు, కనుక దాన్ని గురించి negotiate చేసి, పోనీ దానిని తగ్గించడానికి ఏమైనా time తీసుకొని చేశారా? అబ్బే అట్లాంటి పనులు ఎందుకు చేస్తారు. అట్లాంటి పనులు ఏమీ చేసే అలవాటు లేనేలేదు కదా. వెంటనే మూడు రోజులకు final work order ఇచ్చారు. నేను అడుగుతున్నాను ముఖ్యమంత్రిగారిని, ఈ విధంగా ఈ బోర్డువల్ల మన state కు మూడు లక్షల రూపాయలు నష్టం వచ్చిందిగదా, దీనికి ఏమి చెప్పుకారని ఆ బోర్డు autonomy కానివ్వండి, మరొకటి కానివ్వండి ఇట్లాంటివి చేస్తే, ఊరికే ఉంచే ఎట్లా. Finance Ministerగారు పూర్వము estimates committee లో ఉండేవారు. వారు ఉంటే ఎంతో బాగుండేది ఇట్లాంటిని బయట పెట్టడానికి చాలా ఉపయోగంగా ఉండేది. కనుక ఈరోజున మూడు లక్షల రూపాయలు ఆయన దగ్గరనుంచి తీసుకొని కట్టిస్తారా? అదేమైనా consider చేయబోతున్నారా అదీ లేదు. నిన్న ఎ. సి. సుబ్బారెడ్డిగారు మరొక విషయం చెప్పారు. మా చెర్ల సిమెంటు కంపెనీవారు ముందు production ప్రారంభించినప్పటినుంచి మాత్రమే దానిని ఏమైనా లెక్కలోకి తీసుకుంటారు నాకు తెలుసు, చిన్నచిన్న factories కు date of contract దగ్గరనుంచి అమలుజరిపిన ఘట్టనలు ఉన్నాయి. దానిని అయినాసరే రాజీ పడేటప్పుడు, ఎందుకంటే అది ప్రభుత్వ సొమ్ము. ఎవరి తాత సొమ్ము కాదు. కనుక ఆ రాజీ పడేటప్పుడైనా, దాన్నిగురించి ముఖ్యమంత్రిగారిని finance మంత్రిగారిని ఏమైనా అడిగారా, ఒక రవ్వవారిని consult చేస్తే ఏమి పోయింది. దానికి కూడా ఆస్కారం లేదే, ఇటువంటి autonomous bodies ను రద్దుచేస్తేనేగాని మన ప్రభుత్వము బాగుపడదు, ఈ ప్రభుత్వ విధానములో నష్టపరచేటటువంటి పద్ధతులు పోవు అనేది మీ దృష్టికి తెస్తున్నాను. ఈ corporation ను ఎందువల్ల రద్దుచేయమని అంటున్నాను అంటె, mining corporation ఉన్నది. Estimate committee వెంగళరావుగారు, రాఘవులుగారు, అదంతా కూడా తయారు చేశారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు అనే భేదాలు లేనేలేవు. చాలా విషయాలు వెంగళరావుగారు, రాఘవులుగారుతీర్మానం పురస్కరించుకొని, mention చేయడం జరిగింది. దాంతో వచ్చిన నష్టం చూచుకుంటే కనీసం 10, 15 లక్షలు నష్టం ఈ రోజున ఆ corporation వల్ల వచ్చిందని

రుజావు చేయడానికి ఏమి చర్య తీసుకున్నారు. ఆ managing director. అతడు రెండింటికి డైరెక్టరు అతను. అది ప్రమోషనో ఏమో తెలియదు. దాని మీద ఏమి చర్య తీసుకొనబోతున్నారని చెప్పడం లేదు. అంతేకాదు, estimates committee అనేక రిపోర్టులు మీముందు పెట్టుతున్నది. వాటిని మీరు ఆలో చిస్తున్నారా? చెన్నారెడ్డిగారు estimates committee లో ఉన్నప్పుడు ఎంతో ఆందోళన చేసి, ఉత్తరంమీద ఉత్తరం వ్రాసేవారు. మాకు ఓపిక లేకపోవడం వల్లనో పట్టణంలో లేకపోవడం వల్లనో, మేము వ్రాయడం లేదు. కాని ఇప్పుడు వ్రాయనక్కరలేదు. Finance Minister గా ఉంటె పనికూడా తక్కువ అనుకొంటాను అందువల్ల వాటన్నింటిని తీసుకొని, శుభ్రంగా చదివి. వాటిమీద చర్య తీసుకొనవలెనని కోరుతున్నాను. ముఖ్యంగా చెన్నారెడ్డిగారు మేము dropt చేసినటువంటి Government Printing Press మీద report లో ఒక సూచన కూడా అమలు జరగలేదు. వాటిని మీ దృష్టికి తెస్తున్నాను.

తరువాత నిన్న question hour లో ఒక విషయం వచ్చింది. ఒక headmaster మీద చర్య తీసుకొన్నదానిని ముఖ్యమంత్రిగారు సమర్థించినందుకు దాన్నిగురించి కొన్ని విషయాలను House దృష్టికి తీసుకురావలసి యున్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: రేపు అది half on hour discussion లో వస్తుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: దానికి half on hour discussion వరకు ఎందుకండి, అప్పుడు అందరము మాట్లాడలేముగదా. ఇప్పుడే చెప్పితే ఇప్పుడే దాన్ని గురించి మాట్లాడితే, దానికి సమాధానం చెప్పితే, మళ్ళీ మంత్రిగారికి అప్పుడు తేలిక అయిపోతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: నిజమే, అయినా half an hour discussion ఉన్నది కదా, If you want to repeat the same, you have got the half an hour dissoussion.

Sri *Pillalamarri Venkateswarlu*: I am not repeating. I have not mentioned this previously. Even in the question hour, it was left out for half an hour discussion.

Mr. Deputy Speaker: That is all right.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : కన్యాగురుకులం High School, Begumpet ఆ managing committee లో చాలా బాధ్యతగలవాళ్ళు అంటా directors గా ఉన్నారు.

Dr. Sumitra Devi
Smt. Khonda (President)
Smt. T. N. Sadalakshmi (Vice President)
Kundra Kulkarni (Correspondent)

Smt. Susila Devi Kobadia wife of Present Vice-President.

Dr. Kobodia former Educational Officer

S. Sankariah, B.A., LL.B., Advocate, Inspectors of Girls Schools.

వీరంతా ఉన్నారు. Misappropriation గురించి చెబుతూఉంటే chief Minister గారు అడిగారు—హెడ్‌మాస్టరుగారు ఏమిచేస్తున్నాడు అని. ఆ స్కూలులో ఏ హెడ్‌మాష్టరును ఒక సంవత్సరముకంటే ఎక్కువ కంటిన్యూ కానివ్వడము లేదు. ఈ హెడ్ మాస్టరువచ్చి ఇరవై నెలలు అయినది ఆయన వచ్చినప్పటినుండి కూడ అక్కడ సరిగ్గా లేదని యాక్షన్ తీసుకోవాలని రిపోర్టు పంపిస్తుంటే ఆయనకు జీతముకూడా యివ్వకుండ పంపించివేయడము జరిగింది. ఇంత పలుకుబడి ఉన్నవారి విషయంలో రికార్డు తగులబెట్టి Misoppropriate చేసినది బుజువు అవుతున్నప్పుడు హెడ్ మాష్టరును డిస్‌మిస్ చేస్తుంటే ప్రభుత్వము కూడ తనకు సంబంధం లేదనుకుంటే ఎట్లా? మనము డబ్బు ఇస్తున్నాము. అది ఎవరి స్వంత ఆస్తికాదు. వారి ఇష్టము వచ్చినట్లు చేయటానికి వీలులేదు. ప్రియి వేటు మానేజ్‌మెంటు క్రింద ఉన్నప్పటికి హెడ్‌మాస్టరుకు టీచర్సుకు రైట్సు ఉన్నవి. వాటిని పాటించకుండా చేస్తుంటే ముఖ్యమంత్రిగారు అవి గర్హించ కుండా కూర్చున్నారంటే ఇంకా ఆలాంటి చర్యలు ఎక్కువ చేయడానికి ఆస్కారము ఉంటుంది కనుక అవన్ని ఆలోచించాలని అలాంటి చర్యలు అరికట్టడము అవసరమని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము.

ఈ అడ్రసు చదువుతూంటే ఏ విధంగాను సంతృప్తి కలగించడము లేదు. హారిజన సమస్య తీవ్రతరమైనది ఇప్పుడు ఉన్న విధానము ప్రకారం

ఇతర జోన్సు నుండివచ్చి వారి ఇష్టము వచ్చినట్లు ఆహార ధాన్యాలు కొనుక్కొనుటకు అవకాశం కల్పించేటట్లయితే ఆంధ్ర రాష్ట్రములో ఇప్పుడున్న పరిస్థితులకంటే ఇంకా ఎక్కువ అధ్వాన్న పరిస్థితులు ఏర్పడుతాయి కనుక అలాంటివి అమలు జరుగకుండాచూడాలి. ఈ ప్రిఫ్రేక్ ఆపివేయాలి. భూసంస్కరణలు అమలు జరిపి పెద్ద పెద్ద ఫ్యాక్టరీ యజమానులు భూస్వాముల వద్ద ఉన్న ధాన్యం నిలువలను తీసుకొని ప్రజల ఆహార సంక్షోభాన్ని పరిష్కారము చేయాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అధ్యక్షా, గత నాలుగైదు రోజులుగా జరుగుతున్న గవర్నరు గారి అడ్రస్‌పైన జరిగిన చర్చలో చాలా మంది సభ్యులు పాల్గొన్నారు. అనేక విషయాలను గురించి, వారు అనుకొన్నటువంటి లోపాల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడము సహజము, న్యాయము కాని కొన్ని కొన్ని ఉపన్యాసాలు ఎక్కువ ఆవేశపూరితముగా ఉన్నవి. దీనికి కారణము మనము అర్థము చేసుకోవచ్చును. విజయవాడలో గృహదహనాల గురించి, పంచాయతీ ఎలక్షన్సు గురించి చెప్పారు—దాని సంగతి చివరకు మనవిచేస్తాను. మొట్టమొదట—గవర్నరు గారి అడ్రస్‌లో అన్ని విషయాల గురించి చెప్పలేదని సెక్యూలరిజం గురించి గాని, నాన్ అలైన్‌మెంటు, సోషలిజం గురించి కాని చెప్పలేదని, నాగార్జునసాగర్ లేక ఇతర పెద్ద ప్రాజెక్టులు—ఎలెక్ట్రిసిటీ ప్రాజెక్టులు గురించి గాని చెప్పలేదన్నారు. ఒకవేళ వీటన్నిటి గురించి చెప్పియున్నట్లయితే ఇది ఒక అడ్మినిస్ట్రేషన్ రిపోర్టు అని, చెప్పకుండా ఉంటే చెప్పలేదని—ఇది మామూలుగా మనకు వచ్చే విమర్శ. అయితే నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయము గాని, T. B. High Level Canal గురించి గాని, రామగుండం, కొత్తగూడెం ప్రాజెక్టుల గురించి గాని చెప్పలేదని అంటే ఇవి unimportant అనో లేక చెప్పకోదగినంత ప్రోగ్రెస్ లేదనో కాదు. గత బడ్జెటు సమావేశములో వీటన్నిటిని గురించి అనుకొన్న షెడ్యూల్ ప్రకారము జరుగుతున్న పనినిగురించి విపులముగా చర్చించుకొన్నాము. అందువల్ల ఇప్పుడు మళ్ళీ గవర్నరు గారి అడ్రస్సులో ఉదహరించకపోవడము జరిగింది ఇప్పుడు పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు గారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడారు. మీకు తెలియనిది కాదు. అనేక మంది అన్ని పార్టీలకు చెందిన సభ్యులై తేనేమి, ప్రభుత్వమైతేనేమి అనేక సార్లు—ఒక సారి కాదు డజన్ల సార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకరావడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఈ మాదిరిగా డబ్బు ఖర్చుపెట్టేట్లుంటే ఈ ప్రాజెక్టు చాలా Uneconomic గా ఉండటమే కాకుండా

ప్లాను చేసుకొనవలసియున్నదని ఏదైనా వారు ఆలస్యముచేసి belated గా చేస్తే నిష్ప్రయోజనము అవుతుందని దయచేసి వెంటనే కొద్ది రోజులలో తీర్మానము చేయవలసిందని—మూడు నాలుగు రోజులు కూడ కాలేదు—వారి దృష్టికి తెచ్చాను. మేము పదే పదే చెపుతున్నాము—భారతదేశములో కొరత ఉన్నదను కొంటున్నాము, ఆహార ధాన్యాలకు ఇతర దేశాలకు కూడ పోతున్నాము. ఇక్కడ ఒక ప్రదేశము చూపిస్తున్నాము, ఎగ్జిక్యూట్ చేసి చూపిస్తాము, కేవలము అంచనాలు మాత్రమే కాదు, అని గట్టిగా మనవిచేస్తున్నాను. ఈ శాసన సభ్యుల అందరి కోరికయే కాదు, ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి కోరిక. భారతదేశ ప్రజలందరికి ఇది తెలిసిఉంటే దీనిని తప్పక సమర్థించగలరని అనుకుంటున్నాను. ఇక్కడ పెద్దల ఉపన్యాసములు చెప్పినప్పుడు—నాగార్జునసాగర్ క్రింద ప్రొడక్షను ఒక ఆంధ్ర దేశమునకు సంబంధించియే కాదు భారతదేశము మొత్తం ఆహార కొరతను తగ్గించే ప్రాజెక్టు అని చెప్పటం కూడ తటస్థించినది. ఈ ప్రభుత్వం నిద్రపోతున్నారని ఈ విషయంలో శ్రద్ధ తీసుకొనుటలేదని అనే మాటలో ఏమాత్రం నిజం లేదని మనవి చేస్తున్నాను. తగు శ్రద్ధ తీసుకొంటున్నాము. రేపు మళ్ళీ సుబ్రహ్మణ్యంగారు వస్తున్నారు, వారికి కూడ ప్రత్యేకంగా గట్టిగా చెప్పదగిన విషయాలలో ఇది కూడ ఉన్నదని మనవి చేస్తున్నాను.

నిన్న నాగిరెడ్డిగారు మాట్లాడుతూ టి. బి. హైలెవల్ కెనాల్ విషయం చెప్పారు దానికి ఇన్ని వందల లక్షల రు. యీ సంవత్సరం ఇవ్వబడిందని నేను గత బడ్జెట్ సమావేశంలో చెప్పాను. నేను మళ్ళీ పి. డబ్ల్యు. డి మంత్రిగారిని కనుక్కొన్నాను. మన అంచనాల ప్రకారం మూడవ ప్రణాళిక పూర్తి అయ్యే టప్పటికి మొదటి స్టేజ్ (మొదటి పేజ్ అంటే—ఒకటే ఎస్టిమేట్స్ అనుకోండి; దానిలో మన ఆర్థిక పరిస్థితికి అనుగుణ్యంగా ఏదైతే మొదటి స్టేజి అని మనం కుదింపు చేసుకొన్నామో అది) సంపూర్ణంగా పూర్తి చేసి యీ ప్రాజెక్టుకు ఇస్తామని చెప్పేటటువంటిది కూడ ఉంది. ఈ టి. బి. హైలెవెల్ కెనాల్ ఏదో మెవకబడి ఉంది అని అనుకోనక్కరలేదు. పోయిన సంవత్సరం 63-64 సంవత్సరంలో ముందు ఇచ్చిన కేటాయింపులు, తర్వాత ఆదనంగా ఇచ్చిన కేటాయింపులు, లేదా యీ సంవత్సరం ఇచ్చిన కేటాయింపులు చూసినట్లయితే ఒక విషయం తెలుస్తుంది. మేము ఇంజనీర్స్‌తో డిస్కస్ చేసి, మీరు ఎంతవరకు ఖర్చు పెట్టగలరు, ఎంతవరకు మీకు అవసరం ఉంది, అనే మాట వారిని అడిగి, వారు ఖర్చు పెట్టగలిగే శక్తి

కొలది మనం డబ్బును కేటాయించటం జరిగింది మనం ఏర్పాటు చేసే ఫస్టుస్టేజ్ అని మామూలుగా అనుకొంటున్నామో అది మూడవ ప్రణాళికలో పూర్తి కాగలదని మనవిచేస్తున్నాను. థర్మల్‌స్కీము గురించి కూడా చెప్పినారు. అది న్యాయమే, మనకు పవర్ తక్కువగా ఉన్నదని అనుకొంటున్నాము. ఇప్పుడు మన సమాపేశాలు ప్రారంభమైన తర్వాత సుమారు 18 మెగావాట్స్ శక్తిని ఆంధ్రరాష్ట్రంలో అధికం చేసుకున్నాము. కొత్తగూడెం థర్మల్ స్కీము విషయం గురించి నేను చదువుతాను.

"The scheme is designed to set up two sets of 60 M. W. each in the first stage. The scheme was cleared by the Government of India at a cost of Rs. 12.39 crores in 1961. At the instance of the World Bank Authorities the Kinnerasani Dam project has been merged with the Kothagudem Thermal project which has been consequently revised to Rs. 19.56 crores. Messrs. E. W. Bank & Partners. London have been appointed as consultants for this project. Orders have been placed for the supply of boilers, turbines and switch gap for the Kothagudem Thermal Scheme – Stage I. Civil Works have been taken up already and the expenditure incurred on the scheme upto the end of January 1963 (1½ years) is approximately Rs. 75 lakhs. Work on the project as well as on Kinnerasani Dam is proceeding as per schedule. The first unit is expected to be commissioned before the end of March 1966 and the second unit before the end of June 1966. ఇది ఫస్టు స్టేజ్ అండి. Second stage, Sir. The Kothagudem second stage for the instalment of two more sets of 60 M. W. each has been accepted by the Planning Commission at an estimated cost of Rs. 10.77 crores in its letter dated 1-2-1964. With the concurrence of the World Bank Authorities repeated orders have been placed on the second stage project for the supply of boilers and turbines. The same E. W. Bank & Partners are appointed as consultants

for this project also. Work on the fiirst and second stages will go on side by side and the two units of the second stage also will be commissioned in the first quarter of 1966.' రామగుండం సంగతి కూడ తమకు మనవి చేస్తున్నాను. With a proposed installed capacity of 60 M. Ws., Sir. ఇది ఎలక్ట్రిసిటీ బోర్డుకు ట్రాన్స్‌ఫర్ చేసినాము ఇంటర్ స్టేట్ ప్రాజెక్ట్స్ కానటువంటి వాటిని స్టేటుతో ఉన్న ప్రాజెక్టులను ఎలక్ట్రిసిటీ బోర్డుకు ట్రాన్స్‌ఫర్ చేయవలసిందని వరల్డ్ బ్యాంక్ అధారిటీ మనకు సలహా ఇచ్చినారు. వారు మనకు సహాయం చేస్తున్నారు కాబట్టి వారిచ్చిన సలహా ప్రకారం ఇంటర్ స్టేట్ ప్రాజెక్ట్స్ కానటువంటివి ఎలక్ట్రిసిటీ బోర్డుకు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

Upto 31-3-1964 Turbo alternator set — some part of theequipment have already reached the site and the balance of equipment is being transported to the site; Boiler feed pumps — same position, Sir. 'Ruled feed water heaters and defrating heater manufacturing equipment is progressing as per schedule Boiler accessories, condenser, crane, transformers..... వగైరా వాటికి ఏమి చేసుకోవాలో అవన్నీ అనుకొన్న ప్రకారం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

"This set of 60 M.W. at Ramagundam is expected to be pressed into service in the last quarter of 1966." కాబట్టి గవర్నర్ గారి ప్రసంగంలో పేర్కొనబడినట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టు, రామగుండం థర్మల్, కొత్తగూడెం థర్మల్, టి. బి. హైలెవెల్ కెనాల్ గురించి తగినటువంటి శ్రద్ధ తీసుకొనబడుతున్నదని మనవి చేస్తున్నాను, వాటి విషయంలో తగినటువంటి కార్యక్రమం జరుగుతున్నదని నేను సభవారికి మనవి చేస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

మనము చాలా సంవత్సరాలుగా మనకు ప్రత్యేకంగా రైల్వేజోన్ క్రియేట్ చేయాలని, అది లేకపోవటంవల్ల ఆంధ్రప్రదేశంలో చాలా ఇబ్బంది (రైల్వేల కొరత మొదలైన ఇబ్బంది) ఉన్నదని కేంద్ర ప్రభుత్వానికి చెప్పుకోవటము; మినిస్టర్స్ కూడ అనేకసార్లు వెళ్ళి దానికి సంబంధించిన మంత్రితో చర్చలు జరపటం

నకు తెలుసు. మొన్న పాటిల్ గారితో మాట్లాడినాను. మన లెజిటిమేట్ రిక్వస్ట్లు, న్యాయమైన కోరికను కన్సీడ్ చేసే అవకాశం తొందరలోనే ఉన్నదని నేను యీ వేదికనుండి మనవిచేయదలచుకొన్నాను. అది చాలా సంతోషమైన మాట. విశ్వనాధంగారు, గోపాలకృష్ణయ్యగారు మొదలైన ప్రతిపక్ష సభ్యులే గాక, మా పార్టీ సభ్యులు కూడ మా పార్టీ సమావేశాలలో మనకు సెపరేట్ రైల్వేజోన్ కావాలనే విషయంలో వత్తిడి చేస్తున్నారు. కాబట్టి ఇది సంతోషమైన విషయము దానికి కొంత చర్య తీసికోవలసి ఉన్నది. దానికి ప్రభుత్వం తప్పక చర్య తీసుకొంటున్నదని మనవి చేస్తున్నాను.

ఈ సెక్యులరిజమ్ వగైరా మేను మెన్షన్ చేయలేదని అన్నారు. "మెన్షన్ చేయక పోవటానికి కారణం ఏమిటి? సెక్యులరిజమ్పై మీకు నమ్మకం లేదా? నాన్ ఎలైన్మెంట్పై మీకు నమ్మకం లేదా? సోషలిజమ్పై మీకు నమ్మకం లేదా?" అనే మాటకు ఏమాత్రం ఆస్కారం లేదు. నేను పై సభలో చెప్పినట్లు, బహుముఖ ప్రజ్ఞాశాలి అయినటువంటి నెహ్రూగారి గురించి ఒక చిన్న అరపేజీలో అన్ని విషయాలు చెప్పటం కష్టమని అది కుదించబడిందే తప్ప, పై వాటిని వదలుకొంటూన్నారని అనుకొనటానికి వీలులేదు. నెహ్రూగారు సెక్యులరిజమ్పై, కేస్టిజమ్పై, కమ్యూనిజమ్పై ఎన్ని వందల సార్లు ఎన్ని ఉపన్యాసాలు చెప్పినారో, దాని మీద ఎన్ని కార్యక్రమాలు తీసుకొన్నారో మనకందరికి తెలిసిన విషయమే. అయితే నిన్న దురదృష్టవశాత్తు ఒవేసీగారు మాట్లాడిన ఉపన్యాసం చూస్తే, లేదా జరిగిన ఎన్నికలలో వారు చేసిన ఉపన్యాసాలు పోలీసుల రిపోర్టుబట్టి చూస్తే వారు ఏ ధోరణిలో పోతున్నారు? ఎంత ప్రమాదకరమైన ధోరణిలో పోతున్నారు? రెలిజియస్ కమ్యూనిటీస్లో భేదాభిప్రాయం తీసుకురావటానికి, వాతావరణాన్ని కలుషితం చేయటానికి ఆయన ప్రయత్నం చేస్తున్నాడు. ఒకసారి నేను ఆయనను హెచ్చరించవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. ఆయన ఎలక్షన్లో చేసిన ఉపన్యాసాలు నాకు తెలియటం పోలేదు. నాకు తెలుసును. కాని ఎలక్షన్స్లో ఏమి చేసినప్పటికీ, "ఇది ఒక కాంగ్రెస్ అనో....ఏదో అనో"అనే పరిస్థితి—ఒక అపనింద రావచ్చును. అయినప్పటికి నేను వారికి హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను. దేవుని దయవల్ల హైదరాబాదు పట్టణంలో ఈయన ఎన్ని కేకలు వేసినప్పటికీ, ఎన్ని ఉపన్యాసాలు చేసినప్పటికీ, ఎన్ని అబద్ధాలు చెప్పినప్పటికీ, ఇక్కడ ఉన్నటువంటి ఇన్ని లక్షల మంది ముస్లిమ్ ప్రజానీకం బాగా దేశంయొక్క పరిస్థితులు తెలుసుకొని మజ్లీస్ను

దాదాపుగా తుడిచిపెట్టినట్లుగా చేసినందుకు నేను హర్షిస్తున్నాను. వారికి కృతజ్ఞతలు కూడ తెలుపుతున్నాను. దేశంలో కమ్యూనలిజమ్‌కు తావు లేకుండా జనసంఘ్‌కు హైదరాబాద్ పట్టణంలో ఒక్క సీటుకూడ లేకుండా పోవటం పంతొమ్మిదివందల అరవైనాలుగులో మాట ఎందుకంటే, కమ్యూనిస్టు పార్టీ రావచ్చును. స్వతంత్రపార్టీ రావచ్చును; సోషలిస్టు పార్టీ రావచ్చును నేను పార్టీని గురించి చెప్పటంలేదు. ముఖ్యంగా కమ్యూనల్ ఆర్గనైజేషన్ గురించి నేను మనవి చేస్తున్నాను వారు చేసే ఉపన్యాసాలను గురించి నేను ఇంకోసారి వినయపూర్వకంగా చెబుతున్నాను. వారు ఆధోరణి తగ్గించుకోవటము అవసరము. నిన్న యీ శాసన సభలో "ముస్లిం‌లయొక్క రక్తం నీళ్లుగా వాడుతున్నారని" చెబుతుంటే—ఆయన ఏమని అనుకొంటున్నాడు? ఏమి మాట్లాడుతున్నాడు? ఊరికే ఉపన్యాసం చేసినందువల్ల ఏదో ఓట్లు వస్తాయని అనుకొంటున్నాడేమో. లేకపోతే ఎవరూ చర్య తీసుకొనేవారు లేరని అనుకొంటున్నాడేమో. అట్లా అనుకొంటే కొంచం బారపాటు అవుతుందనే మాట నేను మనవిచేయవలసి వున్నది. అందరు సరిగా ఉండటానికి సామరస్యానికి, ఇక్కడ నామరస్యంగా జరుగుతున్నటువంటి ప్రజాజీవితానికి ఏమాత్రం ఇబ్బంది కలుగజేయకుండా వారు ఉండవలసినదని వారికి ప్రత్యేకంగా నేను మనవిచేస్తున్నాను.

Rising prices అందరము ఆందోళన చెందడం సహజం. నేను మొన్న శాసనమండలిలో కూడా మాట్లాడుతూ మనవి చేశాను. మనకే కాదు దేశం మొత్తంమీదకూడా యిది కొంచెం ఆందోళన కరంగా ఉన్నది. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, మా సభ్యులు చెప్పినట్లు దేశంలో అభివృద్ధి జరుగుతున్నది. ఎక్కువ పండించబడుతున్నది. ఎక్కువ భూమికి సీటి సౌకర్యం కల్గించబడుతున్నది. ఎక్కువ cultivation జరుగుతున్నది. ఎక్కువ fertilizer యివ్వడం జరుగుతున్నది. ఎక్కువ అప్పులు యివ్వడం జరుగుతున్నది. రైతులకు అనేక రూపాలుగా సహాయం చేయడం జరుగుతోంది. Minor irrigation ఎక్కువ జరుగుతున్నది. అనేక రూపాలలో Agriculture production ను increase చేయాలనే శ్రద్ధ బాగానే జరుగుతున్నది. మొన్న Chief Ministers conference లో ప్రతి ఒక Chief Minister వాళ్లు state ను గురించి review చేసినప్పుడు ఎంత more acreage వచ్చినది ఎంత additional food grains వచ్చినది. లేకపోతే ఎక్కడైనా drought conditions వల్లనో pests వల్లనో వచ్చిన ఇబ్బందులు అన్నీ సమీక్ష చేయడం జరిగింది. ఏమైనప్పటికి మొత్తంపైన మనం

ఒకటి అనుకోవలసి ఉన్నది. మన రాష్ట్రంలో 1962-63 కంటె 1963-64 లో ఎక్కువ పండించడం జరిగిందన్నమాట నిస్సందేహం. మన జనాభా పెద్దగా ఒక సంవత్సరంలో పెరిగింది. ఏమీ లేదు. కాని ఒక కారణం అవుపడుతున్నది. మనకు market కు వచ్చేటటువంటి supplies తక్కువగా ఉన్నాయి. Last year, ఈ year పోతపెట్టి చూచుకుంటే, last year ఈ సమయంలో ఎట్లా ధరలు ఉన్నాయి లేకపోతే ఎంత ధాన్యం వచ్చినది అని చూసుకుంటే వ్యత్యాసం బాగా అవుపడుతున్నది. దానికి అనేక కారణాలు ఉండవచ్చు ఒకటి ముఖ్యమైనటువంటిదని నేను అనుకుంటున్నాను. ఎవరైతే hold on చేయగలిగినటువంటి పరిస్థితిలో ఉన్నాడో అతనుగాని, trader మొట్టమొదట పండిన కాలంలో తక్కువ ధరకు కొనుక్కొని hold on చేయగలిగిన స్థితిలో ఉన్నదో అతనుగాని కొంత కారణం అని అనుకోవలసి వస్తున్నది. అనేక కారణాలలో అదికూడ ఒక కారణం అని అనుకోవలసి వస్తున్నది. అబోహా ఒకటి ఉన్నట్లు ఉన్నది. Reserve Bank ఇచ్చే credit పైన లేకపోతే Schedule Banks యితర banks యిచ్చే credit పైన అందరు stocks corner చేసి hold on చేస్తున్నారు అనేది కొంతవరకు నిజం అని, ఒక కారణం అని ఒప్పుకుంటాను గాని మొత్తం అదే అనడానికి వీలులేదు. Reserve Bank నుంచి లేకపోతే schedule bank నుంచి ఈ విధంగా ఎంతవరకు డబ్బు వచ్చిందని లెక్కచూస్తే అంతా 3, 4 లక్షల టన్నులకు సరిపోయే ధనం కూడ కాదు. అదికూడ తేలింది. లేక యింక ఏదైనా ఉండవచ్చు. నేను చెప్పకూడదు అనుకోండి ఏదైనా unaccounted money దేశంలో ఉంటే అదికూడా ఒక కారణం కావచ్చు. corner చేసి stocks hold on చేసుకోడానికి ఇవన్నీ ఉన్నప్పుడు ఏమి చేయాలి? ఢిల్లీలో చర్చలు జరిగినాయి. ఆ చర్చలలో prices గురించి గాని దానికి తీసుకోవలసిన చర్యలనుగురించి అంతా బాగా సమీక్ష జరిగింది. Agriculture production కూడా నేను చెప్పవలసిన అవసరం లేదు. Pesticides దగ్గరనుంచి fisheries దగ్గరనుంచి animal husbandry దగ్గరనుంచి నేను ఎక్కువ వ్యవధి తీసుకొని కాలయాపన చేయాలని లేదు. ఇవన్నీ జరిగాయి. కొన్ని తాత్కాలికమైన నిర్ణయాలుకూడ చేసినారు. చాలామంది గౌరవసభ్యులు దీనిలో ప్రాసినదానిపై చాలా విమర్శ చేశారు. అదే సంపూర్ణమైన account కాదని కూడ చెప్పుకోవలసి వస్తున్నది. Chief Minister సమావేశం అయిన తరువాత గవర్నర్ గారి అడ్రస్‌లో మేము ప్రాపన reising

prices అనే chapter కు అంత ప్రాముఖ్యత లేదేమో! ఎక్కువ విషయాలు మనం చర్చించడం జరిగింది. కొన్ని నిర్ణయాలు చేయడం జరిగింది. రేపు సుబ్రహ్మణ్యంగారు వస్తున్నారు. రెండు రోజులపాటు మన రాష్ట్రంలో ఉంటున్నారు. Department తో, మంత్రులతో ప్రతి ఒక్క విషయాన్ని గురించి కూడా చర్చలు జరుపుకోడానికి వారు వస్తున్నారు. ఇక్కడనుంచి మైసూరు రాష్ట్రం వెడుతున్నారు ఈ prices లో ఒకటి విషయం మొన్న ముఖ్యంగా తేలింది. అది ఒక తీర్మానపూర్వకంగా తేలిన విషయం కాదు. రైతుకు న్యాయమైన ధర రావాలి. unrealistic price యిచ్చి ఏదో అది యిది చేయాలంటే పాధ మయ్యేలటు వంటిది కాదు. Realistic price మనం యిచ్చి తీరవలసిందే అంటిలో అన్ని గ్రామంలో ఆ realistic price ను మనం assure చేయవలసిందే. అది తప్ప వేరే మార్గం లేదు అది first step. అక్కడనుంచి చివరకు consumer కు ఏ rate న అందవలసింది నిర్ణయాలు జరిగినాయి. దానికి work up చేయవలసి ఉన్నది. ఆ implementation process లోనే వారు వస్తున్నారు. ఇంకా కొన్ని long range విషయాలుకూడ ఎంతవరకు regulations ఉండాలి. ఎంత వరకు control ఉండాలి. ఎట్లా regulate చేయాలి. లేకపోతే క్రొత్త rice mills ఎట్లా పెట్టుకోవాలి, ఏ పరిస్థితులలో పెట్టుకోవాలి. ఇదంతా long range విషయం ప్రప్రథమంగా ఈ విషయాన్ని గూర్చి కూడా బాగా చర్చలు జరిగినాయని నేను మనవిచేస్తున్నాను. ఆంధ్రరాష్ట్రానికి Southern zone లో free movement యిచ్చినారు. Procurement Boy అనేది ఒక కారణంగా ఉన్నది. 40% ఎంతో millers ను Procurement Boy యివ్వమంటే వాళ్ళు ప్రభుత్వం నిర్ణయించిన ధర యిచ్చి, దీనిలో మాకు నష్టం జరుగుతున్నదని కడపు 7th వారి యిష్టంవచ్చినట్లు అమ్ముకోవడంలో కొన్ని యిబ్బందులు కూడా మారులు జరుగుతున్నాయి. మైసూరు చూడండి, మహారాష్ట్ర చూడండి, మద్రాసు రేట్లను చూడండి. Second sort rice చూడండి, 3rd sort rice చూడండి అక్కడ ఉన్నటువంటి index కు మనకు చాల వ్యత్యాసం ఉన్నది. అయినప్పటి మనం ఎక్కువ అనే అనుకుంటున్నాము. Production చేసేటటువంటి రాష్ట్రంలో యింత ఉండటం న్యాయంగా లేదనికూడ అనుకుంటున్నాను. సుబ్రహ్మణ్యంగారు వచ్చి వెళ్ళినతరువాత చర్చలు అయిన తరువాత నేను శాసన సభవారికి ఏదైనా నిర్దుష్టంగా చెప్పవలసింది ఉంటే అసెంబ్లీ disperse అయ్యే లోపల తప్పకుండా చెపుతానని మనవి చేస్తున్నాను. Immediate గా మనకు

ఉన్న కొరతను తీర్చడానికి అమెరికాదేశం, పాకిస్తాన్ దేశంవారు 4, 5 లక్షల టన్నులకు తక్కువ లేకుండా rice ను supply చేయడానికి ఒప్పుకున్నారు అది మీరు పత్రికలో చదువుకున్నారు Central Food and Agriculture Minister U. S. A పాకిస్తాన్ వెళ్ళిన సందర్భంలో, వారుకూడా మనలను సకాలంలో ఆదుకొన్నారు చాల సంతోషమైనమాట ఒక scare create చేసుకోకుండా తగినటువంటి steps తీసుకుంటాము, Southern Zone లో యింకొక బాధకూడా ఉన్నది. ఏదైనా free movement ఉంటే ఆంధ్ర రాష్ట్రంలో deplete అవుతాయేమో ననేబాధ కూడ ఉన్నది. అదికూడ దృష్టికి తీసుకొని కొన్ని చర్యలు తీసుకోబోతున్నామని మనవిచేస్తున్నాను. Last time ఈపాటికి మన రాష్ట్రంనుంచి రైలుమార్గాల ద్వారా యితర రాష్ట్రాలకు పోయినటువంటిది 6 లక్షల టన్నులు Wagons ద్వారా, లారీస్ ద్వారా యితరవిధాలుగా పోయినటువంటి లెక్క ఉండదు. సుమారు 3 లక్షల టన్నులలోపు మాత్రమే పోయిఉంటుంది. అందుకని రాష్ట్రంలో ధరలు పెరగకుండా ఉండడానికి stocks deplete కాకుండా ఉండడానికి తగిన శ్రద్ధ వహించబోతున్నామని మనవి చేస్తున్నాను. Agriculture Production లో నేను fertilizer విషయం మళ్లీ చెప్పను. Fertilizer విషయం క్షుణ్ణంగా ఆలోచించి ఒక్క స్కీమును, G. O కూడ issue చేసి చాలా రోజులు అయింది. 18 కోట్ల రూపాయల వరకు co-operative sector లో ఉండనివ్వండి. non-co-operative sectorలో ఉండనివ్వండి రైతుకు సకాలంలో అందజేసే ప్రణాళిక వేసుకొని ఆ కార్యక్రమం ప్రకారం కట్టుదిట్టాలు చేసుకొన్నాము. Administrative point of view కూడ చూసి కట్టుదిట్టాలు చేసుకొన్నాము అనికూడ మనవిచేస్తున్నాను. ఇంకొకటి చాల ముఖ్యమైన విషయం. మెట్ట ప్రాంతాలకు ఉపయోగించేది. పోయిన సంవత్సరం 63—64లో సుమారు రు 29 లక్షల ఖర్చుతో 1200 pump setsగాని, electric motor sets గాని యిచ్చాం. ఈ సంవత్సరం వారం రోజుల క్రితం నిర్ణయించుకున్నాము. ఈ సంవత్సరం oil enginesగాని, electric motor pump setsగాని, 15,000 applications pendingలో ఉన్నాయి. ఈ సంవత్సరం 64—65లో, రు. 25, 26 లక్షలు యిదివరకు ఖర్చు పెడుతున్నాము. 75 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలని యిప్పుడు యిచ్చే 1,200 కాకుండా, 4, 5 వేలు అయినాసరే యిచ్చితీరాలనే నిర్ణయం జరిగింది. ఆ

మాదిరిగా తప్పకుండా రైతులకు సహాయంచేసే పద్ధతి జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇందులో కొన్ని companies మొత్తం కట్టకుండా advance చేసి రెండు, మూడు సంవత్సరాలలో తీర్చే పద్ధతికూడ వారు ఒప్పుకున్నారని తెలుస్తున్నది. వారు ఒప్పుకున్నప్పుడు యింకా అదనంగా 75 లక్షలకంటె ఎక్కువ supply చేయడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను

అధ్యక్షా, మైనర్ యిర్రిగేషన్ గూర్చి చెప్పారు. మైనర్ యిర్రిగేషన్ బాగా శ్రద్ధగా జరుగుతున్నది. మనం కొంచెం సంతోషంగా చెప్పుకోవలసిన విషయం. మైనర్ యిర్రిగేషన్ కార్యక్రమం రాష్ట్రంలో శ్రద్ధగా జరుగుతున్నది. మనం అనుకున్నాం— ప్రణాళికలో 28 కోట్ల రూపాయల పైచిల్లర ఖర్చుపెట్టుకోవాలని, ఆ ప్రకారమే 28 కోట్లపైనే మనం ఖర్చుపెట్టుకోగలముగాని, అంతకు తక్కువ ఖర్చుపెట్టమని, అంతేగాక, అన్ని స్కీమ్సు విషయములోను advance actions తీసుకుంటున్నామని, ముందే నాలుగవ ప్రణాళికలో తగిన staffను వేసుకుని, స్కీమ్సు యిన్వెస్టిగేట్ చేయాలని, ఎస్టిమేట్సు సయారుజేసి వుంచుకుంటున్నామని నేను మనవిజేస్తున్నాను. నాలుగవ ప్రణాళిక విషయం వచ్చింది. నాలుగవ ప్రణాళికపై వర్కింగ్ గ్రూపు వర్క్ చేస్తున్నవని, ఆ విషయం మనకు తెలిసివుండాలని మనవిజేస్తున్నాను. వర్కింగ్ గ్రూప్సయొక్క వర్క్ అయిపోయిన తరువాత Part I publish చేయడం జరిగింది, యింకా శాసన సభ్యులకు యివ్వలేదనుకుంటాను. మూడవ ప్రణాళిక ఫైనల్ షేప్‌కు వచ్చేలోపల, కొన్ని నిర్ణయాలు జరిగిన తరువాత శాసన సభలోకానివ్వండి, శాసన మండలిలోకానివ్వండి సభ్యుల చర్చకు పెట్టుకుని, దీనిలో కావాలంటే ఏమైనా మార్పులు చేసుకోవచ్చువని మనవిజేస్తున్నాను. ఇప్పుడే పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పారు. దీనిలో కొంత సత్యం లేకపోలేదు. అనేక మైనర్ యిర్రిగేషన్ ప్రాజెక్టుల కార్యక్రమాలు జరుగుతున్నవి. అయితే, యింకా అనేకమంది ఎంప్లాయిమెంటు పొజిషన్ కానివ్వండి, లేక వారి ఆదాయం పెరగడంలేదనే సంగతికూడా ఆందోళన పరుస్తూనే వున్నది. ఆ విషయమైకూడా కొంత సంతోషంగా చెప్పుకోవలసినది వున్నది. ప్రధాన మంత్రి లాల్ బహాదూర్ శాస్త్రిగారు యీమధ్య మాట్లాడుతూ నాలుగవ ప్రణాళికలో కొంచెం emphasis ఎంప్లాయ్‌మెంట్ అండ్ రూరల్ యిండస్ట్రీస్ వగైరాలకు కలుగజేస్తామని చెప్పిన సంగతి మీకు జ్ఞాపకం చేస్తున్నాను. ఇది, ఏదో యీరోజునే మనం అనుకుని చేసేదికాదు ఇప్పుడైనా అడ్వాన్సుగా నాలుగవ ప్రణాళికలో ఎక్కువ emphasis దేనికి

యివ్వాలి, అనే విషయం వారి దృష్టికి తీసుకురావడం, ఆ ప్రకారంగా ప్లానింగ్ కమిషన్ వారుకూడా ఆలోచించుకుంటారనుకుంటున్నాం మనంకూడా ఆలోచించుకుంటున్నాం. దీనికి ఎక్కువ emphasis యివ్వడం చాలా మంచి విషయం. ఈ రైజింగ్ ప్రైసెస్ మనకు ఎట్లా ఆందోళన కలిగిస్తున్నదో, అలాగే నిరుద్యోగ సమస్య అయితేనేమి, lower section of the people యొక్క ఆర్థిక పరిస్థితిని ఎట్లా పెంపొందించాలనే విషయాలుకూడా fourth planలో కొంత emphasisను receive చేస్తాయని నేను మనవిజేస్తున్నాను.

తమకు పోయినసారి బడ్జెటు సమావేశంలో చెప్పాను, తెలుగు ప్రైవేటు సెక్టార్ విషయం. తెలుగుకు చిన్నచిన్న ఆఫీసులలో కరెస్పాండెన్స్ నిమిత్తం పెట్టుకోవాలని అందుకు తెలుగు ప్రైవేటు సెక్టార్ ఒక ప్రతిబంధకంగా వున్నదని నేను చెప్పాను. నాలుగైదు మాసాలలో అది తయారుచేయిస్తామని అప్పుడే చెప్పాను. నేను యిప్పుడే యీ విషయమై చెప్పవలసి వుంటుంది. నాలుగైదు మాసాలు అంటే—యిప్పటికి మూడు మాసాలు జరిగింది అనుకోండి. కాని, నాకువున్న రిపోర్టునుబట్టి, మేము ఎంత శ్రద్ధతీసుకుని, వారికి ఒక మనిషిని యిచ్చి, కలకత్తా పంపించి, అక్కడ చూసివచ్చినప్పటికి యింకా యిప్పటినుండి మూడు, నాలుగు మాసాలు అయ్యేట్లుగా వున్నదని నేను యిప్పుడు మనవిచేయవలసివస్తున్నది.

వెంకటేశ్వర్లుగారు యింకొక విషయం చెప్పారు. 'Bail refused, అన్నారు. లాండ్ లెవికి వ్యతిరేకంగా సత్యాగ్రహం చేసినప్పుడు 'bail refused' అన్నారు బెయిల్ యివ్వడం ప్రభుత్వ విషయం కాదు. అది courts విషయం. నేషనలిస్టు సత్యాగ్రహ సమితో, వేదో వున్నది. ఆపేరు నాకు జ్ఞాపకంలేదు. ఆ సమితి తరపునవున్న కేసులుకానివ్వండి, ఏవైనా అన్నీ withdraw చేయడం జరిగింది. కమ్యూనిస్టు పార్టీగాని, All action party తరపున జరిగినవిగాని, అన్ని కేసులు withdraw చేయడం జరిగింది. Except for five cases where violence was involved. ఎవరు ఏమైనా చెప్పవచ్చు. సత్యాగ్రహం చేయవద్దని చెప్పలేదు ఫిస్‌ఫుల్‌గా చేస్తే ఎవరు action తీసుకుంటారు? కోర్టుకు వెళ్ళి మెజస్ట్రీట్ బెంచ్‌వై—ఎక్కడయితే violence జరిగిందో అక్కడ కొంచెం చూడవలసివుంటుంది. కేసులు withdraw చేయలేదని అనుకోవడం పొరపాటు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు: Withdraw చేయలేదు.

Sri K. Brahmananda Reddy : Orders have been issued, Sir, withdrawing all cases except these 4 or 5 cases where violence is involved

(శ్రీ పి. సుందరయ్య. దీనితోపాటుగా జరిమానాలుకూడా వసూలు చేయవద్దని పంపించారా?

(శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ఆమాట మేము చెప్పలేదు. మేము చెప్పిందల్లా— except those four cases all the other cases are withdrawn; some are pending in appeal నేను అప్పుడే చెప్పాను అప్పీలులో పెండింగుగా వున్నవి. మేము యింటర్ ఫియర్ కావచ్చు; మేము withdraw చేస్తే హైకోర్టువారు contempt అంటారేమోఅని భయంవేసి వూరుకున్నాం. కాని, నాకు లీగల్ అడ్వయిజ్ యిమిటంటే—యిప్పుడుకూడా withdraw చేయవచ్చునని వారు అంటున్నారు.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అనంతపురంలో withdraw చేయలేదు, బెజవాడలో withdraw చేయలేదు.

ఒక గౌరవ సభ్యుడు: ఈ రెండుచోట్ల కూడా violence involve కాలేదు.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి వారి దృష్టిలో కాకపోవచ్చు.

(శ్రీ పి. రాజగోపాలనాయుడు. కుప్పంలో కేసులు ఉన్నవి. అందులో violence చేయలేదు. గవర్నమెంటు కోర్టుకు యింకా names పంపించలేదు—

(శ్రీ కె బ్రహ్మానందరెడ్డి: నేను ఒకటి చెబుతున్నాను. All cases except those four where violence was involved, all cases have been withdrawn.

(శ్రీ టి. నాగిరెడ్డి: నాలుగు అంటున్నారు. ఆ నాలుగు కేసులు ఏమిటో పేర్లు చదివితే తక్కినవన్నీ withdraw అయినవని అనుకుంటాంగదా!

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: నాలుగు పేర్లు నావద్ద లేవు. అందులో ఒకటి గట్టిగా చెప్పగలను. విజయవాడ అందులో వున్నది.

శ్రీ టి. నాగిరెడ్డి: ఆ నాలుగు పేర్లు చదివితే అనంగపురం వుందో,లేదో తెలుసుకుంటాము

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అనంతపురానికి ప్రత్యేకత ఏమీలేదు. నేను కావాలంటే రేపు ఎప్పుడైనా information యిస్తాము ఏ ఏ కేసులు పెండింగులో వున్నవో information యిస్తాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఫైన్ వేసి, యిన్—డిఫాల్ట్ కన్విక్షన్ యిచ్చారు. కన్విక్షన్ అనుభవించాడు. కాని, ఆ ఫైన్‌మాత్రం రెమిట్ చేయకపోతే వసూలు చేస్తారు. అది వారి దృష్టికి తీసుకురావడం అవసరం అనుకుంటాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అదంతా వారిదృష్టికి తీసుకురావలసిన అవసరం లేదు. ఉన్న చట్టమే అది ఉన్న చట్టం ఏమిటంటే, శిక్ష వేసినప్పటికి, యిన్ డిఫాల్ట్‌ఫైన్ వేసినప్పటికీ, శిక్ష జరగాలి, ఫైన్ కూడా రావాలి అది వున్న చట్టం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అది రెమిట్ చెయ్యమని అడుగుతున్నాను

Sri K. Brahmananda Reddy: I am getting the matter examined, Sir. With regard to that, we will give necessary orders after examining the question.

పెనాల్టీస్ పెనాల్టీస్ విషయం చెప్పడం జరిగింది. దీని విషయంలో కూడా ఆర్డర్సు జారీ చేయడం జరిగింది. ఎక్కడయితే గవర్నమెంటు యిర్రిగేటెడ్ లాండ్ వున్నదో అక్కడ డిలేస్ కండోన్ చేయవలసిందిగా రిలీజ్ చేయడం జరిగింది. అది ఒక ఎలాబొరేట్ ఆర్డర్. అందువల్ల దానిని యిక్కడ చదవడం లేదు. అనాధరైజ్‌డ్ లాండ్‌గూర్చి యిస్యూ చేసినదానిని గూర్చికూడా చెబుతాను. "They have been issued in Government Memo No.1486, Revenue dated 13—5—1964

శ్రీ యన్. ప్రసాదరావు (ఖమ్మం): ఈ జి. ఓ యిస్యూ చేసినతరువాత ఆర్డర్ జారీచేశారా? ఈ సంవత్సరం పెనాల్టీలు వేశారు ఇప్పుడు వసూలు చేస్తున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. 13—5—64న. వారు అంటున్నారు—ఈ జి. ఓ, క్రిందకు రానిదివుంటే అది నేను చెప్పలేను. జి. ఓ. క్రిందకు వచ్చినవి—

(శ్రీ) యస్. ప్రసాదరావు: ఆరు నెలలై పెనాల్టీలు వేయడం, వసూలు చేయడం జరిగింది. మామూలుగా నిషిద్ధ జాబితాలోలేని వాటిపై కూడా వసూలు చేస్తున్నారు.

(శ్రీ) వి విశ్వేశ్వరరావు: జి ఓ. యిస్యూ చేసినట్లుగా మంత్రిగారు చెబుతున్నారు. జమాబందీకి ముందు పంపించారా, జమాబందీ అయిపోయిన తర్వాత పంపించారా? ఆ తర్వాతకూడా జమాబందీ రూల్స్ అమలు జరుగుతాయని అధికార్లు చెప్పడం జరిగింది. కనుక, యీ జి. ఓ. జమాబందీ జరిగిన ప్రాంతాలకుకూడా వర్తింపజేస్తున్నారా. ఆ విషయం మంత్రిగారు చెబుతారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి. ఈ జి. ఓ. కొంచెం ఆలస్యంగా వచ్చింది. రెవిన్యూ మంత్రిగారు, అధికార్లు ఆ విషయం ఆలోచిస్తున్నారు.

పోతే, కరప్షన్ గూర్చి నిన్న విశ్వనాధంగారు చాలాసేపు చెప్పారు. నిజమే. సంఘాలలోను, అడ్మినిస్ట్రేషన్‌లలోను లేదని అనుకోవడం లేదు. దానికి చర్యలు తీసుకుంటేనే వున్నామని పదేపదే చెప్పాను. వారు చెప్పిన విషయాలలో ఒకటి అందరూ జ్ఞాపకం పెట్టుకోవాలి. ఎంత మనం డిస్మిస్ చేసినా, సస్పెండ్ చేసినా, పనిష్ చేసినా, అసలు దేశంలో సంఘంలో వాతావరణం వేరుగా వుండాలని అన్నప్పుడు అసలు రాష్ట్ర వ్యవహారాలను జరిపే సంస్థ ప్రభుత్వం కానివ్వండి, శాసనసభ కానివ్వండి, మనం ఆదర్శంగా వుండాలని చెప్పారు. నేను దానితో ఏకీభవిస్తున్నాను. దానిలో ఏమి సందేహం లేదు.

ఇదివరకే 1960–61లో కాంగ్రెస్ మంత్రులు. కాంగ్రెస్ సభ్యులు తమ అసెట్స్ అండ్ లయబిలిటీస్ యివ్వాలని కాంగ్రెస్ ఆర్గనైజేషన్ చెప్పింది. ఆ ప్రకారం చాలామంది యివ్వడం జరిగింది. మనందరం ఏపార్టీకి చెందినవారమైనా ఆదర్శపూర్వకంగా తీసుకొని ప్రవర్తిస్తే మార్గదర్శకులం కాగలము. అటువంటప్పుడే ఒకరిని శిక్షించడానికి, అదుపులో పెట్టడానికి మనోదండి ఏర్పడుతుందనేది నిస్సందేహమైనమాట. విశ్వనాధంగారు ఒక కాన్ఫరెన్సు పిలవమన్నారు. నాకు ఆశేపణ లేదు. మా సభ్యులను, ఇతర పార్టీల సభ్యులను పిలిచి చర్చించడానికి అభ్యంతరం లేదు. సంతానం కమిటీ రిపోర్టు చాల మంచి రిపోర్టు. దానితో కొన్నిచోట్ల ఏకీభవించినా, ఏకీభవించక పోయినా అది మొత్తంమీద మంచిరిపోర్టు. దానిని సెంట్రలు గవర్నమెంటువారు తుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కొన్ని చర్యలు తీసు

కుంటున్నారు. మన ప్రభుత్వానికికూడ రిమార్క్సుకోసం వచ్చింది. మన రిమార్క్సు కూడ పంపుతున్నాము. నేను సదరన్ జోనల్ కౌన్సిల్‌లోకూడ చెప్పాను కట్టు దిట్టాలు చేస్తున్నాము. మెంటల్ మేకప్‌లోనే మార్పు రావాలి. అదీగాక, రాజ్యం చేస్తున్నవారు,— మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారులు అందరూ కూడ ఒక ఎజ్జాంపుల్ సెట్ చేసినట్లు ప్రవర్తించాలి. ఆ అవసరం ఎంతైనా వుంది. ఇది యింకా ఎఫెక్టివ్‌గా జరగాలంటే— నేను సదరన్ జోనల్ కౌన్సిలోను, హోం మినిష్టరుతోను, ప్రైమ్ మినిష్టరుగారితోను ఖచ్చితంగా చెప్పాను. కాన్‌స్టిట్యూషను అమెండు కావలసిన అవసరం కూడ కొంత వుంది. ప్రతి నిమిషానికి ప్రతిబంధకంగావున్న రెగ్యులేషన్స్, రూల్స్ కొంచెం సడలించి కట్టు దిట్టాలు చేయాలి నిందితునికి సరైన అవకాశం— ఎక్స్‌ప్లనేషను చెప్పుకోడానికి సాక్ష్యం యివ్వడానికి యిస్తూ—కొంతవరకు అమెండు కాకపోతే అసాధ్యమైన మాట. ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ కూడవని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

పంచాయతి ఎలక్షనుల విషయం వుంది. ఈనాడు నాగిరెడ్డిగారు ఉక్రోషంతో మాట్లాడారు. నాకు కొంచెం విచారం కలిగింది. అక్కడక్కడ పంచాయతీ సమితుల ఎన్నికలలో కొంతమంది సభ్యులు యిష్టంవైనో. ఏమో పోవడమో. వుండడమో—కొన్ని వుండవచ్చు. ఏ రాష్ట్రంలో జరగనివి మన రాష్ట్రంలో జరిగితే మనం గర్వపడాలి పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారు రైటిస్టుపార్టీ అయినా రాష్ట్రంలో 50 శాతం అయినా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు చాల సంతోషమని చెప్పినందుకు నాకు సంతోషంగా వుంది. అది ఏ రాష్ట్రంలోకూడ లేదని మనవిచేస్తున్నాను సుమారు 9 వేలమంది పంచాయతీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఇంతవరకు డెమొక్రసీలో ఎక్కడా కూడా లేదని మనం గర్వపడవలసి వుంటుంది. మొట్టమొదటి పంచాయతీ ఆక్టు వున్నప్పుడు. యీ ఆక్టు ఏమిటి, ఓపెన్ ఎలక్షన్ పెట్టితే ప్రజలంతా భయపడుతున్నారు కాబట్టి సీక్రెట్ బాలట్ పెట్టండి, మేము ఏదోచేస్తాం అన్నారు. సరే దానిసంగతి కూడ చూస్తాం అని. ప్రజలు నిజంగా ప్రేమిస్తున్నారో లేక భయంతో వేస్తున్నారో తేల్చుకుందామనుకున్నాము. సీక్రెట్ బాలట్ పద్ధతి పెట్టాము. తరువాత, వార్డులు మీ యిష్టం వచ్చినట్లు చేస్తున్నారని నింద వేశారు. అదికూడా చాలెంజిగా తీసుకొని, కృత్రిమంగా చేయవలసిన అవసరం లేదని వందకి ఒకటి, రెండువందలకు ఒకటి అని

చేశాము. ఓడిపోయినివారికి ఎప్పుడూ ఏదో ఒక కారణం వుండనేవుంటుంది వుండక తప్పదు దానినికూడ, మేము సర్దుకున్నాము. పంచాయితీ సమితి elections కూడ పంచాయతీ సమితి అధ్యక్షులను ఎన్నుకున్నప్పుడే జరపాలనేది మేము సుదీర్ఘంగా చర్చలు చేశాము. కాని అప్పుడు ప్లానింగ్ మంత్రిగారైన డాక్టర్ చెన్నారెడ్డిగారు దేశానికి, యీ సభకు ఒక హామీ యిచ్చారు. 64 మధ్యలో మే, జూన్ నెలలలో పంచాయతీ ఎలక్షనులు సంపూర్ణంగా జరిపితీరుతామని ఒకటిన్నర సంవత్సరాలక్రిందటనే హామీ యివ్వడం జరిగింది. ఆ హామీని తు.చ. తప్పకుండా అమలుచేసి తీరాలనుకున్నాము. పంచాయతీ సమితి అధ్యక్షుల ఎన్నిక కూడ అప్పుడే జరగాలంటే ఏ పద్ధతిన పోవాలి అనేది వచ్చింది ఇద్దరు కంచెస్తుచేస్తే యిబ్బందిలేదు. పంచాయతీ అధ్యక్షుడుగాని ఆ కాన్‌స్టిట్యూయన్సీలో వున్న ఎవరైనాగాని నిలవడానికి హక్కు వుంది అనుకున్నాము. 30 ఓట్లు వున్న పంచాయతీలు వున్నవి. అధ్యక్షుడుగా పదిహేను మందిగాని, పదిమందిగాని నిలబడితే ఏ పద్ధతిన ఓటింగు చేయాలి? సింపుల్ మెజారిటీ అన్నా 8,4 ఓట్లు వచ్చినవాడుకూడ అధ్యక్షుడు కావడానికి అవకాశం వుంటుంది. సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓట్ అంటే ఇంటు చెట్టడమే తెలియని అమాయకపు ప్రజలు—మొన్న కౌన్సిల్ ఎన్నికలలో single transferable vote ప్రకారం జరిగిందాంట్లో రెండు ఓట్లు రద్దు అయినాయి. ఢిల్లీలోకూడ రద్దు అవుతున్నాయి. సామాన్య ప్రజలకు సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ సిష్టం చెట్టి 1, 2, 3, 4, 5 మార్కు చేయమంటే అది అసాధ్యమైనమాట. ఎన్నిక అయినవాడు నిలబడాలంటే—ఆ సాయంకాలంవరకు తెలియదుకదా ఎవరు నిలబడతారో, ప్రాపగాండ చేసుకోడానికి, నా పార్టీకి, నాకు ఓటియ్యి అని చెప్పుకోడానికి అవకాశం లేదనే ఆక్షేపణ వచ్చింది. ఇవన్నీ సమగ్రంగా ఆలోచించాము. ఇవన్నీ సహేతుకమైన కారణాలే. ఇచ్చిన హామీ వెరవేర్చాలి. లేకపోతే కాంగ్రెస్ వారు బెదిరిపోయారు. ఎలక్షన్లు పెట్టలేదు. మేము ఆందోళన జరిపివందువల్ల భయపడ్డారు అంటారు. కాబట్టి మే, జూన్ నెలల్లో ఎలక్షన్లు జరిపే తీరాలనుకున్నాము. ఇప్పుడు మొన్న ఎలక్షనులలో జరిగిన చెడు పద్ధతులను పర్దుకోడానికి ప్రయత్నం చేస్తాము. దేశంలో ప్రజాస్వామ్యం సురక్షితంగా లేదు. భయపడుతున్నారు అనడం చాల పొరపాటు. ప్రజాస్వామ్యం సురక్షితంగా వుంది. చక్కగా వుంది. ఈ పంచాయతీ సమితి ఎన్నికల గురించి నాగిరెడ్డిగారు ఏదో చెప్పారు. వారి, వారి పార్టీలసంగతి ఒక్కసారి వెనక్కు తిరిగి చూచుకోమని తెలుపుతున్నాను. అవకాశాలి దొరికిందికదా యని, కాంగ్రెస్ సభ్యులు ఎక్కువగా

వచ్చినందువల్ల, రాళ్లువేస్తే సరిపోను. ఏ పంచాయతీ సమితిలో చూచినా కమ్యూనిష్టు మెంబర్లు ఇద్దరు, ముగ్గురు వుంటారు. కో-ఆప్షనులో ఒకరికి సపోర్టు చేస్తానని, ఎలక్షనులో ఒకరికి సపోర్టు చేస్తానని లేనిపోని భేదాలు, కలతలు కల్పిస్తుంటారు. వారి సిద్ధాంతం ప్రకారం నిలబడితే లక్షణంగా నిలబడవచ్చు. మాకు ఏమీ ఆక్షేపణ లేదు 4-5 సీట్లు కాదు, మొత్తం పంచాయతీసమితి సంపాదించుకున్నా అభ్యంతరం వుండదు. కాని మూడు, నాలుగు సీట్లు వారికున్నప్పుడు కలతలు పెట్టి నీకు యిస్తాను, నీవు ప్రసిడెంటువు అవ్వు అదేవిధంగా చేసినవి వందల కేసులు నేను రుజువు చేయగలను. ఇప్పుడు లెఫ్ట్ లెఫ్ట్ అంటున్నారు. భూస్వాముల రాళ్ళలో దొక్కున్నవాడు ఎంతమంది లేరని అడుగుతున్నాను ఒకరికి పాఠాలు చెప్పేముందు తమ సంగతికూడ ముందు చూచుకోవాలి. లెఫ్ట్ అంటున్నారు సోషలిజం అంటున్నారు. మాకు బ్రహ్మాండమైన ప్రోగ్రాం వుంది అంటున్నారు. ఇంకొక పార్టీతో వీరు ఎట్లా కలుస్తారు?

మరి, ఎలక్షను వచ్చినప్పుడు జనసంఘముతో కలుస్తారు, ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌తో కలుస్తారు, స్వతంత్రపార్టీతో కలుస్తారు, చూపిస్తాను. రుజువుచేసి చూపిస్తాను. ఎందుకని కలుస్తారు. వారి పార్టీసిద్ధాంతంపైన నిలబడుతూ ఉంటే ఏమీ ఆక్షేపణ లేదు. వారు మెజారిటీ ఉండవచ్చును, మైనారిటీ ఉండవచ్చును. ఏ పార్టీ అయినాసరే తన అదర్శాల ప్రకారం తన కార్యక్రమాన్ని నడుపుతున్న పార్టీకి భవిష్యత్తు ఉందితప్ప సీటు కొరకో, కోఆప్షన్ కొరకో, అక్కడక్కడ ఒక వైస్‌ప్రేసిడెంటుకొరకో, లేడీ మెంబరుకొరకో అవస్థపడి దేశంలో ప్రక్రమంగా జరగకుండా ఎలక్షను చేపేటటువంటి పరిస్థితికి మీరంతా అది చేశారు. వారు సారాయిచ్చారు దాచేశారు అని చెప్పడం ఎంత సత్యదూరం!

శ్రీ టి. నాగిరెడ్డి: బాగానే ఉంది. అంగీకరిస్తున్నాను. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్రదేశంలో 1955 లో వారు ఎన్నికలు జరిపినరీతి, కేరళలో కమ్యూనిష్టుపార్టీని ఓడించడానికి ఎంతమందితో పొత్తు కలుపుకొన్నారో అది ఒకసారి జ్ఞాపకం పెట్టుకుంటే చాల మంచిది. కాని ఒకటి. కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం ప్రకారం చేయలేదని ఎక్కడైనా అంటే చాలా పొరపాటు. మెజారిటీ ఉన్నచోట మేము contest చేశాము. లేనిచోట్ల తప్పనిసరిగా కమ్యూనిస్టు పార్టీగాని మరొక పార్టీగాని ఇతరులతో పొత్తు కలవకుండా ఎట్లా సాధ్యమవు

తుంది? మాకు రాలేదు కాబట్టి మడికట్టుకుని కూర్చోసుంచే వారూ కూర్చోరు. మేమూ కూర్చోము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. నేను వారు పొత్తుకలుపుకొన వద్దనడంలేదు. "పొత్తు కలుపుకోనండి, కోటలలో దాక్కోండి భూస్వాముల ఒళ్ళో కూర్చోండి నేను ఏమీ ఆక్షేపణ చెప్పలేదు. నేను చెప్పిందల్లా ఏమిటంటే వారు అంటున్నారు అక్కడక్కడ ఎవరో ఎవరినో తీసుకొని పోయినారంటున్నారు. దానికి కారకులు ఎవరు?

శ్రీ టి. నాగిరెడ్డి. అది లేదంటారా? కాంగ్రెసువారే తీసుకొని పోయారని నేను చెప్పలేదు. నేను అప్పుడే చెప్పాను. మా వైపునుంచి, వారివైపునుంచి తగ్గించాల్సిన అవసరముంది. ప్రత్యేకించి మావైపునుంచి తగ్గించాలని చెప్పాను. ముఖ్యమంత్రిగారు మరచిపోయారేమో. ఒక విషయం మాత్రం వాస్తవం. ఆంధ్రదేశంలో పంచాయితీ సమితి ఎన్నికలలో జరిగిన దుర్మార్గాలు వారి సి.ఐ.డి. ద్వారా లెక్క తెప్పిస్తే ఎంత ప్రమాదమో ప్రభుత్వానికి గుర్తుకు రావాలని కోరుతున్నాను. దానిని లెక్కకట్టకుండా ప్రజాస్వామికం నాలుగు పాదాలు వర్ధిల్లుతుందంటూ ముఖ్యమంత్రిగారు ప్రమాదవశాత్తు ఈ అభిప్రాయానికి రాకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. నేను రావడం లేదు. నేను మనవిచేసేది, ఎక్కడైతే ఏదో కాస్తోకూస్తో దురలవాట్లు అగపడుతున్నదో దానిని రద్దించడానికి కేవలం కాంగ్రెస్ పార్టీ అని చెప్పవలసిన అవసరం లేదు. 90% కాంగ్రెస్ వారు వచ్చినప్పుడు ఎవరిని అన్నట్లు అని అంటున్నాము. పంచాయతీ సమితులలోగాని పంచాయితీలలోగాని 90% కాంగ్రెస్ సభ్యులను ఎన్నుకున్నతరువాత విందవేస్తే ఎవరిపైన వేసినట్లు? అందుకని, I do not want to yield, Sir. ఉండవచ్చును దురలవాట్లు రాకుండా చేసుకోవడానికి వాటికూడా కాదుగాని.. అలోచించాలని చెబుతున్నాను. ప్రజాస్వామికంలో కాస్తోకూస్తో బయటపడిన దురలవాట్లు పంచాయతీ ఎన్నికలతో వీడయితే పూరిగినవని చెబుతున్నారో వాటి సందర్భంలో వారుకూడా దోహదం చేశారు. ఆ విధముగా ద్రోహదంచేసి ఇంకొకరివైన నేపం వేసినంతమాత్రాన లాభంలేదు. ఇంకొకరిమీదకు నెక్కబెట్టి దులిపేసుకోవడం వీరి యిల్లు చక్కబెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. అంతేతప్ప....

(శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): కాంగ్రెసు బ్రహ్మాండమైన భూతం మాదిరి (అంటే కోపపడకండి) ఆ రీతిగా వచ్చినపుడు మా మీద పడుతూ ఉంటే రక్షించుకోడానికి చీలికలుంటే మంచిదని ప్రయత్నం చేశాము, తప్పేమిటి ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: నేను తప్పని చెప్పలేదు. వారు తప్పకుండా ఏమాత్రం చీలికలు లేకపోయినా చీలికలుంటే దాని ప్రతిఫలం సంపాదించుకుంటారు, చీలిక లేకపోతే చీలిక పెడతారని కూడా మాకు తెలియక పోలేదు. ఆ మాదిరి చేసుకుంటే కోపపడటం లేదు, కాని మాపైన నింద వేయదలచినప్పుడు గుర్తుచ్చిందగింజ సామెత చెప్పాను. అంతకంటె ఏమీ లేదు. విజయవాడ ఫైర్సు సంగతి చెప్పారు. నేను ఎక్కువగా దానిపైన ఉపన్యాసము చెప్పదలచుకోలేదు. కాని కమ్యూనిస్టుపార్టీ సభ్యులు దీనిపైన ఎంత తక్కువగా మాట్లాడితే అంత బాగుండేది. అనవసరంగా గవర్నరు ఎడ్రసులో ఏమీ చెప్పలేదు. విజయవాడలో ఫైర్సు దురదృష్టవశాత్తు జరిగాయి. దానికి చర్యలు తీసుకున్నాం అని చెప్పబడింది. దానిమీద సభ్యులు మొదలుపెట్టారు. ఇప్పుడు (శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు accident అనే పద్ధతివరకూ వచ్చారు. నాకు తెలుసును. కమ్యూనిస్టుపార్టీ నాయకులే ఇది accident కాదు arson. అని చెప్పినటువంటివి ఉన్నాయి. న్యాయ విచారణ జరుగుతున్నది. శిక్షించేవారిని శిక్షించడము, పదిలిపెట్టేవారిని పదిలిపెట్టడము కోర్టులో జరుగుతుంది. కాని ఒక దానికి నేను బహు ఆక్షేపణ తెలుపుతున్నాను. వారు సమర్థించ దలచుకుంటే ఏమయినా సమర్థించుకోవచ్చు. కోర్టులో గెలవవచ్చు. కాని ప్రజలు అనుకొనే అభిప్రాయాన్ని వారుకాని నేనుకాని ఎవరూ మార్చలేదు. వారు అనుకొనేది అనుకోనీయండి, నేను ఒకటి మనవిచేస్తున్నాను. ఏదయినా ఇక్కడ ప్రయత్నం ఇంకొక పార్టీపైన, ఇంకొంతమంది వ్యక్తులపైన ఏదో సూచన పూర్వకంగా చేయాలనే ప్రయత్నం నిష్ప్రయోజనమైనటువంటిది. ఉన్న పరిస్థితిని ఇంకా చెడగొట్టుకోవడం తప్ప ఇంకొకటి లేదని మనవి చేస్తున్నాను. అది వద్దు. మేము చేయలేదని చెప్పండి ఆక్షేపణ లేదు.

(శ్రీ టి. నాగిరెడ్డి: మేము కోరుతున్నది అదికాదు. మేము కోరేదిమాత్రం మేము ఎవరిమీదనో నెపం వేస్తున్నామని చెబుతున్నారు. On a point of information I must get up and give an answer. నేను దాని గురించి మాట్లాడలేదు అదేపనిగా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: వారు మాట్లాడకపోతేనేం. I am not referring to his saying.

Sri T. Nagi Reddy: I am saying here. మేము కొంత మంది ఒక కిరసనూనె బుడ్డితో పట్టుకుంటే మాజనం కొంత మందుతోను పట్టుకుంటేను వాటిని పోలీసువారికి అప్పగిస్తే ఏ enquiry చేశారు? ఏ నిర్ణయానికి వచ్చారు? పదేపదే అడుగుతూ వుంటే వాటిని గురించి చెప్పకుండా యింతవరకు దాచిపెట్టి పోలీసులుగాని, ప్రభుత్వంగాని విచారణ ఎందుకు చేయలేదు? అందుకని జుడీషియల్ ఎన్‌క్వయిరీ పెట్టండి. వాటి నీతి, సత్యం బయటపడుతుంది.

Sri K. Brahmananda Reddy: I do not want repetition of these oft-repeated speeches.

Sri T. Nagi Reddy: I am also hearing an oft repeated speech. I do not want to hear it.

Sri K. Brahmanda Reddy: I am not trying to say anything against anybody. My point is...

వారు ఊరికే అనవసరంగా లేనిపోని చర్చలలోకి పోకుండా "మేము అది చేయలేదు" అని చెప్పవచ్చు. ఒకసారి రెండుసార్లు కోర్టులలో చెప్పవచ్చు. ఇంకొకచోట చెప్పవచ్చు. కాని ఏదయితే మనస్సులో పెట్టుకొని ఏదో ఇంకోరిపైన నిందవేస్తే అవా మావైన నిందకు ఇదే కారణం కదా అని అనుకుంటారేమో అనేటటువంటిది పొరపాటు. ఏదో వచ్చింది. సమర్థించుకోవచ్చు. ఏదో చేసుకోవచ్చు. కేసులు రుజువు చేసుకోవచ్చు. ఎవరూ కాదనడం లేదు. అంతేతప్ప ఊరికే లేనిపోనివి కలిగించుకోవడం మంచిదికాదు. అందులో విజయవాడ పైర్సులో ప్రజలు చాలా బాధపడ్డారు. నేను వెళ్ళి చూసినప్పుడుగాని, అధికారులు కొందరు ఇతర పెద్దలు, అక్కడ ఉన్న స్థానిక చలపతి రావుగారు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు ఇతరులు పోయి చూసినప్పుడు మొత్తం కోల్పోయినవారు కొంతమంది అయితే ముందే జాగ్రత్తపడి ఉన్న సామాను బయట వేసుకుని నిప్పు పెట్టుకున్నటువంటి పరిస్థితి ఉంది. అది వేరే విషయం. నిజమయినప్పటికీ కొంత తగు శ్రద్ధ తీసుకోవడం జరిగింది. కొన్ని కట్టుదిట్టాలు చేయడం జరిగింది. వారికికూడా సహాయం చేయడానికి మేం తోడ్పడ్డాం. ప్రభుత్వం యిప్పటికే ఒకలక్ష ఇరవైవేల రూపాయలు బళ్ళు doles యివ్వడంతో పెట్టింది. శాక్టరు చలపతిరావుగారు 50 రూపాయలకంటె ఆదాయం ఎక్కువ ఉన్నవారికి

ప్రభుత్వం యిచ్చేటటువంటివి చెందకూడదని రూలు ఉందని చెప్పారు. ఆ రూలును సడలించబోతున్నాం. అది కాకుండా ఏదైతే tenants కు వచ్చే అవకాశం లేదో యిదివరకే మేము సడలించడం కూడా జరిగింది. ఆ ప్రకారం 50—30 రూపాయిలు యివ్వడం జరిగింది. ప్రధానమంత్రిగారు సానుభూతి చూపించారు. నాకు ఉత్తరం వ్రాస్తూ 5 వేల రూపాయల చెక్కును కలెక్టరుగారికి పంపించారు. అది నంగా యివ్వవలసి ఉంటుందని మనవిచేశారు. ఇంకా ఏదయినా శ్రద్ధ చేయవలసి ఉన్నప్పుడు rehabilitation ఇంకో ప్రాంతంలో పెట్టి చేసేటటువంటి సహాయానికి ప్రభుత్వం సహకరిస్తుందని మనవి చేస్తున్నాను. దానికి అప్పుడే డాక్టరు చలపతిరావుగారు ఎవరు ఎక్కడ ఏ ప్రాంతంలో ఉన్నారు యిదివరకున్న స్థలాలు వారివాకాదా encroachment జరిగిందా అనే list కంప్లీటుగా ఎత్తినారు. దాని ప్రకారం ఎవరికైతే అక్కడ హక్కు ఉందో ఇంకోచోట వారికి కొంత వరకు యిచ్చే ప్రయత్నం చేసి సహాయపడడానికి కూడా ప్రభుత్వం చూస్తుందని నేను మనవి చేస్తున్నాను. అందుకేనని నేను మొట్టమొదట preface లో మనవి చేసినట్లు దురదృష్టవశాత్తు విజయవాడ సైర్సు, పంచాయతీ ఎలక్షన్సు మొదలగు విషయాలుండడంవల్ల ఆవేశానికి, ఉద్రేకానికి కారణమైనది. సహజమే. అందుకని మొత్తంపైన చర్చలలో శ్రద్ధగా పాల్గొన్నందుకు నేను అందరినీ అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, Electricity workers strike గురించి ఏమీ చెప్పలేదు. అంతా విచారణ చేసి బోర్డుదగ్గరనుంచి recommendations వచ్చినట్లు తెలుస్తున్నది. ఒక నెలలోపల పూర్తి చేస్తామని చెప్పారు. ఇంతవరకు finalise కాలేదు. 3 నెలలు అయినదే దానికి ముఖ్యమంత్రిగారు సిమాధానము చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, విజయవాడ అగ్నిప్రమాదాలను గురించి ఎవరు చేశారు అనేటానికి కోర్టులు కేసులున్నవి. ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారు. అక్కడ కరపత్రాలు పోస్టు చేశారు. అన్నీ వున్నవి కాని వారు ఒకమాట చెప్పారు. ఆ ఒక్కమాట తిరిగి చెప్పవలసి వున్నది. కోర్టులో ఏమి అయినా జరగవచ్చు, బయట ఏమైనా శిక్షలు పడకపోవచ్చు, ప్రజలు ఎవరు అనుకుంటున్నారు. కోర్టులో తేలవచ్చు, తేలకపోవచ్చు, ప్రజలు ఏమి అనుకుంటున్నారనే దానినిబట్టి తెలుసుకోవాలనే దానికి నేను తీయారు. ప్రజలు తమ్మోనిస్టులు ఇట్లగలు

పెట్టారని అనుకొంటున్నారా లేక కాంగ్రెసులో వున్న నాయకులు వారి మనుష్యులు తగలపెట్టారని అనుకొంటున్నారా బెజవాడ ప్రజలు ఏమి అనుకొంటున్నారనేదానికి నేను కట్టుబడి వుంటాను. వాస్తవాన్ని ముఖ్యమంత్రిగారు గుర్తించాలని కోరుతున్నాను. కోర్టులో కేసులు పెట్టవచ్చు. శిక్ష వేయవచ్చు. విచారణ చేయవచ్చు కాని ఇది ఎవరు చేశారు అనే వాస్తవాన్ని ప్రజల మనస్సునుంచి తీసివేయలేరు. ఇది కమ్యూనిస్టులు చేసుకొన్నది కాదు. ఇంకొక మనిషి....కాంగ్రెసులో వున్న ముఖ్యులు వెనకవుండి చేయిస్తున్నారని వుంది. దానికోసము public enquiry పెట్టమని చెబుతున్నాము కోర్టుళ్ళో ఈ విషయాలన్నీ రావు. కోర్టులో పోలీసులు ఎవరిమీద అనుమానం కేసులు పెట్టారో ఎవరిపైన సాక్ష్యాలు వేస్తారో దానిమీద వస్తుంది కాని నిజముగా ఎవరు పెట్టారో అది కావాలంటే కోర్టువల్ల రాదు. పబ్లిక్ విచారణ పెడితే వస్తుంది. పబ్లిక్ విచారణ పెట్టవలసిన అవసరము లేదు. ప్రజలు ఏమి అనుకున్నా సరే అంటే దానికి మేము తయారే. బెజవాడ ప్రజలు ఏమి అనుకొంటున్నారో వారికి ఒకరకముగా వినబడవచ్చు. మాకు ఒకరకంగా వినబడవచ్చు ప్రజల అభిప్రాయానికి వదిలేదానికి తయారుగా వున్నాము.

శ్రీ వి. శ్రీకృష్ణ: అధ్యక్షా, Arson అనే దానిలో భేదాభిప్రాయము లేదు. పోలీసు దర్యాప్తు సమర్థవంతముగా జరిగినదనే అభిప్రాయము ప్రభుత్వానికి వున్నపుడు మా వైపునుంచి ఒక అభిప్రాయము చెప్పాము. ఆ proper, impartial investigation ను hamper చేసే కొన్ని ఘటనలు జరిగినవి. Enquiry లో కొంత అన్యాయము జరుగుతోంది కాబట్టి అక్కడున్న culprits ని బయటపెట్టేదానికి judicial enquiry పెడితే proper investigation తగిన సాక్ష్యాధారాలతో మేము ఇవ్విస్తాము దానికి ప్రభుత్వం ఒప్పుకొంటుందా అనేది స్పష్టముగా చెప్పాలి. Point of controversy whether it is arson or accident అనేది కాదు. It is a clear case of arson ప్రతివారు ఒప్పుకుంటారు. Proper enquiry by judicial authority చేసి దానికి కావలసిన సాక్ష్యాధారాలను ఇవ్వడానికి ప్రభుత్వము పూనుకొన్నట్లయితే then we will be satisfied that it is an impartial inquiry. I. G. గారు చెప్పినట్లు hamper చేసే పద్ధతిలో చేయకూడదని అంటూనే hamper అయ్యే ఘటనలు జరిగిన ఉదాహరణలు మేము ఇచ్చాము కాబట్టి దానిపైన చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ జి. సి. వెంకన్న: అధ్యక్షా, నాలుగైదు దినాల చర్చల్లో బియ్యము సప్లయి గురించి మాట్లాడారు. నూటకి 60 మంది millets తినేవారున్నారు. అవి ఏ విధముగా సప్లయి చేస్తారో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు. Fair price shops తక్కువగా వున్నవి. ఆ shops కి బస్తాలు సప్లయి చేస్తూవుంటే దానిలో ఒక బస్తా అమ్మడము తక్కినవి అమ్మకపోవడము జరుగుతోంది. కాబట్టి Fair price shops లో కావలసినంత సప్లయి చేసి అందరికి అందుబాటులో వుండే టట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎమ్. లక్ష్మణస్వామి: అధ్యక్షా, అగ్నిప్రమాదములో నష్టపడిన వారికి ఇచ్చే సహాయముగురించి విజయవాడకు సంబంధించినంతవరకు ముఖ్య మంత్రిగారు చెప్పారు. చుట్టుప్రక్కల నష్టపడిన గ్రామాలకు కూడ ఈ సూత్రా లను వర్తింపచేస్తారా లేదా అనేది స్పష్టపరచవలసిన అవసరము వుంది.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు food problem గురించి మాట్లాడుతూ మన రాష్ట్రమునుంచి 6 లక్షల టన్నులు ఎగుమతి ఇది వరకు జరిగినదని, కేంద్రము ఏదో కొంత యిస్తుందని చెప్పారు పశ్చిమ గోదావరి కృష్ణా, గుంటూరు జిల్లాలు అధనముగా పంట పండించే ప్రాంతాలు. ఇక్కడే కరువు రావడము జరుగుతోంది. ఇది అంతా ప్రభుత్వ ఆహార పాలసీలో వచ్చే ఇబ్బందులవల్ల, అవకతవకలవల్ల జరుగుతోంది. ఇదివరకు గవర్నమెంటు తీసుకొన్న కొన్ని నిర్ణయాలు ఈ మధ్య జరిగిన ముఖ్యమంత్రుల కాన్ఫరెన్సులో తిరుగతోడడం జరిగింది. వీటన్నింటిదృష్ట్యా గవర్నమెంటు ఈనాడు ఏమి చేయబోతోంది. గవర్నమెంటు తీసుకొన్న నిర్ణయాలు అమలుజరిగితే బాగుంటుందని గవర్నరుగారి అడ్రస్సులో చెప్పబడి వుంది. ఈ మూడింటికి విరుద్ధముగా ముఖ్యమంత్రుల కాన్ఫ రెన్సులో నిర్ణయాలు చేయడము జరిగింది. ఇప్పుడు ఏమి చేయబోతున్నారు? ధరలను ఎలా అరికట్టబోతున్నారు? ధరలు రోజురోజుకు పెరుగుతున్నవి. వారము రోజుల క్రితమునకు ఇవాళ్టికి చూస్తే కిలోగ్రామ్‌కి 12 పైసలు పెరిగింది. గోధు మలు, బియ్యము ధరలు పెరుగుతున్నవి. ఇటువంటి పరిస్థితులలో గవర్నమెంటు తీసుకొన్న నిర్ణయాలు ఏమిటి, వచ్చే 6 మాసాలలో ఎలా హోమీ ఇవ్వగలుగు తారనేది స్పష్టముగా చెప్పాలని కోరుతున్నాము.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, procurement పూర్తి ఆపివేసినట్లు ప్రభుత్వము ప్రకటించినది. అందువల్ల గవర్నరుగారు తమ అడ్రస్సులో

Procurement కి సంబంధించిన పేరాను చదవడము మానివేశారు. గ్రామాలలో చూస్తే గింజలు అమ్ముడు పోవడము లేదు. ఎవరో hoard చేస్తున్నట్లు కన్పిస్తున్నదని ఇది చాల చిక్కులలోనే వుంది అని ముఖ్యమంత్రిగారు చెప్పారు ఉన్న పరిస్థితి అర్థము చేసుకొని ముఖ్యమైన పట్టణాలలో ధాన్యాన్ని సప్లయి చేయడానికి తగిన ఏర్పాట్లు చేస్తారా? పంచదార hold up అయిపోతుంది. బొగ్గులు hold up అయిపోతున్నది, ఈ ఆహారపదార్థాలకు సంబంధించి immediate గా ప్రభుత్వము యేమి ఆలోచిస్తున్నదో చెబితే బాగుంటుంది. 15 రోజుల తరువాత ఆలోచిస్తారు. ఏదో చేస్తారనుకోండి, కాదనడము లేదు. చాల అవస్థ పడుతున్నట్లు వార్తలు వస్తున్నవి. కాబట్టి ఆ విషయము చెబితే బాగుంటుంది

శ్రీ యమ్. రామగోపాలరెడ్డి : తూర్పు పాకిస్తాన్‌నుంచి ఆంధ్రప్రదేశ్‌కి వచ్చిన శరణార్థులు తిరిగిపోతున్నారని గవర్నరుగారి ఆడ్రస్సులో చెప్పారు. ఇక ముందయినా తిరిగి పోకుండా సంతృప్తికరమైన ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ యన్. వెంకటస్వామి: బంజరుభూములకు సంబంధించి పెనాల్టీల విషయములో ఎదో జి. ఓ. issue చేశామని చెప్పారు. వివరాలు చెప్పలేదు, 20, 25 రెట్లు పెనాల్టీలు వేసి eviction notice ఇచ్చి గత నెల రోజులనుంచి బయటకు పంపుతున్నారు. వివరముగా సమాధానము చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ. టి. వి. యస్. చలపతిరావు : చిన్న సబ్‌మిషన్. అధ్యక్షా, దహన కాండ గురించి ప్రజలు ఏమి అనుకొంటున్నారా అనేది చాల ప్రధానమైన విషయమని సుందరయ్యగారు చెప్పారు. మంచిది, దానికి ముఖ్యమంత్రిగారు సమాధానము చెప్పారు. దహనకాండ కొన్ని గంటలకు ప్రారంభము అవుతుంది అనేదానికి కొన్ని గంటల ముందునుంచి ఈ రోజువరకు పర్వేపర్వత్రా ప్రజలు ఏమి చెప్పుకొంటున్నారో సుందరయ్యగారికి తెలుసు. అందువల్ల దహనకాండ ఒకవ్రక్క జరుగుతూవుండగా వారు కరపత్రము వేసిన దానివిబట్టి చూస్తే ప్రజలలోవున్న ఆ అభిప్రాయాన్ని తొలగించడానికి వారు చేసినట్లుగా రుజువు అవుతున్నదా ?

శ్రీ పి. సుందరయ్య. అధ్యక్షా, జరిగీజరక్కముందే అక్కడ మేము కర పత్రము వేసినామని అంటున్నారు. జరిగీజరగకముందే కమ్యూనిస్టులు చేశారని ముఖ్యమంత్రిగారు, చలపతిరావుగారు చెప్పడము ఏరకముగా న్యాయము. సిరీస్ రాజుగారి మనుష్యులు చేస్తున్నారని ప్రజలంతా అనుకొంటూవుంటే ఆ సంగతి చెప్పకుండా, cases తయారుచేయకుండా ...

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. ముఖ్యమంత్రిగారు ఏమిచెప్పారో, ప్రజలు ఏమి అనుకొంటున్నారో, సుందరయ్యగారు ఏమిచెప్పారో లోకవిదితమే.

శ్రీ పి. రాజగోపాలనాయుడు: అధ్యక్షా, కోర్టులోవున్న విషయాన్ని మీరు allow చేస్తున్నారు. ఇది sub-judice కాదా అని అడుగుతున్నాను. ఇక కొనసాగకుండావుంటే మంచిదేమో!

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అందుకే మనవిచేశాను. Sub-judice కాని వ్వండి, కాకపోనివ్వండి ఇప్పుడు ఏదైతే సుందరయ్యగారు చెప్పదలచుకొన్నారో దానికి నేను సమాధానము ఇచ్చి, వారు చెప్పే అభిప్రాయానికి prominence ఇవ్వ దలచుకోలేదు. తరువాత ఆహార సమస్యగురించి చెప్పారు. తాత్కాలికముగా చేసిన నిర్ణయాలను చెప్పారు. రేపు Food Ministerగారు ఇక్కడకు వస్తున్నారు. చర్చల అనంతరం నిర్ణయాలను ఈ సభకు నివేదిస్తాను. ఏ మార్కెటులో prices ఎలా వున్నవి అనే సమాచారము నాదగ్గర వున్నవనుకోండి రేపు, ఎల్లుండి చర్చలు అయిన తరువాత తప్పకుండా సభవారికి నిర్ణయాలను మనవిచేస్తాను అని చెబుతున్నాను.

Mr. *Speaker*: I shall now put the amendments to vote. The question is.

Add the following at the end :—

But regret to note the failure of the Government to check the rising prices of food-stuffs and other necessaries of life by taking proper measures such as Statea Trading in foodgrains and starting rice mills in State sector.

The amendment was negatived.

A Poll was demanded and the House divided thus :

(Ayes 45; Noes 96; Neutrals. Nil).

The amendment was negatived.

Mr Speaker : The question is:—

Add the following at the end —

But regret to note the failure of the Government to compensate the rise in the cost of living by linking D.A. with C.A. the cost of living indices both in the public and private sector.

Add the following at the end —

But regret to note the failure of the Government to probe into the fire accidents in Vijayawada by appointing an open judicial enquiry in the matter.

Add the following at the end.—

But regret to note that the Government are trying to make political capital out of the unfortunate fire accidents by implicating local leaders of the Communist party.

The amendments were negatived.

Mr. Speaker : The question is:—

Add the following at the end :—

But regret to note the failure of the Government to take steps to distribute banjar lands to the agriculture labourers and landless poor who are already cultivating those lands and further, regret to note the failure of the Government to give pattas to those who are already cultivating the forest banjar lands.

The amendment was declared negatived

A poll was demanded and the House divided thus :

(Ayes 45; Noes 96; Neutrals. Nil).

The amendment was negatived.

Mr. Speaker : The question is:

Add the following at the end :—

But regret to note the failure of the Government to take into consideration the growing burden on the peasantry and take steps to reduce the additional land revenue levied.

Add the following at the end. —

But regret to note the failure of the Government to extend the concessions given by the Government to the N. G. G. Os., to the employees of various categories in the Elcetricity Department.

The amendment were negatived.

Mr. Speaker : The question is.

Add the following at the end.—

But regret to note the failure of the Government to take adequate steps to help the growers of tobacco in the State for the timely disposal of the crop of this year.

The amendment was negatived.

Mr. Speaker : The question is.

Add the following at the end.—

But regret for not distributing banjar lands to the landless poor.

Add the following at the end.—

But regret for not reducing the exhorbitant land revenue inspite of the agitation and satyagraha carried on by the peasants of the State.

The amendment were negatived.

Mr. Speaker : The question is:—

Add the following at the end —

But regret to note the smug complasancy of the Government in relation to growing prices of food and other essential commodities and failure to furnish the Legislature with the immediate steps the Government propose to take in this regard.

The amendment was regatived.

Mr. Speaker : The question is:—

Add the following at the end.—

But regret to note the failure of the Government to appoint a Judicial Committee to conduct an enquiry into fires in Vijayawada where thousands were rendered houseless.

Add the following at the end —

But regret to note that the Government has failed to note the utter failure of rains so far in Chittoor District and more so in Madanapalli division with consequent delay in tilling the soil.

Add the following at the end —

But regret to note that the Government has failed to insist on the State Electricity Board to supply power to irrigation in each of the permanently draught affected taluks of the State.

Add the following at the end.—

But regret to note that the Government has not averted clashes and riotings during the elections to Gram Panchayats and Panchayat Samithis and thereby have

stupendously failed in conducting the said elections properly.

Add the following at the end.—

But regrat to note that the indirect elections to Panchayati Samithis and Zilla Parishads are most undemocratic inasmuch as they do not reflect the democratic opinion of the common people and most dangerous inasmuch as they fan up worst rivalries, clashes and riotings as are evidence in the recent elections to the said bodies and also regret to note that the Government have failed to revert to direct elections to the above bodies despite the above valuable experience.

Add the following at the end.—

But regret to note that the elections to Madanapalli Municipality were held in June 1964 contrary to the assurance given by the Minister for Municipal Administration on the floor of the House during March, 1964 that elections to all Municipalities will be held after the enactment of the consolidated Municipalities Bill, 1964.

Add the following at the end.—

But regret to note that the reduction of the Blocks from 448 to 321 was done with prejudice and not on the basis of any uniformly applied principle.

Add the following at the end.—

But regret to note continuous failure of the Government in taking up Bahuda Project near Nimmanapalli of Madanapalli Taluk, which is permanently a famine affected taluk.

Add the following at the end :

But regret to note that the Government has been neglecting to concede the main demands of the N. G. G. Os., teachers and Fourth Grade Employees.

Add the following at the end :

But regret to note that the Government has miserably failed to raise the salaries of N. G. G. Os., Teachers and Fourth Grade Employees by a flat rate of Rs. 10/- and to tag their dearness allowance to the price index.

Add the following at the end :

But regret to note that the Government has failed in informing this House as to how the retrenched Ministerial staff and the Extention officers who are working in the abolished Blocks are going to be absorbed.

Add the following at the end :

But regret to note that the Government has failed to reduce the Land Revenue Additional Assessment and to distribute the Government banjar lands to the landless poor despite wide democratic opinion, huge agitation demonstrations and Satyagraha involving thousands of peasants and agricultural labour and led by the opposition parties.

Add the following at the end :

But regret to note the failure of the Govenment to throw every inch of the unassessed waste lands and porom boke lands for the production of more agricultural produce as a step to check the rise of prices of such produce as was done during 1943-1945.

Add the following at the end:

But regret to note that the adverse attitude of the Government in imposing heavy penalties on the cultivation of unassessed waste lands and poramboke lands involving thousands of agricultural labourers and poor peasants who have this cnltivation as a last resort to eke out their livelihood.

Add the following at the end:

But regret to note that the Government has failed to enhance the grant for scholarships; fee concessions etc., to pupils after abolishing the caste or community basis as the number of applicants on the economic basis has increased many fold.

Add the follow ng at the end:

But regret to note the failure of the Government in providing free education for boys up to the completion of Secondary Education.

Add the following at the end:

But reget to note the failure of the Government in checking soaring prices of food grains and other necessities of life.

Add the following at the end:

But regret to add that the Government's utter failure to control soaring prices of the consumer goods particularly food articles like rice and pulses is hitting the people thereby.

Add the following at the end:

But regret to note nothing is said about the ways and means to improve the common man's daily income.

Add the following at the end :

But regret to note nothing is said about the agitation by N. G. G. Os for enhanced D. A. in tune with the cost of living index and the village officer's plight.

Add the following at the end:

But regret to note nothing is said about the Godavari road-rail bridge and the anicut which is cracking.

Add the following at the end :

But regret to note that no mention is made regarding the hardship encountered by the many peasants who are victims to Additional Land Revenue assessment and relief proposed to such persons and distribution of cultivable waste lands to the agricultural labour.

Add the following at the end :

Corruption rampant in all departments of Administration especially in Judicial, Revenue, P. W. D. and Panchayati Raj and the measures taken to eradicate it.

Add the following at the end.

Corruption, communal feelings, and reactions and exploitations of all forms by money, and force, developed in the recent Panchayat Raj Elections.

Add the following at the end.—

Failure of Government to acquire house sites for Harijans and Girijans in the least possible time from the time an application is received.

Add the following at the end.—

Failure of Goverdment to allot sufficient funds for acquisition of house sites for Harijans and also for making

indefinite and inconsistant charges in the rules relating to the handling of the problem by departments.

Add the following at the end.--

Failure to give instructions to all heads of colleges and Universities, and High Schools, not to collect fee from Harijans and Girijans immediately after they join the institutions.

Add the following at the end.—

Failure to grant permanent Pattas, to the lands cheady granted on temporary Pattas, and in occupation, since a long time, for the lands in Pedalanka, Kalidindi-Varivaka, etc, villages of Kaikalur Taluk, Krishna District.

Add the following at the end.—

Failure to control the rising prices of rice and other commodities.

Add the following at the end.—

But regret no mention was made to curb the sorin prices of food and other essential articles.

Add the following at the end —

But regret for not mentioning about the fourth University.

The amendments were negatived.

Mr. Speaker: The question is:

Add the following at the end:—

But regret for not mentioning about difficulties of the parents and students for having so many note books and by changing the text books frequently and also for non availabilities of the text books.

The amendment was negatived.

Mr. Speaker : The question is:

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

కానీ పాలకవర్గ పార్టీకి అనుకూలమైన ఫలితాలువచ్చు పద్ధతిలో పంచాయితీ సమితులను ప్రభుత్వం మార్చినందుకు విచారిస్తున్నాం.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

కానీ ఆహార ధాన్యాల ధరలు ఆకాశాన్నందియున్న యీదశలో ప్రభుత్వం ఆ ధరలను అదుపులోపెట్టి, ప్రజల ఇబ్బందులను తొలగించుటలో విఫలత పొందినందులకు విచారిస్తున్నాం.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

కానీ బంజరుభూములను, భూదాన్ యజ్ఞ బోరంబోకు బంచరాయి భూములను వేదరైతాంగానికి,వ్యవసాయ కార్మికులకు పట్టాలిచ్చుటలో జాగుచేస్తున్నందులకు అధికారాన్ని విధిస్తున్నందుకు విచారిస్తున్నాం.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

కానీ అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దుచేయుటకు ప్రభుత్వం అంగీకరించినందుకు విచారిస్తున్నాం.

The amendments were negatived.

Mr. Speaker : The question is:

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

విశాఖపట్నంజిల్లా ఆహారవిషయంలో కొరత, బియ్యం ధరలు రోజురోజుకు పెరిగిపోతూఉన్నాయి. ఒక్కొక్కసారి బియ్యం దొరకడములేదు. అయినప్పటికి యింతవరకు చొరవడిపోలు తెరవబడలేదు.

The amendment was negatived

Mr. Speaker : The question is:

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

రసాయినిక ఎరువుల పంపకము సహకార సంఘములకు ఒప్పగించినా, విశాఖపట్టణంజిల్లా కో-ఆపరేటివు మార్కెటింగు సొసైటీవారు యింతవరకు ఫ్రైనురీ సొసైటీలను పంపకము చేయబడనందుకు. దొంగమార్కెటులో రసాయినిక ఎరువులు కావలసిన మేరకు దొరుకుతున్నవి. వర్షాలు పడ్డవి. రైతుకు సహకార సంఘములద్వారా సరఫరా అవుతుందనే నమ్మకం లేనందున దొంగ మార్కెటులో కొంటున్నాడు. దొంగమార్కెటులో అమ్ముకొనే వారికి అవకాశము యిచ్చుటకే కో-ఆపరేటివుద్వారా యింతవరకు సరఫరా కాబడలేదని ప్రజలు భావించుచున్నారు.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

విశాఖపట్నం జిల్లాలో, అనకాపల్లినుంచి చిట్టివలస వెళ్ళే రోడ్డులో 1958 సంవత్సరము వరదలో కూలిపోయిన బ్రిడ్జి యింతవరకు పునరుద్ధరించే ప్రయత్నము చేయబడనందుకు

తీర్మానమునకు చివర యీవిషయమును చేర్చాలి.

విశాఖపట్నంజిల్లా, అనకాపల్లి చోడవరం రోడ్డులో అనకాపల్లి మ్యునిసిపల్ ఏరియాలోయున్న రైలురోడ్డుకు అండర్ బ్రిడ్జి నిర్మాణమునకు రాష్ట్రప్రభుత్వము ఆర్థికంగా భరించవలసినది లేకపోయినా, యింతవరకు సరుు నిర్మాణము శాంక్షను చేయనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి.

విశాఖపట్నం జిల్లాలో, ది విశాఖపట్నం అగ్రికల్చరర్ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివు సొసైటీ ఏరియాలోని చెఱకు సరఫరాచేయు గ్రామాలరోడ్లులన్ని సుగర్ కేన్ సెస్ స్కీములో చేర్చకుండా, పైగా ఫ్యాక్టరీకి ఎలాంటి సంబంధంలేని మరికొన్ని రోడ్లు చేర్చినందుకు—

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి.

విశాఖపట్నం జిల్లాలో ముఖ్యంగా అనకాపల్లి తాలూకాలో జూదములు అరికట్టనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి.

రోజురోజుకూ చుక్కలంటుతున్న ధరల తగ్గుదలకు సరియైన పరిష్కార మార్గము, నిర్దిష్టమైన సూచనలు చేయుటలో విఫలమైనందుకు విచారము తెలుపుటకై.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి.

గోదావరికి ధవళేశ్వరంవద్ద కట్టిన ఆనకట్టకు నిర్దేశించిన వంద ఏండ్ల ఆయుష్షు ఏనాడో తీరిపోయింది. దానిస్థానంలో మరో బ్యారేజి నిర్మాణం చేయ వలసి యుండగా అట్టిది చేయక పోగా— ఆనకట్ట పగులుచున్నప్పటికీ, బ్యారేజి నిర్మాణం విషయం తలపెట్టనందుకు విచారము తెలుపుటకై —

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి.

గోదావరిపై రైలురోడ్డు కమ్ రోడ్ బ్రిడ్జి నిర్మాణ విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో ఏమీ చెప్పకపోవడం ఆందోళనకర విషయమని అందుకు విచారము తెలుపుటకై.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి.

దేశంలో కలరా వచ్చే ప్రమాదం వున్నదని కేంద్రప్రభుత్వం హెచ్చరించి నప్పటికీ యీనెల మూడవ వారంలో ఖమ్మంలో 8 గురు కలరావల్ల చనిపోయినట్టు వార్తలు వచ్చినా రాష్ట్రవ్యాపితముగా కలరా అరికట్టే చర్యలు తీసుకోనందుకు విచారము తెలుపుటకై.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి.

పశ్చిమ గోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం కోడేరు రోడ్డుపై ఆచంటవద్ద నున్న నక్కలకాల్వ బ్రిడ్జి కూలిపోయి 8 మానవులు కావస్తున్నది అందువల్ల తూర్పుగోదావరి నుండి గోదావరిదాటి యిటు వచ్చేవారికి నర్సాపురం తాలూ కాలోనున్న పోలూరు సమితిలోనున్న గ్రామాల ప్రజలకు వంతెన లేనందువల్ల మరే విధమైన ప్రయాణ సౌకర్యం లేక యించుమించు మిగతా జిల్లాలతో సంబంధాలు తెగిపోయినట్టయిపోయినది. అయినప్పటికీ ఆ వంతెన నిర్మాణం త్వరితంచేయు విషయంలో ప్రభుత్వం త్వరితమైన చర్య తీసుకోనందుకు విచారము తెలుపుటకై.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి

బర్మానుండి తరలివస్తున్న భారతీయులలో ఆంధ్రులుకూడా హెచ్చుసంఖ్యలో నున్నారు. వీరిలో అనేకులు బర్మాలోనే తరాలుగా వుంటూ, అక్కడే పుట్టి, భారతదేశంలో ఏమీ ఆధారం లేనివారుకూడా గత్యంతరంలేక భారతదేశం వస్తున్నారు. ఆట్టివారికి మద్రాసు ప్రభుత్వము కాలనీలు ఏర్పాటుచేసి తగిన వృత్తులు ఏర్పాటుచేయ తలపెడుతుండగా మన ప్రభుత్వం అట్టి ఏర్పాట్లు ఏమీ చేయకున్నందుకు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి.

ఏనాడో నిర్మింపబడి కాలం తీరిపోయి యిరుకుగావున్న వంతెనల స్థానంలో కొత్త వంతెనలు కట్టక 'వంతెన అపాయము. బరువుబండ్లు పోరాదు' అన్న బోర్డులు యిటీవల చాలాచోట్ల కట్టడం— ముఖ్యంగా పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకాలో చాలా వంతెనలకు కట్టినారు— బాధ్యతగా ఎంచడంతప్ప, అవి కూలిపోకముందే వాటిని నిర్మించి ప్రజలకు పబ్లిక్ స్థయిన ఆర్. టి. సి. కి నష్టం రాకుండా చూడనందుకు విచారం తెలుపుటకు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి.

గుంటూరు జిల్లాలో వాగు, డొంకరోడ్డు, మురుగు కాలువల పోరంబోకు సాగుదార్లపై ఇరవై రెట్లు పెనాల్టీలు విధించే ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వివరించనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి.

గుంటూరు జిల్లాలో ఆర్. టి సి బస్సులు నడిపే విధానం దారుణంగా తయారయి ప్రజల ప్రయాణ సౌకర్యములకు ఉపయోగపడని స్థితిని విపరించనందుకు

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

విశాఖజిల్లా సత్యవరం గ్రామందగ్గర తాండవనదికి గండ్లు పడినప్పటికీ, ఆ నదికి పడిన గండ్లు సకాలంలో పూడ్పించలేని ప్రభుత్వ అసమర్థతను జతపర్చనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట బ్లాకులోని రేఖావానిపాలెం దగ్గర భూమి కాలువకు కంపకద్రకట్టుకు బదులు రాతికట్ట కట్టడానికి నిరాకరిస్తున్న ప్రభుత్వ అసమర్థతను గవర్నరుగారి ఉపన్యాసంలో పొందుపరచనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

ధాన్యం ధరలు, యితర జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగ పెరిగి పోయినప్పటికి ఆ ధరలను అదుపులో పెట్టడానికి నిరాకరిస్తు, పేదప్రజల జీవన పరిస్థితులు దుర్భరంగావించడానికి ఆచరణలో తోడ్పడిన ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు గవర్నరుగారి ఉపన్యాసంలో పొందుపరచనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి.

వ్యవసాయ కార్మికుల కూలిరేట్లు దారుణంగా పడిపోయినప్పటికి, వారికి కనీస వేతనాల చట్టం అమలుపరచడానికి తిరస్కరిస్తు, సంవత్సరంలో అన్నిరోజులు పని కల్పించవలెననే బాధ్యతను స్వీకరించనందున అర్థాకలికి, పస్తులకు గురియగు చున్న వ్యవసాయ కార్మికుల దుస్థితిని ప్రసంగంలో తీసుకురానందుకు,

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి

ప్రతి పట్టణంలోను, గ్రామంలోను చౌకడిపోలు తెరచి పేదలు, మధ్యతరగతి ప్రజలకు తిండిగింజలు యితర జీవితావసర వస్తువులు సప్లయి చేస్తానని మాటి ప్రభుత్వం తరపున లేనందుకు—

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి

బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ డిపార్టుమెంటులో గత ఆరు సంవత్సరాలుగ హరిజనులకు, గిరిజనులకు ఉద్యోగములు యివ్వకుండ పక్షపాతంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు.

తీర్మానమునకు చివర యీ క్రింది విషయము చేర్చాలి.

జిల్లాపరిషత్తు ఉద్యోగాలల్లో హరిజన గిరిజనులకు తగిన న్యాయం కలుగ జేయనందుకు నిరసన తెలియజేయడానికి.

తీర్మానమునకు చివర యీ క్రింది విషయము చేర్చాలి

దేశంలో నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి తగిన పథకాలు వేయడానికి నిరాకరిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిందించుటకు.

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

హరిజనులకు గిరిజనులకు యిండ్ల స్థలాలు సేకరించడానికి కేటాయిస్తున్న స్వల్పనిధులకు నిరసన తెలియజేయనందుకు, కేటాయించిన నిధులుకూడ సకాలంలో సక్రమంగా ఖర్చుపెట్టనందుకు.

The amendments were negatived.

Mr. Speaker : The question is

"That an Address be presented to the Governor as follows.—

'That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in this Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to both the Houses of the Legislature assembled together on the 25th June 1964'".

The motion was declared adopted.

The Opposition Members pressed for a division.

(Ayes. 97; Noes 44; Neutrals.. 2)

The motion was adopted.

శ్రీ యం. పిచ్చయ్య : ఉధ్యత మహాశయా, on a point of information ఇప్పుడు హౌస్‌లో ఉన్నటువంటి కొంతమంది గౌ. సభ్యులు తీర్మానానికి అనుకూలంగా వోట్ చేయడంలేదు, వ్యతిరేకంగా వోట్ చేయడంలేదు, తటస్థంగాను ఉండడంలేదు. వారు ఎవరో ఏమనిపిలవాలండి వారిని ?

మిస్టర్ స్పీకర్ : వారికి అందుకే, వాళ్ళకు ఎక్కడా ప్లేస్ లేదు అన్న మాట (నవ్వు)

GOVERNMENT BILLS

THE ANDHRA PRADESH IRRIGATION (LEVY OF BETTERMENT CONTRIBUTION) AMENDMENT BILL, 1964

Sri N. Ra achandra Reddy :—Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution) Amendment Bill, 1964.

Mr Speaker: I hope there will be no objection

Sri P. Rajagopal Naidu: Sir, There are certain difficulties.

అందువల్ల, ఇప్పుడు సర్టిఫికేట్ తీసుకొని రేపు తెల్లారి పబ్లిష్ చేపేటప్పుడే, ఇప్పుడు చూడండి— పంచాయతీ సమితి బిల్లులో మేము అబ్జెక్షన్ చెప్పిన తరువాత ఆబ్జక్షన్లో కొంత బోర్షన్ తీసేశారు.

Mr. Speaker: I gave permission; it was only done with my permission.

శ్రీ పి. రాజగోపాలనాయుడు. ఈ విధంగానే మీ పెర్మిషన్తో ఏదైనా తీసివేయడానికి వీలవుతే అలా తీసివేయవచ్చునాండి?

(Interruption)

అధ్యక్షా, ఇప్పుడు ఎడ్వాన్సు కంట్రిబ్యూషన్ని చెప్పికూడ ప్రిన్సిపుల్ తెచ్చారు ఎడ్వాన్సు కన్ట్రిబ్యూషన్ అనేదానిని మనం క్వశ్చన్ చేయడంలేదు కాని, ఎడ్వాన్సు కంట్రిబ్యూషన్ చోటనే మిగతా డబ్బు అంతాకూడ ఖర్చుపెట్టే టట్లయితే మెట్టప్రాంతాలకు తదితరంగా వేదప్రాంతాలకుకూడ ఇది ఇబ్బంది తెచ్చే టట్లుగా ఉన్నది. దానిని కన్సిడర్ చేయవలసినదనిచెప్పి నేను కోరుతున్నాను. ఎందువల్లనంటే ఇప్పుడు ఎడ్వాన్సు కంట్రిబ్యూషన్ ఇస్తారనుకోండి ఎవరుఅయితే ఎడ్వాన్సు కంట్రిబ్యూషన్ ఇవ్వగలరో— ఇప్పుడు ప్లాన్లో ఇంత డబ్బు అనిచెప్పి పరిమితి పెడుతారు. ఆ డబ్బు అలాగే ఖర్చుచేయాలనే ప్రశ్న వస్తుంది. ఆ చేయాలన్నప్పుడు ఎక్కడైతే బాగా ఉన్నటువంటి ప్రాంతాలున్నాయో, ఏ రైతులైతే ఎక్కువగా ఇవ్వగలుగుతూ ఉన్నారో, కంట్రిబ్యూషన్ ఎడ్వాన్సుగా ఆ స్కీమ్ను మాత్రమే అందులో ఇన్క్లూడ్ చేసి ఈ వేదప్రాంతాలైనటువంటి

రాయలసీమ మొదలైనటువంటి ప్రాంతాలలో, విశాఖపట్టణం, శ్రీకాకుళం మొదలైనటువంటి ప్రాంతాలలో ఉన్నటువంటి స్కీమ్స్ అన్నీకూడాను పీటిలోకి రావడానికి వీలులేకుండాఉండే ప్రమాదం ఉన్నది కాబట్టి దీనిని కన్సిడర్ చేసి రవల సిందనిచెప్పి నేను కోరుతున్నాను రెండవది ఏమిటంటే ఇందులో ఒకటి ఉన్నది,

మిస్టర్ స్పీకర్. ఈ విషయాలన్నీ తరువాత చెప్పవచ్చు When the Bill is taken up for consideration.

Sri P. Rajagopal Naidu: Even then, I am bringing to the notice of the Minister.

Mr. Speaker: I am only granting leave for publication.

శ్రీ పి. రాజగోపాలనాయుడు పబ్లిష్ చేసేముందు కొన్ని చాల డిఫికల్టు పొజిషన్స్ ఉన్నాయి దీనిలో. అందువల్ల మంత్రిగారు అర్థం చేసుకుంటే వాటిని డిలీట్‌చేసి, పబ్లిష్ చేసేదానికి వీలుంటుందనుకొంటున్నాను. దీనిలో సెక్షన్ 3 ఉన్నది. "The Government shall be entitled to levy and collect betterment contribution in accordance with the provisions of the Act from the owner of any land" అని వుంది. దీనిలో ఇప్పుడు మన కడప కెనాల్ ఉన్నది. ఈ కడప కెనాల్ క్రింద ఎంతో ఆయకట్టు కొన్ని ఏండ్లనుండి, కొన్ని దశాబ్దాలుగా ఉన్నది ఇప్పుడు దానికి ఏదైనా ఒకకోటి రూపాయలు ఖర్చుపెట్టి దానిలో ఆల్టరేషన్‌గాని ఎక్స్‌టెన్షన్‌గాని చేసినట్లయితే దేనిమీదనుంచి ఖర్చు అయితే పెడుతున్నారో అది మొత్తం ఆయకట్టుఅంత మీదపడే ప్రమాదం ఉంది అది చాల నష్టదాయకం. అలాగే ప్రతి ప్రాజక్టుమీద వస్తుంది అలాగే ప్రతి స్కీముమీద వస్తుంది. కాబట్టి ఇంతకు ముందు ఉన్నటువంటి ఆయకట్టుమీద కాకుండా ఈ బెటర్‌మెంటు లెవీ అనేది ఎడ్వాన్సు లెవీ అనేదికూడ మీరు ఇకమీదట కొత్తగా ఆయకట్టలోకి రాబోయే దానిమీద తీసుకువచ్చినట్లయితే బాగుంటుంది కాని ఇంతకుముందు ఉన్నటువంటి ఆయకట్టుమీద అంతాకూడాను ఈ బెటర్‌మెంటు లెవీ అంతాపేసి, ఎడ్వాన్సు మనీ తీసుకున్నట్లయితే చాల ప్రమాదంగా ఉంటుందని మనవి అసలు ఈ బెటర్‌మెంటు లెవీలోనే ఇది ఉన్నది. అందువల్ల దీనినికూడాను పరిశీలించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : వారు చెప్పిన విషయాలు దృష్టిలో పెట్టుకుని ఏదైనా సవరించడానికి వీలుంటే చూడండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈ బిల్లు ఎప్పుడైతే హౌస్‌కు వచ్చి వదో ఆ స్టేజ్‌లో అంతకుముందు ఏమైనా ఉండేటట్లయితే మీరు మార్చవచ్చు పొరబాటు ఏదైనాఉంటే మీరు సరిచేయవచ్చు ఒకసారి బిల్లు హౌస్‌లోకి వచ్చిన తరువాత దానికి ఎమెండ్‌మెంట్సు ఏమీలేవు వస్తే రిజక్షన్; లేకపోతే ఎక్సెప్ టెన్సు, లేకపోతే as it is publication

Mr. Speaker : When the Bill is actually introduced, all these things can be discussed

Sri Vavilala Gopalakrishnayya. It is not introduction stage.

Mr. Speaker : That is what I say; at that stage, Government, if they want, can bear these things in mind.

Sri Vavilala Gopalakrishnayya : Then we will also hear; if you want to change the Bill then it requires leave of the House.

Mr. Speaker : At a later stage.

Sri Vavilala Gopalakrishnayya : Yes.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : నేను ప్రత్యేకంగా చెప్పవలసినది ఏమీ లేదండి. ఎమెండ్‌మెంట్సు ఏమైనా ఉన్నట్లయితే ఆ మెమొరిట్సు, డిమెరిట్సు ఇన్‌ట్రడ్యూజ్ అయిన తరువాత గౌ. సభ్యులు దృష్టిలోకి తీసుకురావచ్చు. అందులో పాత ఆయకట్టువైన, అన్నిటివైన వేస్తున్నారని అన్నారు దాని గ్రెడేషన్ ఉన్నది. పాత ఆయకట్టుమీద నామినల్‌గా వేస్తున్నారు. కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చినట్లయితే దానివైన హెచ్చుగా చేయటానికి నిబంధనలుకూడ ఉన్నాయి. కనుక ఏవైనా అభ్యంతరాలు తెలుపాలనుకుంటే మెమొరిట్సు, డిమెరిట్సువైన చర్చ చేసుకోవచ్చు ఎమెండుమెంట్సు గౌ. సభ్యులు తీసుకొని రావచ్చు అది ఆమోదము ఆయినట్లయితే దానిలో మార్పులు రావడానికి కూడ అవకాశం ఉన్నది.

Mr. Speaker : Now I call the Minister for Panchayat Raj for moving the first reading of the Bill, i. e, The Gram Panchayats Amendment Bill, 1964.

THE ANDHRA PRADESH GRAM PANCHAYATS (AMENDMENT) BILL, 1964

Sri M. N. Lakshminarasayya : Sir, I beg to move :

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1964 be read a first time."

Mr. Speaker : Motion moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు. పాయింట్ ఆఫ్ ఆర్డర్, ఈ బిల్లు —గవర్నరు గారు ఆర్డినెన్సు 26వ తారీకున ఇచ్చారండి. అసలు అసెంబ్లీ ఆ రోజున జరుగుతూ ఉన్నది. కారణం ఏమిటంటే 26వ తారీకునే అసెంబ్లీ ప్రొరోగ్ చేయడం జరిగింది. అసెంబ్లీ ప్రొరోగ్ చేయడం జరిగింది ఆ రోజునే, ఆర్డినెన్సు కూడ ఇచ్చినది ఆరోజునే అని తెలుస్తున్నది.

మిస్టర్ స్పీకర్ : 26వ మే.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : "The following Ordindence which was promulated on 26—5—64 is hereby publisned for general information." అని చెప్పేసి ఆర్డినెన్సు ఉన్నదని ఆర్డినెన్స ఇచ్చిన తరువాత ప్రొరోగ్ చేసినదికూడ 26—5—64 న ఇచినట్లుగా నాదగ్గర ఇన్ఫర్మేషన్ ఉన్నది అందవల్ల ఏమిటంటే ఆరోజున అసెంబ్లీ జరుగుతూ ఉండగా సామాన్యంగా

మిస్టర్ స్పీకర్ : అసెంబ్లీ జరుగుతూ ఉండగా ? ...

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అవునండి. ఎసెంబ్లీ ..

Mr. Speaker : We were supposed to be in session

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Supposel to be in session అటువంటి రోజులలో ఆర్డినెన్సు ఇవ్వడం సరైనదికాదు; ఇది కాన్స్టిట్యూషన్ ప్రకారంగా

చూస్తే 213వ ఆర్టికిల్ ప్రకారంగా ఈ ఇర్డినెన్సు ఇచ్చినట్లుగా చెప్పినారు కాని, Assembly supposed to be in session ఇవ్వడానికి వీలులేదని కాన్‌స్టిట్యూషన్‌లోకూడ ఉన్నదండి. అటువంటి పరిస్థితులలో ఇది అదేరోజున ఇవ్వడం జరగడం అనేది సరైనదికాదని, ఈ ఆర్డినెన్సు అమలుపరచడానికి వీలులేదని దీనిని ఈ విధంగా ప్రతిపాదించడానికి అవకాశం ఉండదని నా ఆక్షేపణ.

Mr. Speaker: (To Dr. M. N. Lakshminarasayya) What have you to say about that objection ?

(శ్రీ యం. యన్. లక్ష్మీనరసయ్య: అధ్యక్షా, అసెంబ్లీ సెషన్‌లో లేదు కనుక, ఎలెక్షన్సు దగ్గర వచ్చినాయి కనుక, అప్పుడు అసెంబ్లీ పెట్టి మరి ఇది పాస్ చేయడానికిగాని, అనుమతి తీసుకోడానికిగాని అవకాశం లేకపోవడంవలన ఆర్డినెన్సు చేయబడ్డది; అంతే

(శ్రీ పి సుందరయ్య: అధ్యక్షా, మంత్రిగారు చెప్పవలసింది ఏమిటంటే, ఇక్కడ సమావేశము జరుగుతూ ఉండినదా లేదా అని కాదు. సమావేశం జరగడం లేదు అనే అందరికీ కన్పడుతూనే ఉన్నది. Session prorogue చేశారు శాసనసభను. Prorogue చేసిన తరువాత ఒక గంటకైనా చేయవచ్చు ordinance తీసుకు రావచ్చు. ఆ gazette notification, prorogue చేసినతరువాత ఏ తారీఖున——— ఫలానా తారీఖున prorogue చేస్తే, ఆ తారీఖు, ordinance తారీఖు రెండు గనుక చెప్పినట్లయితే, దాన్నిబట్టి legal గా valid అవునా కాదా అని తెలుస్తుంది. కనుక, give us the dates ..... on what date the House was prorogue and on what date the ordinance was promulgate.

(శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం): House in session అనేది ఒకటి ఉన్నది. House ను prorogue చేసిన date తరువాత ఈ ordinance issue చేసినది ఒకటే date అనేది ఆక్షేపణ అంటున్నారు. కాని session లో మాత్రం House లేదు అనేది మనము తీసుకొంటాము. ఇది సవ్యంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. That is too technical a plea, వారు చేసే objection, అని మనవి చేస్తున్నాను.

శ్రీ పి సుందరయ్య: అధ్యక్షా, రోజూ మాకు ఇచ్చే agenda గనుక చూచినట్లయితే, bussiness గురించి.

Mr. Speaker: Third session or fourth session?

శ్రీ పి. సుందరయ్య: Fourth session లో continue అవుతున్నది. This is new session. Governor has spoken in a new session. ఆ session continue అవుతూ ఉన్నది. 1, 2, 3, 4 మార్లు సమావేశాలు కావచ్చు. Prorogue అయ్యేవరకు అది ఒక్కటే session. అందుచేత ఏమిటంటె, prorogue చేసిన తరువాతనే Ordinance issue చేయవలెను గాని లెకుంటే లేదు. పార్లమెంటులో అదే చేస్తున్నారు. ఇదివరకు మన అసెంబ్లీలో కూడాను, ఎప్పుడైనా Ordinance చేయవలెనంటే ముందు prorogue చేసి ఇస్తూ ఉండినారు. ఇప్పుడు మన Legal Department వారు ఏమి చేసినా సరిపోతుందిలే. ఈ రాజ్యంలో ఏమి చేసినా చెల్లిపోతుందిలే అనుకొని శాసనసభ ఉండినప్పటికి Ordinance issue చేస్తే కొంప ముణిగిపోయిందేమిలే అని చేసి ఉండవచ్చు.

Mr. Speaker: When did we receive this?

Sri P. Sundarayya: It is not a technical matter. It is a very serious matter.

అందుచేత ఏ రోజు House ను prorogue చేశారు?

Mr. Speaker: This is the information which I have received. I will read out. It is dated 26th May, 1964 and it is a message received from the Governor.

> "In exercise of the powers conferred by sub-clause (a) of clause of Article 174 of the Constitution of India, I, Pattam A Thanu Pillai, Governor of Andhra Pradesh, hereby prorogue with effect from the date of this message, the Third Session of the Andhra Pradesh Legislative Assembly which commenced on the 9th November 1963."

He says-"from the date of this message"—i. e., from the 26th. Anyhow actually when he signed it we do not know; it is not clear from the message itself.

Sri P. *Sundarayya*: The letter is dated 26th.

Mr. Speaker. The Ordinance also is dated 26th.

"The following ordinance which was promulgated by the Governor on 2 -:-64 is hereby published for general information:

"No. 1 of 1964 promulgated by the Governor in the 15th year of the Republic of India" etc.

Sri *P. Sundarayya*: That is the gazette notification of the ordinance. I would like to know the gazette notification of the prorogation of the Assembly, Sir. What is the date?

Mr. *Speaker*: That is also dated 26th Mr. Sundarayya wants to know the date on which the prorogation of the Assembly was published in the gazette.

Sri Tenneti Viswnatham: If the Leader of the House is called he must be able to tell us. He must know.

Mr. *Speaker*: He is expected to know.

Sri Tenneti Viswanatham: No, he must know; he would have seen the file before the promulgation. On the date of the prorogation, the Governor has no right to issue an ordinance on the same date. In the case of certain decissions like this and regulations issued under the Acts, actually matters went to the Supreme Court in America; these things in which orders were signed on the same day were not considered valid. Now prorogation as well as the ordinance are on the same date. I do not think it is right.

Mr. Speaker: How does Article 174 help us? It simply says that when the Assembly is in session the Governor can prorogue etc.

Sri Tenneti Viswanatham: The date is important and not the hour.

Mr. Speaker: Whatever information I have got I will furnish to you.

Sri Tenneti Viswanatham: As a matter of fact, even if it is one hour later, it does not hold good because we go by dates and not by hours.

Sri P Sundarayya: Here both the notifications are issued in Extraordinary Gazettes; but the point is this According to the General Clauses Act, 26th means, 26th midnight 1 o'clock. Then how can both the things come simultaneously.

Mr. Speaker: The ordinance was published and notified in the gazette on the 27th May.

Sri Tenneti Viswanatham: That is the publication date; prorogation was on the 26th May.

Mr. Speaker: Actually the ordinance itself was signed by the Governor on the 26th but published only on the 27th.

Sri Tenneti Viswanatham: But it takes effect from 26th.

(Reads) "The following ordinance was promulgated by the Governor on the 26th May.. "

It may have been published later on 27th or even on 28th.

Mr. Speaker: It was published in the gazette on the 27th, i.e, the ordinance, but the prorogation was published in the gazette on the 26th May.

